




# ప్రజా వాయిస్

PRAJA VOICE
ఇది ప్రజల గొంతుక

/ PRAJA VOICE

WWW.PRAJAVOICE.IN

సంపుటి: 02 | సంచిక: 54 | ఎడిటర్: మేనం శ్యామ్ | శనివారం 12-09-2026 | పేజీలు: 10


## సిరా చుక్క

తెలంగాణ ప్రజల కన్నీటి మాట.....
రైతు పొలంలో చెమటోడుస్తున్నాడు..
వ్యాపారి రేపటి వ్యాపారం ఎలా
ఉంటుందోనని ఆందోళనలో ఉన్నాడు.
కూలీకి పని దొరుకుతుందో లేదో
తెలియదు.. మధ్యతరగతి మనిషికి
నెలాఖరు ఎలా గడుస్తుందో అర్థం కావడం
లేదు.అభివృద్ధి, పరిశ్రమలు, పెట్టుబడులు
రావాలి.. కానీ సామాన్యుడి కన్నీరు దానికి
ధరగా మారకూడదు.రైతు బాగుంటేనే
మార్కెట్.. వ్యాపారి బాగుంటేనే
వ్యాపారం.. వ్యాపారం బాగుంటేనే రాష్ట్ర
ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది.పన్నులు
వసూలు చేయండి.. కానీ వ్యాపారి ఊపిరి
తీయకండి; నిబంధనలు పెట్టండి..
కానీ చిన్న వ్యాపారి నడుము
విరగొట్టకండి.అభివృద్ధి చేయండి..
కానీ ఆ అభివృద్ధిలో సామాన్యుడికి కూడా
చోటివ్వండి. అధికారం, కుర్చీ శాశ్వతం
కాదు.. ప్రజల నమ్మకమే శాశ్వతం.
తెలంగాణ అంటే పెద్ద భవనాలు, ప్రాజెక్టులు,
పెట్టుబడులు మాత్రమే కాదు.. రైతు ఆశ,
వ్యాపారి ధైర్యం, కూలీ శ్రమ, యువత
భవిష్యత్తు.ప్రజలు బాగుంటేనే రాష్ట్రం
బాగుంటుంది.. ప్రజలు నవ్వితేనే
తెలంగాణ నవ్వుతుంది.పాలకులారా..
ఇది విమర్శ కాదు..
ప్రజల గుండెల్లోంచి వచ్చిన విజ్ఞప్తి.

అచ్చునూరి కిషన్ ముదిరాజ్
"ప్రజా వాయిస్" ములుగు జిల్లా
బ్యూరో చీఫ్ ....

# చదువే..తలరాత మార్చే అస్త్రం.!



- ఆస్తులున్నా విద్య లేకుంటే వెనుకబాటే
- ప్రపంచంతో పోటీపడేలా తెలంగాణ విద్యావ్యవస్థకు కొత్త రూపు
- ఏడాదిలో 11 వేల టీచర్ పోస్టులకు నోటిఫికేషన్
- 55 రోజుల్లో 10,600 మందికి నియామక పత్రాలు
- విద్యా బడ్జెట్ పెంపు.. లోటుపాట్లపై ప్రత్యేక సమీక్ష: సీఎం రేవంత్‌రెడ్డి

**ప్రజా వాయిస్,హైదరాబాద్:** అక్షరమే మనిషి జీవితాన్ని మార్చే అసలైన ఆయుధమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఎంత ఆస్తి ఉన్నా విద్యకు దూరమైతే సామాజికంగా వెనుకబడిపోతారని స్పష్టం చేశారు. 2024లో నిర్వహించిన సీపెక్ సర్వేలో చదువులేమే సామాజిక వెనుకబాటుతనానికి ప్రధాన కారణంగా గుర్తించినట్లు తెలిపారు. భవిష్యత్ తరాల జీవితాలను తరగతి గదుల నుంచే తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. జెన్‌జీతో పాటు జెన్ ఆల్ఫా, జెన్ బీటా తరాల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తామని పేర్కొన్నారు.

### విద్యలో సమూల మార్పులు

ప్రపంచంలో ఎల్పీజీ సంస్కరణల అనంతరం విద్యా వ్యవస్థలో భారీ మార్పులు చోటుచేసుకున్నాయని సీఎం తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో పోటీపడేలా తెలంగాణ విద్యా వ్యవస్థను సమూలంగా మార్చుతున్నామని చెప్పారు. విద్యా రంగంలోని లోటుపాట్లను సరిదిద్దేందుకు ఉమ్మడి రాష్ట్రంలో కూడా లేని విధంగా ప్రత్యేక విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేశామని వెల్లడించారు. జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా రాష్ట్రంలో నూతన మార్గదర్శకాలు రూపొందించేందుకు కేశవరావు కమిటీని నియమించినట్లు వివరించారు.

### 17 మంది విద్యార్థులకు ఒక టీచర్

రాష్ట్రంలో 28,163 ప్రభుత్వ విద్యా సంస్థల్లో 28.77 లక్షల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని రేవంత్‌రెడ్డి తెలిపారు. 1.57 లక్షల మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. రైట్ టు ఎడ్యుకేషన్ ప్రకారం ప్రతి 30 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ఉండాల్సి ఉండగా.. తెలంగాణలో ప్రతి 17 మంది విద్యార్థులకు ఒక టీచర్ ఉన్నారని వివరించారు.

### ఏడాదిలోనే 11 వేల పోస్టులు

గత ప్రభుత్వం పదేళ్లలో కేవలం 7,857 మంది టీచర్లను మాత్రమే నియమించిందని సీఎం అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 11 వేల ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చామని తెలిపారు. నియామక ప్రక్రియలో అవినీతికి, విమర్శలకు తావులేకుండా కేవలం 55 రోజుల్లో 10,600 మంది ఉపాధ్యాయులకు నియామక పత్రాలు అందజేశామని చెప్పారు.


### ఏడాదిలోనే 11 వేల పోస్టులు

గత ప్రభుత్వం పదేళ్లలో కేవలం 7,857 మంది టీచర్లను మాత్రమే నియమించిందని సీఎం అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 11 వేల ఉపాధ్యాయ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చామని తెలిపారు. నియామక ప్రక్రియలో అవినీతికి, విమర్శలకు తావులేకుండా కేవలం 55 రోజుల్లో 10,600 మంది ఉపాధ్యాయులకు నియామక పత్రాలు అందజేశామని చెప్పారు.


### బడ్జెట్ పెంపు.. సమీక్ష

గతంలో విద్యా రంగానికి తగ్గుతూ వచ్చిన బడ్జెట్ కేటాయింపులను తమ ప్రభుత్వం పెంచుతోందని రేవంత్‌రెడ్డి తెలిపారు. శాసనసభలో సభ్యులు చేసిన విలువైన సూచనలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించి విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర భవిష్యత్తుకు నాణ్యమైన విద్యే పునాది అని, ఆ దిశగా సంస్కరణలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# బొగ్గు బొక్కేస్తే ఊరుకునేదేలే.!

- హైదరాబాద్‌లో ఏఎంఆర్ కార్యాలయాలపై ఈడీ మెరుపుదాడులు
- దేశవ్యాప్తంగా ఒకేసారి సోదాలు.. ఢిల్లీ, కోల్‌కతా, జార్ఖండ్‌లోనూ తనిఖీలు
- అక్రమ మైనింగ్, రవాణా, సిండికేట్ లావాదేవీలపై లోతైన దర్యాప్తు
- ఐదేళ్లలో రూ.650 కోట్లకుపైగా అక్రమ ఆర్జన.. లంచాల వ్యవహారంపైనా ఆరా
- ఐదుగురిపై ఇప్పటికే ఛార్జ్‌షీట్.. కీలక ఆధారాల కోసం విస్తృత తనిఖీలు
- హైదరాబాద్‌లో కలకలం



**ప్రజా వాయిస్,హైదరాబాద్:** కోల్‌కతా కేంద్రంగా వెలుగు చూసిన భారీ బొగ్గు కుంభకోణం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కొరడా ఝుళిపించింది. దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహిస్తూ.. బొగ్గు అక్రమ రవాణా వెనుక ఉన్న నెట్‌వర్క్‌ను ఛేదించే పనిలో పడింది. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని ప్రముఖ ఏఎంఆర్ సంస్థ కార్యాలయాలతోపాటు సంబంధిత వ్యక్తుల నివాసాలపైనా ఈడీ అధికారులు విస్తృతంగా తనిఖీలు చేపట్టడం కలకలం రేపింది. బొగ్గు గనుల మైనింగ్, ప్రాజెక్టులు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన కీలక పత్రాలు, డిజిటల్ ఆధారాల కోసం అధికారులు ఆరా తీస్తున్నట్లు సమాచారం.

### నాలుగు రాష్ట్రాల్లో జల్లెడ

పశ్చిమ బెంగాల్‌లోని దుర్గాపూర్–అసన్సోల్ ప్రాంతాల్లో సాగిన అక్రమ కోలరీ మైనింగ్,

మిగతా 2లో

# భూముల లెక్కతో పొంగులేటికి హరీశ్ రావు కౌంటర్.!

- నిషేధిత జాబితా కాంగ్రెస్ హయాంలోనే.. జీవోలు, కలెక్టర్ల జాబితాలతో ఫైర్
- 33 జిల్లాల్లో భూముల వివరాలు సేకరించి ప్రభుత్వానికి పంపారు
- జనగామలో కలెక్టర్ జాబితా.. 22–ఏలో చేర్చుతూ నోటిఫికేషన్
- సిర్పూర్–కాగజ్‌నగర్‌లో 30 వేల ఎకరాలు.. మంచిర్యాలలో 11 వేల ఇళ్లు
- 'ఒక్క సెంటు కూడా చేర్చలేదు' అన్న పొంగులేటి వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు
- చీము నెత్తురు ఉంటే రాజీనామా చేయాలి: హరీశ్‌రావు



2లో

# ఆయుధాగారంలో చోరీ..

## దేశ భద్రతను కుదిపిన ఘటనకు ముగింపు

- నలుగురు నిందితుల అరెస్ట్..
- చోరీకి గురైన ఆయుధాలు స్వాధీనం
- రెక్కీ చేసి పక్కా ప్లాన్‌తో చోరీ
- భార్య సమాచారంతో బయట పడిన నిందితుడు
- అంతర్జాతీయ సంబంధాలపై ఆధారాలు లేవు
- చోరీ వెనుక అసలు ఉద్దేశంపై కొనసాగుతున్న దర్యాప్తు
- డీజీపీ సీవీ ఆనంద్ కీలక వివరాల వెల్లడి



**ప్రజా వాయిస్,హైదరాబాద్:** బొల్లారంలోని మద్రాస్ రెజిమెంట్ బెల్ ఆఫ్ ఆర్మ్స్‌లో ఆగస్టు 31న జరిగిన ఆయుధాల చోరీ కేసును తెలంగాణ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో నలుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. చోరీకి గురైన ఆయుధాలు, మ్యాగజైన్లు, బుల్లెట్లు, బైనాక్యులర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.కేసు దర్యాప్తులో భాగంగా బెల్ ఆఫ్ ఆర్మ్స్‌లోకి ప్రవేశించే అవకాశం ఉన్న 16 మందిని విచారించారు. హవాల్దార్ మల్లేశ్ అలియాస్ రాజుపై అనుమానం బలపడటంతో పోలీసులు అతడి కదలికలను సాంకేతిక ఆధారాలతో పరిశీలించారు. విచారణకు హాజరుకాకపోవడం, అతడి అనుమానాస్పద ప్రవర్తనతో పోలీసులు మరింత లోతుగా దర్యాప్తు చేపట్టారు.మల్లేశ్ ఆగస్టు 28, 29 తేదీల్లో ఆయుధాగారం పరిసరాల్లో రెక్కీ నిర్వహించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. సీసీ కెమెరాల నిఘా లేని ప్రాంతాలను గుర్తించిన అతడు ఆగస్టు 30న కార్గిల్ గేట్ నుంచి లోపలికి ప్రవేశించి, ఆగస్టు 31న పక్కా ప్రణాళికతో

మిగతా 2లో

# మాజీ మంత్రి సురేఖకు మీనాక్షి ఫోన్.!

- అసెంబ్లీకి దూరంగా ఎందుకని ఆరా
- విభేదాలు పక్కనపెట్టి యాక్టివ్ కావాలని సూచన
- రేపటి నుంచి సభకు వస్తారా?
- అధిష్ఠానం జోక్యంతో కాంగ్రెస్‌లో ఉత్కంఠ

2లో



# 80ల మోజు.. సైబర్ కేటుగాళ్లకు కొత్త అస్త్రం!

- '1980s AI ట్రెండ్' పేరుతో ఫేక్ యాప్స్
- APKల వలలో నెటిజన్లుఒక్క క్లిక్‌తో వ్యక్తిగత డేటాకు ముప్పు
- ఫొటోలు, కాంటాక్టులపై హ్యాకర్ల కన్ను



**ప్రజా వాయిస్ డెస్క్, హైదరాబాద్** సోషల్ మీడియాలో ప్రస్తుతం '1980s AI ఫోటో ట్రెండ్' హల్‌చల్ చేస్తోంది. ఆధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీతో ప్రస్తుత ఫొటోలను 1980ల నాటి లుక్‌లోకి మార్చుకుని నెటిజన్లు సోషల్ మీడియాలో విస్తృతంగా షేర్ చేస్తున్నారు. ఈ ట్రెండ్ దేశవ్యాప్తంగా వేగంగా వైరల్ కావడంతో సైబర్ నేరగాళ్లు కూడా దీనిపై దృష్టి సారించినట్లు హెచ్చరికలు వెలువడుతున్నాయి.


### ట్రెండ్‌ను ఆసరాగా చేసుకుని నకిలీ యాప్స్

'1980s AI Photo', '80s Photo Editor', 'Retro AI' వంటి పేర్లతో నకిలీ యాప్స్, APK ఫైళ్లను సోషల్ మీడియా, థర్డ్ పార్టీ వెబ్‌సైట్లు, మెసేజింగ్ ప్లాట్‌ఫారాల ద్వారా ప్రచారం చేసే ప్రమాదం ఉందని సైబర్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఫొటోను 1980ల

మిగతా 2లో

# ఖైరతాబాద్‌లో మహాగణపతి ఆగమన్.. భక్తజన సందడి

- అంగరంగ వైభవంగా మహాగణపతి ఆగమన్ వేడుకలు
- భారీగా తరలివచ్చిన భక్తులు
- మేళతాళాలు, నృత్యాలతో ఘన స్వాగతం
- భక్తుల రద్దీతో ఖైరతాబాద్‌లో సందడి
- భారీ పోలీస్ బందోబస్తు.. ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు



**ప్రజా వాయిస్, హైదరాబాద్ :** ఖైరతాబాద్ మహాగణపతి ఆగమన్ వేడుకలను శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలను తిలకించేందుకు భక్తులు భారీగా తరలిరావడంతో ఖైరతాబాద్ ప్రాంతం సందడిగా మారింది. మేళతాళాలు, నృత్యాల నడుమ గణనాథుడికి నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు.మహాగణపతి ఆగమన్‌తో భక్తుల్లో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. గణేశ్ ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లు ఘనంగా ప్రారంభమయ్యాయి. భక్తుల రద్దీ నేపథ్యంలో పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. లంబోదరుడి ఉత్సవాలతో ఖైరతాబాద్‌లో పండుగ వాతావరణం నెలకొంది.

# ప్రపంచ వాణిజ్యానికి భారత్.. ప్రధాన దిక్సూచి..!

- అభివృద్ధి, సుస్థిరతలో ప్రపంచానికి చిరునామా
- దేశంలో 2 లక్షలకు పైగా స్టార్టప్‌లు
- 120కిపైగా యూనికార్న్‌లు
- ప్రపంచ డిజిటల్ చెల్లింపుల్లో 50 శాతం యూపీఐ ద్వారానే
- బ్రిక్స్ బలోపేతంతోనే ప్రపంచ ఆర్థిక ప్రగతి: మోదీ

2లో



# ప్రపంచ వాణిజ్యానికి భారత్.. ప్రధాన దిక్సూచి..!

**ప్రజా వాయిస్,న్యూఢిల్లీ:** అభివృద్ధి, సుస్థిరతకు భారత్ నిలువుటద్దంగా మారిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. త్వరలోనే ప్రపంచ వాణిజ్యానికి భారత్ ప్రధాన చిరునామాగా నిలిచే రోజులు రాబోతున్నాయని ఆకాంక్షించారు. న్యూఢిల్లీలో జరిగిన బ్రిక్స్ బిజినెస్ ఫోరమ్ సదస్సులో ఆయన ప్రసంగించారు. దేశ ఆర్థిక పురోగతి, డిజిటల్ విప్లవం, స్టార్టప్ రంగం, బ్రిక్స్ ప్రాధాన్యతను వివరించారు.

### స్టార్టప్ విప్లవం.. యూపీఐ సత్తా

భారత్‌లో స్టార్టప్ విప్లవం కొనసాగుతోందని మోదీ తెలిపారు. దేశంలో 2 లక్షలకు పైగా స్టార్టప్‌లు, 120కిపైగా యూనికార్న్ కంపెనీలు ఉన్నాయని చెప్పారు. ప్రపంచ సవాళ్లకు పరిష్కారాలు చూపే గ్లోబల్ సొల్యూషన్ హబ్‌గా భారత్ ఎదుగుతోందన్నారు. స్టార్టప్‌ల కోసం అంతర్జాతీయ స్థాయి ఎకో సిస్టమ్‌ను అభివృద్ధి చేశామని, బ్రిక్స్ దేశాలు కూడా దాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.భారత్ స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన యూపీఐ డిజిటల్ చెల్లింపుల్లో కొత్త విప్లవానికి నాంది పలికిందని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న డిజిటల్ చెల్లింపుల్లో 50 శాతం యూపీఐ ద్వారానే జరుగుతున్నాయని తెలిపారు.

### వాణిజ్య అడ్డంకులు తొలగించాలి

2014 నుంచి ఇప్పటివరకు దాదాపు 40 దేశాలతో భారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుందని మోదీ వెల్లడించారు. ప్రపంచ వాణిజ్యంలో అడ్డంకులను తొలగించడమే భారత్ లక్ష్యమన్నారు. సురక్షితమైన ప్రపంచ వాణిజ్యం అవసరమని, గ్లోబల్ సప్లై చైన్లు నిరంతరం తెరిచి ఉండాలని ఆకాంక్షించారు. దేశ ఆర్థిక వృద్ధిలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు.

### ప్రపంచ ఆర్థిక శక్తిగా బ్రిక్స్


ప్రపంచంలోనే శక్తివంతమైన కూటమిగా బ్రిక్స్ రూపాంతరం చెందిందని ప్రధాని అన్నారు. ప్రపంచ జనాభాలో 50 శాతం, గ్లోబల్ జీడీపీలో 40 శాతం, అంతర్జాతీయ వాణిజ్యంలో 25 శాతం బ్రిక్స్ దేశాలదేనని గుర్తుచేశారు. బ్రిక్స్ దేశాల సగటు ఆర్థిక వృద్ధి ప్రపంచ సగటును అధిగమించిందన్నారు. నవకల్పన, సహకారం, సుస్థిరాభివృద్ధికి బ్రిక్స్ ఆలంబనగా నిలుస్తోందని తెలిపారు. వాణిజ్య పురోగతికి సభ్య దేశాలన్నీ కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బ్రిక్స్ మరింత బలోపేతమైతేనే ప్రపంచం ముందుకు సాగుతుందని మోదీ స్పష్టం చేశారు.

### మోదీ,పుతిన్ భేటీ

18వ బ్రిక్స్ సదస్సు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో 45 నిమిషాల పాటు భేటీ అయ్యారు. ఉక్రెయిన్ యుద్ధానికి చర్చలు, దౌత్యమే పరిష్కారమని మోదీ స్పష్టం చేశారు. పశ్చిమాసియా, నల్లసముద్ర ఉద్రిక్తతలతో సముద్ర వాణిజ్యం, భారత నావికుల భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. రష్యా–ఉక్రెయిన్ ఉద్రిక్తతల తగ్గింపునకు భారత్ సహకరిస్తుందని తెలిపారు. రాజకీయ, ఆర్థిక, రక్షణ, ఇంధన, అంతరిక్ష రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలపై ఇరువురు చర్చించారు. రష్యాలో జరగనున్న 24వ భారత్–రష్యా వార్షిక సదస్సుకు పుతిన్ ఆహ్వానాన్ని మోదీ అంగీకరించారు.

# భూముల లెక్కతో పొంగులేటికి హరీశ్ రావు కౌంటర్.!

**ప్రజా వాయిస్,హైదరాబాద్:** రాష్ట్రంలో భూముల నిషేధిత జాబితా అంశం అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధానికి దారితీసింది. ఒక్క సెంటు భూమిని కూడా తమ ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చలేదన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వ్యాఖ్యలకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ఆధారాలతో కౌంటర్ ఇచ్చారు. ప్రభుత్వ జీవోలు, కలెక్టర్లు పంపిన జాబితాలను ప్రస్తావిస్తూ పొంగులేటి వ్యాఖ్యలు వాస్తవాలకు విరుద్ధమని ఆరోపించారు.



### జీవో జారీ.. కలెక్టర్ల జాబితాలు

2025 సెప్టెంబర్ 11న కొత్త నిషేధిత జాబితా పంపాలని ప్రభుత్వం ఆదేశిస్తూ జీవో జారీ చేసిందని హరీశ్‌రావు తెలిపారు. నవంబర్ 20న జనగామ కలెక్టర్ నిషేధిత భూముల జాబితాను తయారు చేసి ఐజీ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌కు పంపారని చెప్పారు. అనంతరం ఆ భూములను 22–ఏ నిషేధిత జాబితాలో చేర్చుతూ నోటిఫికేషన్ జారీ అయిందన్నారు. ఇదే తరహాలో అన్ని జిల్లాల్లోనూ ప్రక్రియ కొనసాగిందని పేర్కొన్నారు.

### 30 వేల ఎకరాలు.. 11 వేల ఇళ్లు

సిర్పూర్–కాగజ్‌నగర్ ప్రాంతంలో 2025 అక్టోబర్‌లో సుమారు 30 వేల ఎకరాలను నిషేధిత జాబితాలో చేర్చారని హరీశ్‌రావు ఆరోపించారు. మంచిర్యాల నియోజకవర్గంలో 11 వేల ఇళ్లకు సంబంధించిన భూములు నిషేధిత జాబితాలోకి వెళ్లాయని తెలిపారు. రాష్ట్రంలోని 33 జిల్లాల కలెక్టర్లు భూముల వివరాలను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపారని చెప్పారు.

### 'ఇవిగో ఆధారాలు'

అన్ని జిల్లాల కలెక్టర్లు పంపిన జాబితాలు, ప్రభుత్వ జీవోలను ఆధారాలుగా చూపించామని హరీశ్‌రావు అన్నారు. ఒక్క సెంటు భూమి కూడా నిషేధిత జాబితాలో చేర్చలేదన్న పొంగులేటి వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తన వద్ద ఉన్న ఆధారాలు తప్పని నిరూపిస్తే చెప్పాలని.. అవి నిజమని తేలితే పొంగులేటి రాజీనామా చేయాలని సవాల్ విసిరారు.

### భూ భారతి కాదు.. 'భూ హారతి'

భూ భారతి వ్యవహారంపైనా హరీశ్‌రావు తీవ్ర విమర్శలు చేశారు. గజ్వేల్ పట్టణంలో రాధ అనే వృద్ధురాలికి చెందిన భూమిని ఆమెకు తెలియకుండానే ఇతరుల పేరిట రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపించారు. కేవలం పది రోజుల్లోనే ఆమె భూమి హక్కులు మారిపోయేలా చేశారని పేర్కొన్నారు. ధరణిని తొలగించి భూ భారతి తీసుకురావడానికి కారణం ఇదేనా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

### పసుమాముల భూమిపైనా ప్రశ్నలు

అబ్దుల్లాపూర్‌మెట్ మండలం పసుమాముల గ్రామంలో అనుముల తిరుపతిరెడ్డికి సంబంధించిన భూ వ్యవహారాన్ని కూడా హరీశ్‌రావు ప్రస్తావించారు. గతంలో ఆయనకు వ్యతిరేకంగా రంగారెడ్డి జిల్లా కోర్టు తీర్పు ఇచ్చిందని తెలిపారు. అయితే రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన ఐదు నెలల్లోనే ఆ భూమికి అనుకూలంగా డాక్యుమెంట్లు మార్చారని ఆరోపించారు.ఆ భూమిలో ప్రజలు భవనాలు నిర్మించుకున్న తర్వాత కూడా దానిని వ్యవసాయ భూమిగా చూపిస్తూ అనుముల తిరుపతిరెడ్డి పేరిట డాక్యుమెంట్లు సిద్ధం చేశారని విమర్శించారు. ఈ వ్యవహారాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# 80ల మోజు.. సైబర్ కేటుగాళ్లకు కొత్త అస్త్రం!

**మొదటి పేజీ తరువాయి**

స్టైల్‌లోకి మార్చుకోవచ్చంటూ ఆకర్షించి, అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయించే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

### APK డౌన్‌లోడ్ చేస్తే ముప్పు

తెలియని మూలాల నుంచి APK ఫైళ్లను డౌన్‌లోడ్ చేసి ఇన్‌స్టాల్ చేస్తే ఫోన్‌లోని వ్యక్తిగత సమాచారానికి ముప్పు ఏర్పడే అవకాశం ఉంది. యాప్‌కు ఇచ్చే అనుమతులను బట్టి ఫొటోలు, కాంటాక్టులు, ఫైళ్లు వంటి సమాచారాన్ని దుర్వినియోగం చేసే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా హానికరమైన యాప్స్‌కు సున్నితమైన అనుమతులు ఇవ్వడం వల్ల గోప్యతకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉంది.ఇప్పటికే భారత్‌లో నకిలీ APKల ద్వారా సైబర్ మోసాలు నిర్వహించిన కేసులు వెలుగులోకి వచ్చాయి. ఏఐ సాయంతో నకిలీ యాప్స్ రూపొందించి వాటిని టెలిగ్రామ్ వంటి వేదికల ద్వారా వ్యాప్తి చేసిన సైబర్ నేరగాళ్లపై పోలీసులు చర్యలు తీసుకున్న ఘటనలు కూడా ఉన్నాయి.

### ఫొటోతో పాటు వ్యక్తిగత సమాచారంపైనా కన్ను

AI ఫొటో ట్రెండ్‌లో భాగంగా వినియోగదారులు తమ ముఖచిత్రాలను వివిధ ఆన్‌లైన్ సేవలకు అప్‌లోడ్ చేస్తున్నారు. అయితే తెలియని థర్డ్ పార్టీ యాప్స్, వెబ్‌సైట్లకు వ్యక్తిగత ఫొటోలు అందించడం వల్ల గోప్యత, డేటా భద్రతకు సంబంధించిన సమస్యలు తలెత్తే అవకాశం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

### అపరిచిత APKలకు దూరంగా ఉండాలి

నెటిజన్లు అప్రమత్తంగా ఉండాలని సైబర్ భద్రత నిపుణులు సూచిస్తున్నారు. అధికారిక యాప్ స్టోర్లలో అందుబాటులో ఉన్న నమ్మకమైన యాప్స్‌నే ఉపయోగించాలని, సోషల్ మీడియాలో వచ్చే అపరిచిత లింకులపై క్లిక్ చేయవద్దని, తెలియని APK ఫైళ్లను ఇన్‌స్టాల్ చేయవద్దని హెచ్చరిస్తున్నారు.వైరల్ ట్రెండ్‌ను ఆస్వాదించడం తప్పు కాదు.. కానీ ఒక్క ఫొటో కోసం ఫోన్ భద్రతను పణంగా పెట్టడం మాత్రం ప్రమాదకరం.

# బొగ్గు బొక్కేస్తే ఊరుకునేదేలే.!

**మొదటి పేజీ తరువాయి**

బొగ్గు రవాణా, వసూళ్ల వ్యవహారమే ఈ కేసుకు కేంద్ర బిందువుగా మారింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా హైదరాబాద్‌తోపాటు ఢిల్లీ, కోల్‌కతా, జార్ఖండ్‌లోనూ ఈడీ సోదాలు నిర్వహిస్తోంది. బొగ్గు సిండికేట్ కార్యకలాపాలు, అక్రమ నగదు లావాదేవీలు, నిధుల మళ్లింపు కోణాల్లో అధికారులు ఆధారాలు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది.

### రూ.650 కోట్ల 'రంగదారి'..!

చెల్లుబాటు అయ్యే డెలివరీ ఆర్డర్ (డీఓ) హోల్డర్లు, ట్రాన్స్‌పోర్టర్ల నుంచి 'గుండా ట్యాక్స్', 'జీటీ', 'రంగదారి ట్యాక్స్' పేర్లతో సిండికేట్ భారీగా వసూళ్లు చేసినట్లు ఈడీ దర్యాప్తులో వెల్లడైంది. జార్ఖండ్ నుంచి పశ్చిమ బెంగాల్‌కు అక్రమంగా బొగ్గును తరలిస్తూ సాగించిన ఈ వ్యవహారం ద్వారా గత ఐదేళ్లలో రూ.650 కోట్లకుపైగా నేరపూరిత ఆదాయం సమకూరినట్లు ఈడీ గుర్తించింది.

### లంచాల ముడుపులపైనా నజర్

అక్రమ బొగ్గు రవాణాకు అడ్డంకులు లేకుండా చేసేందుకు కొందరు ప్రభుత్వ అధికారులు, స్థానిక రాజకీయ ప్రముఖులకు భారీగా లంచాలు ముట్టినట్లు దర్యాప్తులో వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. ఈ నగదు ప్రవాహం ఎక్కడి నుంచి వచ్చింది? ఎవరెవరికి చేరింది? బొగ్గు వ్యాపారంలో ఎవరెవరి పాత్ర ఉంది? అన్న కోణాల్లో ఈడీ ఆరా తీస్తోంది.

### ఐదుగురిపై ఛార్జ్‌షీట్

ఈ కేసులో ఇప్పటికే అరెస్టయిన చిన్మయ్ మొండల్, కిరణ్ ఖాన్‌లతోపాటు మరో ముగ్గురిపై ఈడీ ప్రత్యేక కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. తాజాగా జరుగుతున్న సోదాలతో మరిన్ని కీలక ఆధారాలు వెలుగులోకి వస్తాయా? ఈ వ్యవహారంలో ఇంకెవరెవరి పాత్ర బయటపడనుంది? అన్నది ఆసక్తికరంగా మారింది.

# సెలెబ్రిటీలకు 'ఎస్ఐఆర్' షాక్.!

- ఓటర్ల జాబితాలో తేడాలపై మహేష్‌బాబు, రాజమౌళి, సమంతకు నోటీసులు
- పాత ఎస్ఐఆర్ రికార్డులతో వివరాలు మిస్‌మ్యాచ్.. తండ్రి పేర్లలోనూ తప్పులు
- జాబితాలో వెంకటేష్, విజయ్ దేవరకొండ, సైనా నెహ్వాల్, మిథాలీ రాజ్ తదితర ప్రముఖులు
- విచారణకు స్వయంగా రావాల్సిన అవసరం లేదు
- ప్రతినిధిని పంపేందుకు ఈసీ అనుమతి

**ప్రజా వాయిస్,హైదరాబాద్:** తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా పలువురు సినీ, క్రీడా, వ్యాపార రంగాల ప్రముఖులకు ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేసింది. ఎస్ఐఆర్ ముసాయిదా జాబితా ప్రచురణ అనంతరం చేపట్టిన పరిశీలనలో ఓటర్ల వివరాల్లో పలు వ్యత్యాసాలు గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఓటరు పేర్లు సరిపోలకపోవడం, తండ్రి పేర్లలో తేడాలు ఉండటం, గత ఎస్ఐఆర్ రికార్డులతో వివరాలు మ్యాచ్ కాకపోవడం వంటి అంశాలు నోటీసుల్లో ప్రస్తావించారు. కొన్ని నోటీసుల్లో కారణాలను స్పష్టంగా పేర్కొనలేదని సమాచారం.

### ప్రముఖుల పేర్లు..

ఈసీ నోటీసులు అందుకున్న వారిలో ప్రముఖ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి, హీరో మహేష్ బాబు, ఆయన భార్య నమ్రత శిరోద్కర్, నటుడు వెంకటేష్ దగ్గుబాటి, ఆయన కుమార్తెలు ఉన్నారు. నటి సమంత, హీరో విజయ్ దేవరకొండ, ఆయన సోదరుడు ఆనంద్ దేవరకొండ పేర్లు కూడా జాబితాలో ఉన్నాయి.

# సభను అడ్డుకునేందుకు కేసీఆర్ ఫాంహౌస్‌లో కుట్ర

- సీఎం రేవంత్ సంచలన ఆరోపణలు
- సభను అడ్డుకునేందుకు కేసీఆర్ నేతృత్వంలో కుట్ర జరిగిందన్న సీఎం
- అధికారులపై అనుచిత ప్రవర్తన
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై ఆగ్రహం
- ఓటు హక్కును కాపాడుకోవడంపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం
- ఎస్ ఐఆర్ పై అప్రమత్తంగా ఉండాలని సూచన
- వెయ్యి రోజుల పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపు



**ప్రజా వాయిస్, హైదరాబాద్ :**శాసన సభ సజావుగా జరగకుండా బీఆర్ఎస్ ఫాంహౌస్‌లో కేసీఆర్ అధ్యక్షతన కుట్ర చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. అధికారం కోల్పోయినా అహంకారం వీడకుండా పోలీసు అధికారులు, ప్రజా ప్రతినిధులను దూషిస్తూ మూడు రోజుల పాటు సభను సజావుగా జరగకుండా చేశారని విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన కాంగ్రెస్ శాసనసభ పక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికారులతో అనుచితంగా వ్యవహరించడంతో పాటు మహిళా అధికారుల ముందు టీషర్టులు విప్పి ఇబ్బంది కలిగించారని ఆరోపించారు. శాసన సభాపతిని అత్యంత అభ్యంతరకరంగా దూషించారని మండిపడ్డారు. ఎస్సీ సెల్ నిరసన కార్యక్రమం చేపట్టిన సమయంలో దళితులు నడిచిన నేలను శుద్ధి చేసి అవమానించారని బీఆర్ఎస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష కుట్రను తిప్పికొట్టి, ప్రభుత్వంపై జరిగిన కుట్రను ప్రజలకు తెలియజేసినందుకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను అభినందించారు. అసెంబ్లీ సమావేశాల ప్రారంభం నుంచి జరిగిన ఘటనలపై విచారణ చేపట్టామని తెలిపారు.

### ఎమ్మెల్యేల పనితీరుపై సీఎం హెచ్చరిక

ప్రజలు ఇచ్చిన పదవిని సక్రమంగా ఉపయోగించుకోకపోతే భవిష్యత్‌లో రాజకీయంగా రాణించలేరని కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సభలో జరిగే చర్చల్లో తప్పనిసరిగా పాల్గొనాలని, హాజరు శాతం తగ్గకుండా చూసుకోవాలని సూచించారు. తమ నియోజకవర్గ సమస్యలను సభలో ప్రస్తావించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో తీసుకున్న నిర్ణయాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకే సభను నిర్వహిస్తున్నామని చెప్పారు.కాంగ్రెస్ నుంచి ఎదిగి అదే పార్టీకి నష్టం చేకూర్చాలని చూస్తున్నారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సునీత లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రారెడ్డిలపై సీఎం మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇవ్వకుంటే వారు రాష్ట్రస్థాయి నాయకులుగా ఎదిగేవారా? అని ప్రశ్నించారు. పోలీసు సిబ్బందిలో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కనిపించినట్టుందని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

### ఎస్ ఐఆర్ పై అప్రమత్తంగా ఉండాలి*

ఎస్ఐఆర్ పేరుతో ఓట్లు తొలగించే కుట్ర జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సీరియస్‌గా తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యేగా మరోసారి గెలవాలనుకునే ప్రతి ఒక్కరూ ఓటు హక్కును కాపాడే అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఎమ్మెల్యేల వ్యక్తిగత పనితీరు, ప్రవర్తన రెండోసారి గెలుపు ఓటములపై ప్రభావం చూపుతుందని హెచ్చరించారు.దేశంలో వయోజనుల జనాభా 103 కోట్లుగా తేలితే, ఓటర్ల జాబితాలో 88 కోట్ల మంది మాత్రమే ఉన్నారని రేవంత్ తెలిపారు. సుమారు 15 కోట్ల ఓట్లు గల్లంతయ్యాయని పేర్కొంటూ ఎక్కడో ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలో చేపట్టిన కులగణనను దేశానికి ఆదర్శంగా నిలిచే నమూనాగా పేర్కొంటూ, దేశవ్యాప్తంగా జనగణనలో కులగణన చేపట్టేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని పార్టీ నేతలకు సూచించారు.వెయ్యి రోజుల పాలనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ సీఎం రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేల సహకారంతో దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక కార్యక్రమాలను చేపట్టామని ప్రశంసించారు.

# మాజీ మంత్రి సురేఖకు మీనాక్షి ఫోన్.!

**ప్రజా వాయిస్,హైదరాబాద్**, తెలంగాణ కాంగ్రెస్‌లో చోటుచేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో కీలక కదలిక చోటుచేసుకుంది. మాజీ మంత్రి కొండా సురేఖకు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ ఫోన్ చేసి మాట్లాడినట్లు తెలిసింది. ఇటీవలి పరిణామాలు, పార్టీలో నెలకొన్న పరిస్థితులపై ఆమె సురేఖను ఆరా తీసినట్లు సమాచారం.

### 'యాక్టివ్' కావాలని సూచన

పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాలు, వ్యక్తిగత అంశాలను పక్కన పెట్టి పార్టీ కార్యక్రమాల్లో తిరిగి చురుగ్గా పాల్గొనాలని మీనాక్షి నటరాజన్ సూచించినట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నా.. సురేఖ సభకు గైర్హాజరు కావడం పార్టీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ సమయంలోనే పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి స్వయంగా ఫోన్ చేయడం రాజకీయ ప్రాధాన్యం సంతరించుకుంది.

### సభకు వస్తారా.?

అధిష్ఠానం నుంచి స్పష్టమైన సంకేతాలు అందిన నేపథ్యంలో కొండా సురేఖ తదుపరి అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతారా? లేదా? అన్నదానిపై కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్కంఠ నెలకొంది. ఇన్‌చార్జి ఫోన్ సంభాషణ తర్వాత సురేఖ వైఖరిలో మార్పు ఉంటుందా అన్నది ఆసక్తికరంగా మారింది.

### మంత్రి పదవి కోల్పోయిన తర్వాత..

ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి చేసిన సిఫార్సు మేరకు కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగిస్తూ గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఆమోదం తెలిపారు. మంత్రి పదవి కోల్పోయిన కొద్దిరోజుల్లోనే పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి ఆమెతో నేరుగా మాట్లాడటం కాం గ్రెస్ రాజకీయాల్లో చర్చకు దారితీసింది. తాజా ఫోన్ సంభాషణ వెనుక అధిష్ఠానం వ్యూహం ఏమిటన్నదానిపైనా పార్టీ వర్గాల్లో రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

# ఆయుధాగారంలో చోరీ..


## దేశ భద్రతను కుదిపిన ఘటనకు ముగింపు

**మొదటి పేజీ తరువాయి**

ఆయుధాలను చోరీ చేసినట్లు పోలీసులు గుర్తించారు.చోరీ చేసిన ఆయుధాలను తొలుత ఒకచోట పాతిపెట్టి, అనంతరం మరో ప్రాంతానికి తరలించినట్లు దర్యాప్తులో తేలింది. మల్లేశ్ భార్యకు కేసు వివరాలు చెప్పడంతో ఆమె భర్తను నిలదీయగా, చివరకు చోరీ విషయాన్ని అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. ఆమె ఇచ్చిన సమాచారంతో ఆయుధాల ఆచూకీ లభించినట్లు వెల్లడించారు.తనను ఆర్మీ నుంచి అకారణంగా తొలగించారన్న కోపంతో మల్లేశ్ ఈ చర్యకు పాల్పడి ఉండవచ్చని డీజీపీ తెలిపారు. అయితే చోరీ వెనుక అసలు ఉద్దేశం, ఆయుధాలను తరలించడానికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగుతోందన్నారు. ఇప్పటివరకు ఎలాంటి అంతర్జాతీ య సంబంధాలు ఉన్నట్లు ఆధారాలు లభించలేదని స్పష్టం చేశారు.దేశ అంతర్గత భద్రతకు ముప్పు కలిగించే అవకాశం ఉన్న ఈ ఘటనను అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. కేసును ఛేదించిన మిలిటరీ అధికారులు, పోలీస్ కమిషనర్ సజ్జనార్, సిటీ పోలీసులు,దర్యాప్తు బృందాలను ఆయన అభినందించారు.

# బడా గణేశుడి దర్శనానికి.. దారి మళ్లింపు.!

- 12 నుంచి 24 వరకు ఖైరతాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు
- భక్తుల రద్దీని బట్టి వాహనాల మళ్లింపు
- ప్రత్యామ్నాయ మార్గాలు.. ప్రత్యేక పార్కింగ్ ప్రాంతాలు
- రేస్‌కోర్స్, ఎన్టీఆర్ ఘాట్, ఐమ్యాక్స్ వద్ద వాహనాలకు చోటు




**ప్రజా వాయిస్,హైదరాబాద్:** ఖైరతాబాద్ బడా గణేశుడి దర్శనానికి భక్తుల రద్దీ పెరగనున్న నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు అప్రమత్తమయ్యారు. సెప్టెంబర్ 12 నుంచి 24వ తేదీ వరకు ఖైరతాబాద్ పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రతిరోజూ ఉదయం 11 గంటల నుంచి రాత్రి వరకు భక్తుల రద్దీని బట్టి వాహనాలను దారి మళ్లించనున్నారు.

### ఇలా మళ్లింపు..

సైఫాబాద్ పాత పోలీస్‌స్టేషన్ నుంచి బడా గణేశుడి వైపు వచ్చే వాహనాలను ఇక్బాల్ మినార్ వైపు మళ్లిస్తారు. ఇక్బాల్ మినార్ నుంచి ఐమ్యాక్స్ వైపు వెళ్లే వాహనాలను సెక్రటేరియట్ క్రాస్‌రోడ్డు వైపు పంపిస్తారు. నెక్లెస్ రోటరీ నుంచి మింట్ కాంపౌండ్ వైపు వెళ్లే వాహనాలను సెక్రటేరియట్ జంక్షన్, ఖైరతాబాద్ ఫ్లైఓవర్ వైపు మళ్లించనున్నారు. నిరంకారి నుంచి ఖైరతాబాద్ రైల్వేగేట్ వైపు వచ్చే వాహనాలను సైఫాబాద్ పోలీస్‌స్టేషన్ జంక్షన్ వైపు మళ్లిస్తారు.

### ఇక్కడే పార్కింగ్

దర్శనానికి వచ్చే భక్తుల వాహనాల కోసం రేస్‌కోర్స్ రోడ్, ఎన్టీఆర్ ఘాట్, హెచ్‌ఎండీఏ పార్కింగ్, ఐమ్యాక్స్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలాల్లో పార్కింగ్ సౌకర్యం కల్పించారు. వాహనదారులు ట్రాఫిక్ ఆంక్షలను గమనించి ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించాలని పోలీసులు సూచించారు. అత్యవసర ట్రాఫిక్ సహాయం కోసం 9010203626కు ఫోన్ చేయాలని కోరారు.



# దరఖాస్తు లేకుండా కనెక్షన్.. స్థానిక ఉద్యోగుల కరప్షన్?

- మదీనగూడ జలమండలి ఉద్యోగుల నిర్వాకం
- అక్రమ నల్లా కనెక్షన్లపై విజిలెన్స్ విచారణ

**శేరిలింగంపల్లి:** జలమండలి పరిధిలో నల్లా కనెక్షన్ల వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. శేరిలింగంపల్లి పరిధి లోని శాంతినగర్ కాలనీలో అక్రమ నల్లా కనెక్షన్ల వ్యవహారం ఓ సామాజిక కార్యకర్త ఇచ్చిన ఫిర్యాదుతో వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. ఫిర్యాదు నేపథ్యంలో విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించగా, కొన్ని అనధికార నల్లా కనెక్షన్లు బయట పడినట్లు తెలుస్తోంది.విజిలెన్స్ తనిఖీల్లో సరైన దరఖాస్తులు, అనుమతులు, సంబంధిత పత్రాలు లేకుండానే కొన్ని నల్లా కనెక్షన్లు ఇచ్చినట్లు గుర్తించినట్లు సమాచారం. దీంతో ఈ కనెక్షన్లు ఎవరి ఆదేశాలతో ఇచ్చారు? వాటికి సంబంధించిన రికార్డులు ఎక్కడ ఉన్నాయి? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

### డబ్బులు ఇచ్చి కనెక్షన్ తీసుకున్నా.. అక్రమం ఎలా అవుతుంది?

విజిలెన్స్ తనిఖీల సందర్భంగా ఓ ఇంటి యజమాని, తాను సంబంధిత లైన్మెన్‌కు డబ్బులు చెల్లించి నల్లా కనెక్షన్ తీసుకున్నానని, అలాంటప్పుడు అది అక్రమ కనెక్షన్ ఎలా అవుతుందని ప్రశ్నించినట్లు సమాచారం.దీంతో ఇప్పుడు అసలు ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి. డబ్బులు ఎవరికి ఇచ్చారు? డబ్బులు తీసుకున్న ఉద్యోగి వాటిని ఎవరెవరికి పంచారు? కనెక్షన్ ఎవరితో చేయించారు? ఈ వ్యవహారంలో మరెవరెవరి పాత్ర ఉంది? అనే వివరాలు పూర్తి స్థాయి విచారణలో తేలాల్సి ఉంది.

### తప్పును కప్పిపుచ్చుకునేందుకు మరో తప్పు?

ఇదిలా ఉండగా, విజిలెన్స్ అధికారులు విచారణ ప్రారంభించిన రోజున రాత్రి నుంచే కొన్ని అక్రమ నల్లా కనెక్షన్లను తొలగించి, వాటి ఆనవాళ్లు లేకుండా చేస్తున్నారనే సమాచారం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.విజిలెన్స్ తనిఖీలకు సంబంధించిన సమాచారం ముందుగానే కొందరికి చేరిందా? అందుకే రాత్రికి రాత్రే కనెక్షన్లు తొలగిస్తున్నారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.రాత్రి వేళల్లో అక్రమ నల్లా కనెక్షన్లను తొలగించే అవకాశం లేకుండా సంబంధిత ప్రాంతాల్లో పోలీసు పహారా లేదా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### ఇదేమి రాజ్యం.. ఇదేమి రాజ్యం?

అక్రమ నల్లా కనెక్షన్ల వ్యవహారంపై స్థానికుల్లో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చందానగర్ కార్యాలయాన్ని కేంద్రంగా చేసుకుని ఇలాంటి అనధికార పనులు సాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.అదేవిధంగా అక్రమ కనెక్షన్ల వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆ ఉద్యోగికి ఓ ప్రభావశీల యూనియన్ నాయకుడి అండదండలు ఉన్నాయనే గుసగుసలు కూడా వినిపిస్తున్నాయి. ఆ ప్రభావం కారణంగానే అధికారులు సంబంధిత ఉద్యోగిపై చర్యలు తీసుకోవడానికి వెనుకాడుతున్నారనే అనుమానాలను కొందరు వ్యక్తం చేస్తున్నారు.అయితే ఈ ఆరోపణలు, అనుమానాలకు అధికారిక నిర్ధారణ లేదని, పూర్తి స్థాయి విచారణలో వాస్తవాలు తేలాల్సి ఉందని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి.

### అధికారిక కనెక్షన్ కోసం తిరిగే ప్రజలకు ఇబ్బందులు

మరోవైపు, స్థానికుల ఆవేదన మరోలా ఉంది. అధికారికంగా నల్లా కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ పనులు త్వరగా జరగకపోవడం, కార్యాలయాల చుట్టూ పదేపదే తిరగాల్సి రావడం తమను ఇబ్బందులకు గురిచేస్తోందని పలువురు చెబుతున్నారు.కాళ్లు అరిగేలా కార్యాలయాల చుట్టూ తిరిగే ఓపిక లేక కొందరు అక్రమ మార్గాన్ని ఆశ్రయిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారిక ప్రక్రియను వేగవంతం చేసి, దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హత కలిగిన వినియోగదారుడికి నిబంధనల ప్రకారం కనెక్షన్ అందిస్తే అక్రమాలకు అవకాశం తగ్గుతుందని వారు అభిప్రాయపడుతున్నారు.

### అధికారుల వివరణమేనేజర్:

"అక్రమ నల్లా కనెక్షన్లపై రిపోర్టు తయారు చేస్తున్నాం. నివేదికను పై అధికారులకు సమర్పిస్తాం. తదుపరి చర్యలు ఉన్నతాధికారుల స్థాయిలో తీసుకుంటారు."

### శ్రీనారాయణ, డీజీఎం:

"అక్రమ నల్లా కనెక్షన్లను తొలగించి, వాటికి సంబంధించిన పూర్తి నివేదిక తయారు చేయాలని ఆదేశాలు ఇచ్చాం."

### శ్రీకాంత్, విజిలెన్స్ విభాగం

"మదీనగూడ వార్డు పరిధిలో ఒక అక్రమ కనెక్షన్‌ను గుర్తించి తొలగించాం. దీనిపై విచారణ కొనసాగుతోంది."





### ఎన్ని అక్రమ కనెక్షన్లు? ఎవరి హస్తం?

ప్రస్తుతం అసలు ప్రశ్నలు ఇవే. మదీనగూడ–చందానగర్ పరిధిలో ఇలాంటి అక్రమ నల్లా కనెక్షన్లు ఇంకా ఎన్ని ఉన్నాయి? వాటికి దరఖాస్తులు ఉన్నాయా? అనుమతులు ఎవరు ఇచ్చారు? డబ్బులు వసూలు చేశారా? వసూలు చేసి ఉంటే ఆ డబ్బులు ఎవరికి చేరాయి?విజిలెన్స్ అధికారులు ఈ అంశాలన్నింటినీ లోతుగా పరిశీలిస్తే అక్రమ నల్లా కనెక్షన్ల వెనుక ఉన్న అసలు వ్యవహారం వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.అక్రమ కనెక్షన్లు ఇచ్చిన వారిపై మాత్రమే కాకుండా, అక్రమాలను కప్పిపుచ్చేందుకు వాటి ఆనవాళ్లు తొలగించే ప్రయత్నం జరిగిందా అన్న కోణంలోనూ విచారణ జరిపి, బాధ్యులపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## గుంతల మయమైన రోడ్లు.. నరకప్రాయంగా మారిన ప్రయాణం!

- ఎల్బీనగర్‌లో అధ్వాన్న రహదారులతో వాహనదారుల అవస్థలు
- కామినేని ఫ్లైఓవర్ సర్వీస్ రోడ్డులో భారీ గుంతలు
- శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజల డిమాండ్

2 లో






## చనిపోయిన నానమ్మ పేరుతో రేషన్ కార్డు..!

- మృతురాలి కార్డే ఆధారంగా ఇతరులకు బియ్యం..!
- మృతురాలి కార్డును తొలగించకుండా ఇతరుల పేర్ల యాడింగ్ పై మనవడి ఆవేదన
- అధికారులే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని బాలయ్య డిమాండ్
- బంటారం మండలం సల్బత్తపూర్ గ్రామంలో ఈ తతంగం

**ప్రజావాయిస్/వికారాబాద్:** బంటారం మండలం సల్బత్తాపూర్ గ్రామానికి చెందిన నప్పరి పాపమ్మ రెండు సంవత్సరాల క్రితం మృతి చెందినప్పటికీ, ఆమె పేరుతో ఉన్న రేషన్ కార్డును పూర్తిగా తొలగించకుండా అందులో తమ కుటుంబానికి సంబంధంలేని ఇతరుల పేరును యాడ్ చేయడంపై మృతురాలి మనవడు నప్పరి బాలయ్య ఆవేదన వ్యక్తం చేశారు.శుక్రవారం ఆయన ప్రజావాయిస్ దినపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ.. నప్పరి పాపమ్మ మృతి చెందిన అనంతరం ఆమె పేరున ఉన్న రేషన్ కార్డు నం: (36938000 3921) తొలగించాల్సి ఉందని, లేదా కుటుంబ సభ్యులకు సంబంధించిన పేర్లను మాత్రమే చేర్చాల్సి ఉందన్నారు. అయితే తమ కుటుంబానికి ఎలాంటి సంబంధం లేని వ్యక్తుల పేరు రేషన్ కార్డులో చేర్చడం పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు.ఇలా ఇతరుల పేర్లను చేర్చడం ద్వారా ప్రభుత్వ యంత్రాంగాన్ని తప్పుదోవ పట్టిస్తూ రేషన్ బియ్యాన్ని పొందుతున్నారనే అనుమానం కలుగుతోందని బాలయ్య పేర్కొన్నారు. పేదలకు అందాల్సిన ఆహార పంపిణీ పథకం దుర్వినియోగం కాకుండా అధికారులు తక్షణమే రేషన్ కార్డును పరిశీలించి, పేర్ల చేర్పుపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా పేర్లు చేర్చినట్లు తేలితే బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## సభలో నేతల రచ్చ.!

- అనంతగిరి సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధుల కంటే రాజకీయ నాయకుల హడావుడే ఎక్కువ
- ప్రజా సమస్యలు గాలికి.. పరస్పర ఆరోపణలు, వాగ్వాదాలతో వేడెక్కిన సమావేశం
- నిబంధనలపై ప్రశ్నలు.. నాయకులకు ఎవరు ఆహ్వానం ఇచ్చారంటూ సభ్యుల నిలదీత
- వాగ్వాదం జరుగుతున్నా మౌనమే
- ఎంపీడీవో తీరుపై విమర్శలు

**ప్రజా వాయిస్,అనంతగిరి:** సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం గందరగోళంగా మారింది. ప్రజా ప్రతినిధులు, అధికారులతో గ్రామ సమస్యలపై చర్చించాల్సిన సమావేశంలో రాజకీయ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై హడావుడి చేశారు. దీంతో అసలు సమస్యలు పక్కకు వెళ్లి పరస్పర ఆరోపణలు, వాగ్వాదాలే ప్రధానంగా మారాయి.సర్వసభ్య సమావేశానికి ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు హాజరు కావాల్సి ఉండగా.. రాజకీయ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంపై విమర్శలు వెల్లువెత్తాయి. వారికి అధికారికంగా ఆహ్వానం ఉందా నిబంధనల ప్రకారం వారు సమావేశంలో పాల్గొనే అర్హత ఉందా అంటూ మండల ప్రజల్లో చర్చ మొదలైంది.అధికారుల సమక్షంలోనే పలువురు నాయకులు మైక్ తీసుకుని గ్రామాల్లో అభివృద్ధి పనులు జరగడం లేదని, నిధులు మంజూరు కావడం లేదని ప్రశ్నించారు. ఈ క్రమంలో ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడంతో సభలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. వాగ్వాదం తారస్థాయికి చేరినా ఎంపీడీవో, ప్రత్యేక అధికారి జోక్యం చేసుకోకపోవడంపై సభ్యులు అసహనం వ్యక్తం చేశారు.నిబంధనలను పక్కనపెట్టి నాయకులను సమావేశానికి అనుమతించడంపై ఎంపీడీవో తీరును పలువురు తప్పుబట్టారు. చివరకు ఎలాంటి స్పష్టమైన హామీ లేకుండానే సమావేశం ముగిసింది.





## అమ్మాపురం ఆలయ భూముల అన్యాక్రాంతం

- అధికారులు స్పందించాలని డిమాండ్

**తొర్రూర్ ప్రజా వాయిస్** మహబూబాబాద్ జిల్లా, తొర్రూర్ మండలం అమ్మాపురంలో శుక్రవారం నిర్వహించిన వివిజిరాం గ్రామ సభలో ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన ఆలయ భూములు కబ్జాకు గురయ్యాని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇటీవల దేవాదాయశాఖతో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ భూముల సర్వే చేయించినప్పటికీ సర్వేలో లోపాలు ఉన్నాయని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.స్థానికుల వివరాల ప్రకారం... గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం భూమి నుంచి స్థానిక గ్రానైట్ క్వారీ కి లీజు నిమిత్తం ఆలయ భూమి ని అమ్ముకున్నారు. ఈ ఆరోపణల నేపథ్యంలో ఇటీవల వెంకటేశ్వర స్వామి ఆలయ భూమిని సర్వే చేయించారు. కానీ ఈ సర్వేలో లోపాలు ఉన్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా గ్రామంలో ఏళ్ల చరిత్ర గల శ్రీ రాముని గుట్ట భూములు సర్వేనెంబర్ 7, 9 లోని భూములు కూడా అక్రమణకు గురయ్యాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.. ప్రభుత్వం తక్షణమే స్పందించి శ్రీ సీతా రామచంద్ర స్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ భూములను సర్వే చేయించి ఆలయ భూములు కాపాడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ప్రజా ఆందోళనకు చేపడతామని హెచ్చరించారు.



# ప్రజా వాయిస్ ఎఫెక్ట్

- దిగొచ్చిన సర్పంచ్
- కోతులను హడలెత్తించిన ఉప సర్పంచ్ వినూత్న ఆలోచన

**ప్రజా వాయిస్/ బెల్లంపల్లి** మంచిర్యాల జిల్లా కేంద్రంలో బెల్లంపల్లి మండలం అకెనపల్లి గ్రామంలో ప్రజలను బెంబేలెత్తిస్తున్న కోతుల బెడదపై ఇటీవల 'ప్రజా వాయిస్'లో ప్రచురితమైన కథనం సంచలనం సృష్టించింది. ఈ వార్తకు తక్షణ స్పందన లభించడంతో గ్రామ పాలకవర్గం వెంటనే కదిలివచ్చింది. 'ప్రజా వాయిస్' ఎఫెక్ట్‌తో సర్పంచ్ రంగమ్మ స్పందించగా, సమస్య పరిష్కార బాధ్యతను ఉప సర్పంచ్ తోట రవి స్వయంగా రంగంలోకి దిగి తన చేతుల్లోకి తీసుకున్నారు.గ్రామంలో కోతుల దాడితో జనం అల్లాడిపోతుండటంతో, వాటిని తరమికొట్టేందుకు ఆయన ఓ సరికొత్త ఉపాయం ఆలోచించారు. ఆన్‌లైన్‌లో కేవలం 1,600 రూపాయలు వెచ్చించి ఒక చింపాంజీ మాస్క్‌ను ఆర్డర్ చేసి తెప్పించుకున్నారు. స్వయంగా తానే ఆ మాస్క్‌ను ధరించి గ్రామ వీధుల్లోకి రావడంతో, నిజమైన చింపాంజీయే వచ్చిందని భయపడిన కోతులు ప్రాణభయంతో గ్రామం విడిచి పరుగులు తీశాయి.ప్రజా వాయిస్' కథనం ఇచ్చిన స్పందనతో, సర్పంచ్ ఆదేశాల మేరకు ఉపసర్పంచ్ అమలు చేసిన ఈ వినూత్నమైన మరియు సరదాగా అనిపించే పరిష్కార మార్గం పట్ల అకెనపల్లి గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సమస్య పరిష్కారం కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు ఇలా వినూత్నంగా ఆలోచించడం అభినందనీయమని కొనియాడుతున్నారు.




ప్రజా వాయిస్
కోతుల బెడద తో ఇండ్లలో పంటలు వేయలేదు

## రైతన్న ఆశలు ఎండిపోయే.. ఆవేదన మిగిలే!

- వానలు లేక.. విద్యుత్ రాక.. చేతికొచ్చే దశలో వరి పంట ఎండిపాయే!
- పెట్టుబడి పోయే.. అప్పుల భారం పెరిగే
- ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల వేడుకోలు



**ప్రజావాయిస్/సంస్థాన్ నారాయణపురం:** ఆరుగాలం కష్టపడి, వేల రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన రైతన్నకు చివరి దశలో కన్నీళ్లే మిగులుతున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలో వర్షాభావ పరిస్థితులతో పాటు విద్యుత్ సరఫరాలో అంతరాయాలు రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. చేతికొచ్చే దశకు చేరుకున్న వరి పంటకు నీరందక పొలాలు ఎండిపోతుండటంతో రైతుల ఆశలు ఆవిరవుతున్నాయి.సకాలంలో వర్షాలు కురవకపోవడంతో బోరుబావులపై ఆధారపడి పంటలు సాగు చేసిన రైతులకు భూగర్భ జలాలు అడుగంటడం మరో సమస్యగా మారింది. దీనికితోడు మోటార్లకు సరిపడా విద్యుత్ సరఫరా కాకపోవడంతో పంటలకు నిరంతరాయంగా నీరందించడం సాధ్యం కావడం లేదని రైతులు వాపోతున్నారు. ఫలితంగా పచ్చగా ఏపుగా పెరిగిన వరి చేలు నీళ్లులేక నెర్రలు బారి ఎండిపోతున్నాయి.పంటను కాపాడుకునేందుకు రైతులు అర్ధరాత్రి వేళల్లోనూ పొలాల వద్దకు వెళ్లి నీటి కోసం పడిగాపులు కాస్తున్నా పరిస్థితులు అనుకూలించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాతకు వచ్చిన వరి పంట కళ్లముందే ఎండిపోతుండటాన్ని చూసి కన్నీరు పెట్టుకోవాల్సి వస్తోందని చెబుతున్నారు. కొన్నిచోట్ల ఎండిపోయిన పంటలు చివరకు మూగజీవాలకు మేతగా మారుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఒకవైపు పంట కోసం చేసిన పెట్టుబడి చేతికందే పరిస్థితి లేకపోగా.. మరోవైపు అప్పుల భారం పెరుగుతుండటంతో రైతన్న దిక్కుతోచని స్థితిలో ఉన్నాడు. ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికొచ్చే సమయంలో ఇలా ఎండిపోవడం తమ కుటుంబాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని రైతులు వాపోతున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి మండలంలోని ఎండిపోయిన వరి పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పంట నష్టాన్ని అంచనా వేయాలని రైతులు కోరుతున్నారు. నష్టపోయిన రైతులకు తగిన పరిహారం అందించడంతో పాటు, పంటలను కాపాడుకునేందుకు అవసరమైన విద్యుత్, సాగునీటి సరఫరాను మెరుగుపరచాలని సంస్థాన్ నారాయణపురం మండల రైతాంగం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోంది.



## అన్నదానానికి అక్షయ హస్తం

- రూ.1.50 లక్షల విరాళం
- సోమేశ్వర ఆలయ అన్నదానానికి భారీ విరాళం
- భక్తి చాటుకున్న ఎన్ ఆర్ ఐ కల్వాల సాహితి రెడ్డి

**ప్రజా వాయిస్ /పాలకుర్తి**, సెప్టెంబర్ 10: శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో త్వరలో నిర్వహించనున్న అన్నదాన పథకానికి భక్తురాలు రూ.1,50,232 విరాళం అందజేశారు. ఈ విషయాన్ని ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.పాలకుర్తి మండలం ముత్తారం గ్రామానికి చెందిన కల్వల సోమిరెడ్డి–మంజు దంపతుల కుమార్తె, ఎన్‌ఆర్‌ఐ కల్వల సాహితీ రెడ్డి ఆలయ అన్నదాన పథకానికి ఈ విరాళాన్ని అందజేసినట్లు ఈవో తెలిపారు. భక్తుల సహకారంతో ఆలయంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమం మరింత విజయవంతంగా కొనసాగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది రాములు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భూనిర్వాసితుల కన్నీళ్లు తుడిచే పాలకులు లేరు

- ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షలు ఇంకా నెరవేరలేదు
- మల్లన్నసాగర్ నిర్వాసితుల త్యాగాలు మరువలేనివి
- ప్యాకేజీలు పూర్తిస్థాయిలో అందక నిర్వాసితుల ఇబ్బందులు
- టీఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు కొట్టాల యాదగిరి

**ప్రజా వాయిస్ సిద్దిపేట జిల్లా** / గజ్వేల్ నియోజకవర్గం :ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన నిరుద్యోగులు, సబ్బండ వర్గాల ఆకాంక్షలు పూర్తిస్థాయిలో నెరవేరలేదని టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొట్టాల యాదగిరి అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్అండ్ఆర్ కాలనీ ఏటిగడ్డ కిష్టాపూర్ వద్ద తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొట్టాల యాదగిరి మాట్లాడుతూ.. మల్లన్నసాగర్ ప్రాజెక్టు కోసం భూములను త్యాగం చేసిన నిర్వాసితుల త్యాగాల ఫలితంగానే రాష్ట్ర ప్రజలకు తాగునీరు అందుతోందన్నారు. అయితే భూనిర్వాసితుల కన్నీళ్లు తుడిచే పాలకులు లేకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కన్నతల్లిలాంటి పుట్టిన ఊరును, సొంత భూములను వదిలి దిక్కుతోచని పరిస్థితుల్లో జీవించాల్సి వస్తోందని నిర్వాసితులు ఆవేదన చెందుతున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం నమ్మించి మోసం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం హామీలు ఇచ్చి మోసం చేస్తోందని విమర్శించారు. నిర్వాసితులకు ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, తమకు రావాల్సిన ప్యాకేజీలను పూర్తిస్థాయిలో అందకపోవడంతో ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం అధికారులను ఆశ్రయించినా ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల కోసం పుట్టిన టీఆర్ఎస్ పార్టీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజల పక్షాన పోరాటానికి సిద్ధమవుతోందని తెలిపారు. ఉద్యమకారులు, నిరుద్యోగులు, ప్రజలు టీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా నిలిచి ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చే పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. టీఆర్ఎస్ పార్టీలో ఉద్యమకారులకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. అంతకు ముందు ఆర్అండ్ఆర్ కాలనీలో స్థానిక నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున డప్పు చప్పుళ్లతో నాయకులకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పగిడాల శ్రావణి, విజయలక్ష్మి , ఎంపీటీసీ నర్సింలు, కూరాకుల శ్రీకాంత్, లింగని రాజు, కనక రాజు, నాంపల్లి, స్వామి, మధు, కుమార్, అశోక్, కనకసేన తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.









# సమాన్యాయం అంటే ఇదేనా...?

- జిల్లా, రాష్ట్ర స్థాయి పదవులు ఒకే ఇంట్లో వారికేనా
- పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడిన దక్కని పదవులు
- జిల్లా కేంద్రానికి మూడు ప్రధాన పదవులు
- ఇదేనా కాంగ్రెస్ పార్టీ సమన్యాయం

**ప్రజా వాయిస్,సంగారెడ్డి :** కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుంది. కార్యకర్తలను గుర్తించి వారికి తగిన న్యాయం చేస్తుంది అని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులతో పాటు జాతీయ కమిటీ నాయకులు కూడా ఇదే మాట చెబుతూ వస్తుంటారు. కానీ తెలంగాణలోని సంగారెడ్డి జిల్లా లో మాత్రం విచిత్రంగా ఒకే ఇంటికి సంబంధించిన వారికి మూడు ప్రధాన పదవులు ఇచ్చారు. దీంతో జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల్లో తీవ్ర నిరాశ వ్యక్తమవుతుందని చెప్పవచ్చు. నాయకులకు భయపడి కొందరు ద్వితీయ శ్రేణి నాయకులు బయటకు చెప్పకోవాడానికి భయపడుతున్నారు. కానీ లో లోపల మాత్రం ఇంత అన్యాయమా... పార్టీ కోసం కష్టపడి పని చేస్తే తమకు గుర్తింపు ఇవ్వడం లేదంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా కాంగ్రెస్ పార్టీకి చెందిన విద్యార్థి విభాగం ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడిగా సంగారెడ్డి పట్టణానికి చెందిన భరత్ సాయి రెడ్డిని నియమిస్తూ ఎన్ఎస్ యు ఐ జాతీయ కమిటీ ప్రకటించింది . భరత్ సాయి రెడ్డి ఎవరో కాదు రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తనయుడు. అంతేకాదు జగ్గారెడ్డి సతీమణి ప్రస్తుతం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా కొనసాగుతుంది. ఒకవైపు బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కావాలని... బీసీలకు సముచిత స్థానం కల్పించడం లేదంటూ విమర్శలు చేస్తున్న తరుణంలో ఒకే ఇంట్లో ఒకే సామాజిక వర్గంకు చెందిన వారికి మూడు ప్రధాన పదవులు కట్టబెట్టడం తీవ్ర దుమారం లేపుతుంది. ఎందుకంటే జగ్గారెడ్డి ఇప్పటికే ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయినప్పటికీ ఆయనకు పార్టీలో రాష్ట్రస్థాయిని పదవిని అంటగట్టింది. అంతటితో కాకుండా ఆయన సతీమణి నిర్మల జగ్గారెడ్డికి జిల్లా అధ్యక్ష పదవి బాధ్యతలు అప్పగించారు. ఇంత ప్రధానమైన పదవులు ఒకే ఇంట్లో ఉంటే తమ పరిస్థితి ఏమిటని మిగతా నియోజకవర్గాలకు చెందిన నాయకులు అధిష్టానం పనీ తీరుపై అసంతృప్తి చేస్తున్నారు. మరోవైపు తాజాగా కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం అనుబంధ సంస్థలైన ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడిగా జగ్గారెడ్డి తనయుడు భారత్ సాయి రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఒకే నియోజకవర్గంలో పాటు ఒకే ఇంట్లో జగ్గారెడ్డి మాజీ ఎమ్మెల్యే టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, అయిన సతీమణి నిర్మల జగ్గారెడ్డి జిల్లా అధ్యక్షురాలు, తాజాగా జగ్గారెడ్డి తనయుడు భరత్ సాయి రెడ్డి ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు గా నియమించడంతో మిగతా సామాజిక వర్గాలకు చెందిన నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో అన్ని వర్గాలకు సమచిత న్యాయం చేస్తున్నామని చెప్తున్నా ఈ ఒక్క విషయాన్ని పరిశీలిస్తే ఆ పార్టీలో బడుగు బలహీన వర్గాలకు ఏ పార్టీ న్యాయం జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు.



## హామీలు అమలు చేయమంటే అరెస్టులా?

- ఆశా వర్కర్లను నిర్బంధించడం దారుణం
- టైగర్ కృష్ణయ్య

**ప్రజావాయిస్/వికారాబాద్:**ఆశా వర్కర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్తున్న వారిని అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించడం దారుణమని బిఆర్తీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు టైగర్ కృష్ణయ్య విమర్శించారు.ఆశా వర్కర్లతో పాటు వివిధ రంగాల కార్మికులు, ఉద్యోగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీల అమలు కోసం ప్రశ్నిస్తున్న కార్మికులను అరెస్టులు, కేసులతో భయభ్రాంతులకు గురిచేయడం సరికాదన్నారు.తనను కూడా అర్ధరాత్రి ఇంట్లోకి పోలీసులు వచ్చి అరెస్టు చేసి వికారాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించి, హైదరాబాద్ వెళ్లకుండా నిర్బంధించారని కృష్ణయ్య తెలిపారు. కార్మికులు, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకపోతే రాబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆశా నాయకురాళ్లు డి. విజయ, లలిత, అనుసుజ, కళావతి, రజిత, రమణి, మాధవి, మార్తా, సునీత, అనిత, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తక్షణమే స్పందించి రోడ్డు నిర్మించాలి

- పావు కిలోమీటరు రోడ్డుకు అష్టకష్టాలు
- కొద్దిపాటి వర్షానికే చెరువును తలపిస్తున్న మార్కెట్ వీధి... వ్యాపారం సాగేదెలా?
- ఎంపీ లాడ్స్ నిధుల నుండి రూ. 10 లక్షలు కేటాయించి ప్రజా సమస్యను తీర్చాలి

**ప్రజా వాయిస్ గోదావరిఖని** ప్రజాస్వామ్యంలో పాలకుల విజయం ఎంత ముఖ్యమో, గెలిచిన తర్వాత ప్రజా సమస్యల పట్ల స్పందించే తీరు అంతకంటే ముఖ్యం. నల్లబంగారు నేలగా, పారిశ్రామిక ప్రాంతంగా పేరొందిన రామగుండం కార్పొరేషన్ పరిధిలోని గోదావరిఖని ప్రధాన కూరగాయల మార్కెట్ రహదారి నేడు స్థానిక పాలకవ్యవస్థల నిర్లక్ష్యానికి, కాంట్రాక్టర్ల బాధ్యతారాహిత్యానికి సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది. నిత్యం వేలాది మంది సామాన్య ప్రజలు, ఉదయమే కూరగాయలు కొనుగోలు చేయడానికి వచ్చే నిరుపేదలు, వీధి వ్యాపారులు రాకపోకలు సాగించే ఈ అర కిలోమీటరు లోపు రహదారి ప్రస్తుతం తీవ్ర దుస్థితికి చేరుకుంది.

### కాంట్రాక్టర్ల అలసత్వం... డ్రైనేజీ నిర్మాణంలో దగా!

ఈ ప్రాంతంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనుల పేరిట జరిగిన నిర్మాణం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. క్షేత్రస్థాయి పరిశీలనలో తేలిన నిజాలేమిటంటే పాత డ్రైనేజీ కుండీల (మ్యాన్‌హోల్స్) పైనే నామమాత్రంగా నూతన మూతలను అమర్చి, చుట్టూ కాస్త సిమెంట్ పూసి కాంట్రాక్టర్లు పనులు ముగించేశారు. శాస్త్రీయమైన డ్రైనేజీ వ్యవస్థను నిర్మించకుండా, పైపైన ప్యాచ్ వర్కులు చేసి ప్రజాధనాన్ని వృథా చేశారు. కొద్దిపాటి వర్షం పడినా ఈ రోడ్డు మురుగునీటితో, బురదమయంగా మారి పాదచారులకు, ద్విచక్ర వాహనదారులకు తీవ్ర ప్రమాదకరంగా మారుతోంది.

ఈ అక్రమాలను అరికట్టాల్సిన రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు కంటికి రెప్పలా పర్యవేక్షించాల్సింది పోయి, నిర్లక్ష్యంగా వ్యవహరించడం వెనుక ఉన్న రహస్యమేమిటో బోధపడటం లేదు.


### ఎంపీ గడ్డం వంశీకృష్ణ కి విన్నపం

తాత.. కాకా వెంకటస్వామి ప్రజాసేవ వారసత్వాన్ని, తండ్రి అభివృద్ధి మార్గాన్ని పుణికిపుచ్చుకున్న పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ మీ పార్లమెంటరీలో అత్యంత కీలకమైన ఈ గోదావరిఖని కూరగాయల మార్కెట్ రహదారి అభివృద్ధిపై మీరు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అత్యవసర పరిస్థితి ఏర్పడింది. అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తూ, బాధితులైన ప్రజలకు, పేద వ్యాపారులకు ఉపశమనం కలిగేలా తక్షణమే స్పందించి రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



# యాలాల్ శివ సాగర్ ప్రాజెక్టును పూర్తిచేయండి

- శాసన మండలి లో చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి



**ప్రజా వాయిస్/యాలాల్:** రాష్ట్ర శాసనసభ సమావేశాల లో భాగంగా శాసన పరిషత్తు 26 వ సెషన్ సెకండ్ మీటింగ్ నాలుగో రోజు శుక్రవారం మండలిలో ప్యానల్ చైర్మెన్ భాను ప్రసాద్ రావు అధ్యక్షతన సాగిన సమావేశం ప్రత్యేక అంశాల ప్రస్తావన లో భాగంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల సరిహద్దుల్లో కాక్రవేణి నదిపై శివసాగర్ నిర్మిస్తున్న ప్రాజెక్టు అర్ధాంతరంగా నిలిచి పోయి ఇప్పటి వరకు పూర్తి కాలేదని చెప్పారు.తాండూర్ నియోజకవర్గం యాలాల మండలంలో శివసాగర్ ప్రాజెక్టు రెండు దశలుగా నిర్మాణం పనుల సాగాయన్నారు. 2006లో జలయజ్ఞం కార్యక్రమంలో భాగంగా 4 కోట్ల 70 లక్షల నిధులతో శివసాగర్ ప్రాజెక్టును ప్రారంభించారన్నారు. యాలాల మండలం గోవిందాపూర్, విశ్వనాథ్ పూర్ , సంఘం, హాజీపూర్, కిష్టాపూర్, గోరేపల్లి తదితర గ్రామాలకు చెందిన సుమారు 600 మంది రైతులకు లబ్ధి చేకూరే విధంగా రెండు వేల ఎకరాల కు సాగునీటిని అందించే విధంగా ప్రాజెక్ట్ పనులు సాగాయ అన్నారు. రెండవ సారి 2018లో తాను మంత్రిగా ఉన్నప్పుడే 11 కోట్ల 41 లక్షలు శివసాగర్ కోసం మంజూరు చేయించామని వివరించారు.కాలువల నిర్మాణం, వరద నీటిని నిల్వ చేసి బయటకు పంపే అలుగు పనులతో పాటు తుమ్ములు బిగించేందుకు నిధులు మంజూరయ్యాయి అన్నారు. అనంతరం అలుగు నిర్మాణం సక్రమంగా, వేగంగా సాగక పోవడంతో వరదలకు అలుగు కొట్టుకు పోయిందని చెప్పారు. ఇంకా సుమారు 5 కోట్ల నిధులు ఉన్నా ఇప్పటివరకు కాంట్రాక్టర్ పనులను చేయడం లేదని తెలిపారు. అలాగే కాలువల నిర్మాణం సైతం సగం వరకే సాగి అర్ధాంతరంగా నిలిచిపోయాయని వివరించారు. కుడి కాలువ 4 కిలోమీటర్లు, ఎడమ కాలువ నాలుగున్నర కిలోమీటర్లు నిర్ణయించాల్సి ఉండగా రెండు వైపులా మూడు కిలోమీటర్ల వరకే పనులు సాగి మిగతా భూసేకరణ సైతం జరగకుండా కాలువల నిర్మాణాలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది అన్నట్లుగా నిలిచిపోయాయని అన్నారు. ప్రాజెక్టు నిర్మాణం ముందుకు సాగక పోవడంతో కాక్రవేణి నది నుండి వరద నీరు దాని ప్రధాన నదియైన కాగ్నా నదిలో కలిసి కర్ణాటక రాష్ట్రానికి వెళుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు ప్రభుత్వం ఇకనైనా అర్ధాంతరంగా నిలిచిపోయిన శివసాగర్ ప్రాజెక్టు పనులను పూర్తి చేసేందుకు అదనపు నిధులను మంజూరు చేసి ప్రాజెక్టునిర్మాణాన్ని ప్రభుత్వం వెంటనే పూర్తి చేసి యాలాల రైతాంగానికి సాగునీటి అందించాలని మహేందర్ రెడ్డి కోరారు.



# ఉత్సాహంగా 70వ ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడా ఎంపికలు


- విద్యార్థులకు క్రీడల్లో క్రమశిక్షణ, పట్టుదల ఎంతో అవసరం
- ఎస్సై కుమార స్వామి
- క్రీడాస్ఫూర్తితో జాతీయ స్థాయిలో రాణించాలి
- సర్పంచ్ జయమ్మ శ్రీనివాస్
- మోటకొండూరులో అట్టహాసంగా ప్రారంభమైన క్రీడోత్సవాలు

**మోటకొండూరు, సెప్టెంబర్ 11(ప్రజా వాయిస్):**–మోటకొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో మండల విద్యాధికారి కేతిరెడ్డి రఘురాం రెడ్డి ఆధ్వర్యంలో గురువారం 70వ ఎస్‌జీఎఫ్ మండల స్థాయి పాఠశాలల క్రీడా ఎంపికలు ఉత్సాహభరితంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడోత్సవాలను సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ జయమ్మ శ్రీనివాస్ విద్యార్థులు క్రీడల్లో విశేష ప్రతిభ కనబరిచి రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో సత్తా చాటాలని, తద్వారా మోటకొండూరు మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని కోరారు. ఎస్ఐ బి. కుమారస్వామి మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడల్లో క్రమశిక్షణ, పట్టుదల ఎంతో అవసరమని సూచించారు. ఖోఖో పోటీలను లాంఛనంగా ప్రారంభించి క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు.ఎంఈఓ రఘురాం రెడ్డి మట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా క్రీడల్లోనూ రాణించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. నిరంతర సాధనతో ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని కోరుతూ వాలీబాల్ పోటీలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో చాడ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బాల గంగాధర్ రెడ్డి, ముత్తిరెడ్డి గూడెం హెచ్ఎం ఎండి గఫార్, మాటూరు హెచ్ఎం శ్రీకాంత్ రెడ్డి మండల ఫిజికల్ డైరెక్టర్లు నాతి మల్లేశం, కే. నాగరాజు, రజిత, గోపాల్ తో పాటు ఉపాధ్యాయ బృందం సభ్యులు కే. రాజగోపాల్, బి. ప్రభాకర్ రెడ్డి, ఏ. భాగ్యశ్రీ, ఎం. భవాని, యాస రాజశేఖర్ రెడ్డి, ఎన్. సుధారాణి, జి. విశ్వరూపం, శ్రవణ్ కుమార్, ఫరూక్, రమేష్, రేణుక తదితరులు ఈ క్రీడోత్సవాల్లో పాల్గొన్నారు.

## టీచర్ ముసుగులో ఉన్న దుష్యాసనుడు

- నాలుగేళ్ల బాలికపై లైంగిక దాడి ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలి
- వీడి వలలో చాలా మంది టీచర్లు, విద్యార్థులు తల్లులు

**ప్రజా వాయిస్ - ధర్మపురి** జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం పెద్ద నక్కలపేట గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ శారద విద్యానికేతన్ (ఎస్ఎస్ మోడల్ స్కూల్)లో నాలుగేళ్ల బాలికపై లైంగిక దాడి జరిగినట్లు వెలువడిన ఆరోపణలు తీవ్రంగా బాధ కలిగిస్తున్నాయని గ్రామ ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు . వివరాల్లోకి వెళితే పెద్ద నక్కలపేట గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ శారద విద్యానికేతన్ (ఎస్ఎస్ మోడల్ స్కూల్)లో జరిగిన లైంగిక దాడి జరిగినట్లు గ్రహించిన గ్రామస్థులు నాలుగేళ్ల చిన్నారిని అడుగగా అసలు నిజం బయట పడింది. విషయం తెలుసుకున్న గ్రామస్థులు వెంటనే స్కూల్ కి వెళ్ళి ఆక్రోశం తో స్కూల్ సమన్లు పాలుగ గొట్టరు. ఈ విషయం జరిగిన రెండు రోజుల ఐనా ఎలాంటి పోలీసులు చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. సంబందిత అధికారులను అడిగినా అలాంటి సంఘటన జరగలేదని నిందితుడిని వెనుక వేసుకొన్నారు. ఇది కాస్త ప్రజల్లోకి వెళ్లగా పై అధికారులు వచ్చి విచారణ చేయగా నిజమే అని తెలియడం తో ప్రిన్సిపల్ ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. స్కూల్ ని సిజ్ చేయడం జరిగింది. ఈ కిరాతకుడి కాతలో ఇంకా చాలా మంది టీచర్లు , బాధిత తల్లులు ఉన్నాయన్నారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని, గ్రామ ప్రజలు బాధిత కుటుంబాలు వేడుకున్న



# రైతుల పై కాంగ్రెస్ కక్ష

- ఉమ్మడి జిల్లాల మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు
- విద్యుత్ సరఫరా లేక మోటార్లు నిలిచిపోతున్నాయని రైతుల ఆవేదన
- పోరాటం చేస్తే తప్ప ప్రభుత్వం నీళ్లు ఇవ్వదు
- బీఆర్ ఎస్ నేతలు



**ప్రజా వాయిస్ నాగర్ కర్నూల్** సెప్టెంబర్ 11 సాగునీరు నిలిపివేస్తే లిఫ్టుల వద్దే వంటావార్పు నిర్వహించి రైతులతో కలిసి శిబిరం ఏర్పాటు చేస్తామని బీఆర్ఎస్ మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్ధన్‌రెడ్డి, బీరం హర్షవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు విజయ్‌కుమార్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని కల్వకుర్తి ఎత్తిపోతల పథకం గుడిపల్లి రిజర్వాయర్ మూడో లిఫ్టును ఆకస్మికంగా సందర్శించారు. నరసయ్యపల్లి గ్రామ రిజర్వాయర్‌కు నీటి సరఫరాపై రైతులను అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఒక మోటారు మాత్రమే నడుస్తోందని, నేతలు రావడంతో రెండో మోటారు ఆన్ చేశారని రైతులు తెలిపారు. రాత్రివేళల్లో విద్యుత్ సరఫరా లేక నీరు ఆగిపోతోందని, గంటకోసారి విద్యుత్ సరఫరా నిలిచిపోతోందని, రోజుకు ఐదారు గంటలు మాత్రమే నీటిని విడుదల చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం నేతలు నీటిని విడుదల చేస్తున్న ప్రాంతాన్ని సందర్శించి నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. సర్జ్ పంప్‌హౌస్‌ను సందర్శించి విద్యుత్ సరఫరాపై ప్రాజెక్టు అధికారి మహేష్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మోటార్లను ఎందుకు నిలిపివేస్తున్నారని ప్రశ్నించారు. రాత్రివేళల్లో విద్యుత్ సరఫరా సర్దుబాటు ప్రకారం నీటిని విడుదల చేయాలని ఆదేశాలు ఉన్నట్లు మహేష్ తెలిపారు. 24 గంటల విద్యుత్ సరఫరా ఉంటే ఎందుకు నిలిపివేస్తున్నారని, ఎన్ని మోటార్లు నడుపుతున్నారని నేతలు ప్రశ్నించారు. మూడు మోటార్లు నడుపుతున్నామని అధికారి చెప్పగా, ఒకటి రెండు మోటార్ల ద్వారా మాత్రమే నీటిని విడుదల చేస్తున్నారని నేతలు ప్రశ్నించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు ప్రభుత్వంపై విమర్శలు చేశారు.ముఖ్యమంత్రి సిగ్గుపడాలనిమాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీశైలం బ్యాక్‌వాటర్‌లో నీరు ఉన్నా రైతులకు అందించే అవగాహన, చిత్తశుద్ధి ప్రభుత్వానికి లేదని ఆరోపించారు. రైతులు, సాగునీటిపై ప్రభుత్వానికి ధ్యాస లేదని, ఫోర్త్ సిటీ, ఫోర్త్ బ్రదర్స్‌పైనే దృష్టి ఉందని విమర్శించారు. ఈ ప్రభుత్వం మొండికేసిందని, చేతులెత్తేసిందని ధ్వజమెత్తారు. ఈ లిఫ్ట్ ద్వారానే ముఖ్యమంత్రి సొంత గ్రామానికి కాలువ ద్వారా నీరు వెళ్లాల్సి ఉండగా అక్కడ కూడా నీరు లేని పరిస్థితి ఉందన్నారు. రైతులకు సాగునీరు నిలిపివేస్తే అన్ని లిఫ్టుల వద్ద ఆందోళనలు చేపడతామని పిలుపునిచ్చారు.మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణకు రావాల్సిన నీటిని ఎండబెడుతున్నారని, రాష్ట్రం నుంచి ఆంధ్రప్రదేశ్‌కు నీటిని తరలిస్తున్నారని ఆరోపించారు. రైతుల పరిస్థితి చూస్తే బాధ కలుగుతోందని, తెలంగాణకు ఏడు టీఎంసీల నీరు మాత్రమే ఇస్తూ 70 టీఎంసీల నీటిని ఆంధ్రకు తరలిస్తున్నారని విమర్శించారు. జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు మొద్దునిద్రలో ఉన్నారని, ముఖ్యమంత్రి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ముల్లుకర్రతో గుచ్చి లేపితేనే ప్రభుత్వం మేల్కొంటోందని ఎద్దేవా చేశారు. రైతులకు అండగా ఉంటామని, 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తామని చెప్పినా అమలు చేయడం లేదని ఆరోపించారు. పంటలు ఎండిపోయి రైతులకు నష్టం జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారుమాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఇది దుర్మార్గమైన ప్రభుత్వమని విమర్శించారు. ముఖ్యమంత్రి పర్యటన చేసినా రైతుల సమస్యలకు పరిష్కారం లభించలేదన్నారు. ఈ ప్రభుత్వానికి సాగునీటి సరఫరాపై అవగాహన లేదని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే, నాగర్‌కర్నూల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మర్రి జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు అండగా ఉంటామని, సాగునీరు నిలిపివేస్తే వెనక్కి తగ్గేది లేదన్నారు. లిఫ్టుల వద్దే వంటావార్పు నిర్వహించి శిబిరాలు ఏర్పాటు చేసి ఆందోళన చేస్తామని తెలిపారు. రైతుల పంటలు పండే వరకు వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే, కొల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి బీరం హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఎల్లూరు రిజర్వాయర్ వద్ద ఒక మోటారు చెడిపోయినా పట్టించుకునే పరిస్థితి మంత్రి జూపల్లి కృష్ణారావుకు లేదని విమర్శించారు. ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని, రైతులకు సాగునీరు అందించడం లేదని ఆరోపించారు. రైతుల సమస్యలపై సంఘటితంగా పోరాడి నీటి సరఫరా పునరుద్ధరించే వరకు ఉద్యమం కొనసాగిస్తామని తెలిపారు.



## రామగుండం అభివృద్ధికి బిఆర్ఎస్ ఏం చేసింది?

- మాజీ ఎమ్మెల్యే చందర్ చేసిన అభివృద్ధి ఎక్కడ ?
- 5వ డివిజన్ కార్పొరేటర్ మాటూరి సత్యప్రసాద్

.**ప్రజా వాయిస్, గోదావరిఖని :** గత పదేళ్లు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం రామగుండం అభివృద్ధికి ఏం చేసిందని,మాజీ ఎమ్మెల్యే చందర్ చేసిన అభివృద్ధి ఎక్కడ అనిరామగుండం 5వ డివిజన్ కార్పొరేటర్ మాటూరి సత్యప్రసాద్ ప్రశ్నించారు.శుక్రవారం గోదావరిఖని గంగా నగర్ లో కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాటూరి సత్యప్రసాద్ మాట్లాడుతూ..బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ప్రజల సమస్యలను పరిష్కరించకుండా ప్రస్తుతం అధికారం కోల్పోయాక రోడ్లపైకి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చేయడం లేదని విమర్శించడం సమంజసం కాదని అన్నారు.మాజీ ఎమ్మెల్యే చందర్ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రజా సమస్యలపై ఎన్ని సార్లు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చారో చెప్పాలని ప్రశ్నించారు.ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కేవలం రెండేళ్లలోనే రామగుండం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారనీ ముఖ్యంగా రోడ్ల అభివృద్ధికి పెద్దపీట వేసి అనేక రోడ్లను నిర్మించారని తెలిపారు.పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తున్నారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే చందర్, బిఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే పనులను మానుకోవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కాల్వ లింగస్వామి, వంగా వీర స్వామి,కార్యకర్తలు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.



## హుజూర్‌నగర్‌లో సెల్ టవర్ వివాదం

- నిర్మాణాన్ని ఆపాలంటూ వినతిపత్రం

**ప్రజా వాయిస్, హుజూర్‌నగర్**,సెప్టెంబర్ 11 హుజూర్‌నగర్ పట్టణంలోని ఏరియా ఆసుపత్రి ఎదురుగా నిర్మిస్తున్న ఎయిర్‌టెల్ సెల్ టవర్‌పై స్థానికులు ఆందోళన చేపట్టారు. నివాస ప్రాంతాలు, ఆసుపత్రికి అత్యంత సమీపంలో టవర్ ఏర్పాటు చేయడంతో రేడియేషన్ ప్రభావంతో ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ముప్పు వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ పురపాలక సంఘం కమిషనర్, చైర్మన్‌కు వినతిపత్రం సమర్పించారు. అనుమతుల పేరుతో ఆసుపత్రి ఎదురుగానే టవర్ నిర్మాణం చేపట్టడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన స్థానికులు, ప్రజల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా నిర్మాణం కొనసాగించడం సరికాదని మండిపడ్డారు.ఇదిలా ఉండగా, నిర్మాణం గురించి కాంట్రాక్టర్‌ను ప్రశ్నించిన స్థానికులకు అన్ని అనుమతులు ఉన్నాయి పనులు ఆపేది లేదన్న నిర్లక్ష్య సమాధానం ఎదురైందని వారు ఆరోపిస్తున్నారు. టవర్ నిర్మాణానికి మంజూరైన అనుమతులపై సమగ్ర విచారణ జరిపి, ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# సీసీ రోడ్డుకు క్యూరింగ్ మాయ..!



- రోడ్డు వేశారు' నీళ్ల డ్రమ్ములు పెట్టారు అంతేనా.?
- నాణ్యతపై ప్రశ్నిస్తే 'షోపుటప్'తో సరిపెడుతున్నారా.?

**ప్రజా వాయిస్/రాజేంద్రనగర్:** సీసీ రోడ్డు నిర్మాణంలో కీలకమైన క్యూరింగ్‌ను సక్రమంగా చేయకుండా,అక్కడక్కడా నీళ్ల డ్రమ్ములు ఏర్పాటు చేసి కాంట్రాక్టర్ చేతులు దులుపుకున్నారనే ఆరోపణలు హైదర్‌షాకోట్ డివిజన్‌లో వినిపిస్తున్నాయి. రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి సర్కిల్ గంధంగూడ – బైరాగిగూడ ప్రధాన రహదారిపై లక్షల రూపాయలు వెచ్చించి ప్రజాధనంతో చేపట్టిన సీసీ రోడ్డు పనుల తీరుపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.సీసీ రోడ్డు వేసిన వెంటనే అవసరమైన విధంగా నీటితో క్యూరింగ్ చేయాల్సి ఉండగా,కేవలం నీళ్ల డ్రమ్ములు కనిపించేలా ఉంచడం ఎందుకని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. క్యూరింగ్ కోసం డ్రమ్ములా – లేక అధికారుల పర్యవేక్షణ ఉందని చూపించేందుకా.? అంటూ నిలదీస్తున్నారు. ఇంజనీరింగ్ విభాగం అధికారులు కాంట్రాక్టర్ తో కలసిపోయి ప్రజాధనం లూటీ చేస్తున్నారని, విమర్శలు గుప్పిస్తున్నారు.ప్రజాధనం వెచ్చించి చేపట్టిన పనుల్లో నాణ్యతను నిర్ధారించాల్సిన అధికారులు క్షేత్రస్థాయిలో ఎంతవరకు పర్యవేక్షించారన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.అధికారుల సూచనలు కాగితాలకే పరిమితమయ్యాయా, వాటిని కాంట్రాక్టర్ అమలు చేస్తున్నాడా లేదా అన్నది పరిశీలించాల్సిన అవసరం ఉంది.రోడ్డు మన్నికపై ప్రభావం చూపే క్యూరింగ్ ప్రక్రియను నిర్లక్ష్యం చేసినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఉన్నతాధికారులు వెంటనే రోడ్డును పరిశీలించి, నిర్మాణ నాణ్యతపై సాంకేతిక పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు.




### పనులు పూర్తయ్యాయి' పరిశీలనేది?

క్యూరింగ్ లేకుండా రోడ్డు మన్నిక ఎలా? తలారి రమేష్గంధంగూడ–బైరాగిగూడ ప్రధాన రహదారిపై సీసీ రోడ్డు పనులు పూర్తయినా, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించలేదని స్థానిక వాసి అయిన సామాజిక కార్యకర్త తలారి రమేష్ అన్నారు.రోడ్డు మన్నికకు కీలకమైన క్యూరింగ్ సక్రమంగా నిర్వహించకపోవడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజాధనంతో చేపట్టిన పనులను అధికారులు పరిశీలించి నాణ్యతను నిర్ధారించాలని, నిర్లక్ష్యం తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తలారి రమేష్ డిమాండ్ చేశారు.



## ప్రతిభ ఉన్న విద్యార్థులను ప్రోత్సహించడం మా లక్ష్యం

- అర్నాల్డ్, రాము

**ప్రజా వాయిస్ సెప్టెంబర్ 11** తెలకపల్లి మండలం వట్టిపల్లి గ్రామానికి చెందిన శ్రీ ఎత్తపు ఆర్నాల్డ్ గారు మరియు శ్రీ రాము గారు ఈరోజు ప్రాథమికోన్నత పాఠశాల, వట్టిపల్లి విద్యార్థుల విద్యాభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అందించారు.పాఠశాలలోని విద్యార్థులందరికీ అవసరమైన నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్ మరియు ఇతర స్టేషనరీ సామగ్రిని సుమారు రూ.15,000/– విలువైన విద్యాసామగ్రిని దాతలు అందజేశారు.విద్యార్థుల చదువుకు అవసరమైన సామగ్రిని అందించడం ద్వారా విద్యార్థుల్లో చదువుపట్ల మరింత ఆసక్తి పెంపొందించేందుకు దాతలు చేసిన ఈ సేవను పాఠశాల సిబ్బంది అభినందించారు. అలాగే, భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలను అందిస్తామని దాతలు తెలియజేశారు.ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది దాతలను శాలువాతో సన్మానించి, హృదయపూర్వకంగా అభినందనలు మరియు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ జైపాల్ గారు, ఉపాధ్యాయులు శ్రీమతి సుమతి గారు, శ్రీమతి అనూష గారు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే

- ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఘన స్వాగతం.. ఉత్సాహంగా సాగిన వేడుకలు
- క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలి: ప్రిన్సిపాల్ శోభారాణి






**పెద్ద శంకరంపేట, ప్రజా వాయిస్:** పెద్ద శంకరంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు శుక్రవారం ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైంది. అనంతరం ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు, అధ్యాపకులు ఘనంగా స్వాగతం పలికారు. నూతన విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, ఉత్సాహాన్ని నింపేలా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శోభారాణి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమైన దశ అని అన్నారు. ప్రథమ సంవత్సరం నుంచే చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, క్రమశిక్షణ, సమయపాలనతో ముందుకు సాగాలని సూచించారు. కళాశాలలో అందుతున్న విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని ఆకాంక్షించారు.విద్యార్థులు చదువుతో పాటు తమలోని సృజనాత్మకత, ప్రతిభను వెలికితీసుకుని వివిధ రంగాల్లో రాణించాలని అధ్యాపకులు సూచించారు. మంచి నడవడి, క్రమశిక్షణ, పట్టుదల విద్యార్థి జీవితంలో విజయానికి పునాదులుగా నిలుస్తాయని తెలిపారు. తోటి విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెలుగుతూ కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఫ్రెషర్స్ డే సందర్భంగా నూతన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కళాశాలలో తమకు లభించిన ఘన స్వాగతంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థుల పరిచయ కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో కళాశాల ప్రాంగణంలో సందడి నెలకొంది.కార్యక్రమంలో అధ్యాపకులు ప్రభాకర్, శ్రీశైలం, రాజు, మల్లేశం, అనంతరాజు శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ స్ఫూర్తితో.. ఉద్యమకారుల కోసం పోరాటం

- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నల్లగొండ జిల్లా కన్వీనర్ గా రమావత్ దినేష్ నాయక్



**ప్రజా వాయిస్,నల్లగొండ.** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమంలో కీలకంగా పనిచేసిన ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నల్లగొండ జిల్లా కన్వీనర్‌గా నియమితులైన రమావత్ దినేష్ నాయక్ తెలిపారు. ఉద్యమ స్ఫూర్తితో ఉద్యమకారుల హక్కులు, గౌరవం, గుర్తింపు కోసం నిరంతరం పోరాడుతానని ఆయన పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నల్లగొండ జిల్లా కన్వీనర్‌గా రమావత్ దినేష్ నాయక్‌ను నియమిస్తూ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కుక్కముడి శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు నియామక పత్రాన్ని ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ణ బ్రహ్మానందరెడ్డి దినేష్ నాయక్‌కు అందజేశారు.ఈ సందర్భంగా దినేష్ నాయక్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలకంగా పనిచేసిన ఉద్యమకారులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన గౌరవం, గుర్తింపు, సంక్షేమ పథకాలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం ఫోరం తరఫున నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.నల్లగొండ జిల్లాలోని ఉద్యమకారులను సమన్వయం చేసుకుంటూ వారి సమస్యలను తెలుసుకుని, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. తనపై నమ్మకం ఉంచి జిల్లా కన్వీనర్‌గా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు కుక్కముడి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ణ బ్రహ్మానందరెడ్డికి దినేష్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.



## డిజిటల్ క్రాప్ సర్వే (DCS)ని పరిశీలించిన వ్యవసాయ విస్తరణ అధికారి.. లక్ష్మి ప్రవళిక

**ప్రజా వాయిస్ / పాలకుర్తి** కేంద్ర ప్రభుత్వం చేపిస్తున్న డిజిటల్ క్రాప్ సర్వేని వావిలాల వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్మీ ప్రవళిక పరిశీలించి మాట్లాడుతూ. ఈ సర్వేలో భాగంగా గ్రామానికి ఒక వాలంటీర్ ను పెట్టడం జరిగిందని,ప్రతీ ఒక్క సర్వే సబ్ నంబర్ కి వెళ్ళి రైతు పంట పొలం లో ఏ పంట వేశారో, ఫోటో తీసి ఆన్లైన్ చెయ్యవలసి ఉంటదని,దాని వల్ల రైతులు పండించిన పంటలు అమ్ముకోవడం,పంటలకు అవసరమైన ఎరువులు సబ్సిడీలతో కొనుగోలు చేసుకోవడం సులభంగా జరుగుతుందని,ఈ సర్వేలో భాగంగా రైతు దొంగరి మహేందర్ వేసిన వరి పంటకి వచ్చిన తెగులు,చీడపీడల నివారణకు సరైన మందులు పిచికారి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో DCS సర్వేయర్ ముస్కు సందీప్,రైతు భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## కోరుట్లలో 14 మందికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు

**ప్రజా వాయిస్, కోరుట్ల:** మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) సమావేశ మందిరంలో శుక్రవారం మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన 14 మంది ఉపాధ్యాయులను ముఖ్య అతిథులుగా హాజరైన తహసీల్దార్ కృష్ణచైతన్య, మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్ అలీ ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమని, మండలాన్ని విద్యతో పాటు అన్ని రంగాల్లో ముందుంచేందుకు మరింత కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గంగుల నరేశం, ఎంపీడీఓ సూపరింటెండెంట్ చక్రధర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి. ఆనందరావు, వి. గంగాధర్, జోత్స్న, భారీ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## అకాల మరణం చెందిన ఆర్ఎంపీ కుటుంబానికి రూ.25 వేల ఆర్థిక సాయం

**ప్రజా వాయిస్,పెదవూర.** పెద్దవూర మండలంలోని పులగూడం గ్రామానికి చెందిన ఆర్ఎంపీ నాగరాజు అకాల మరణం చెందడం బాధాకరమని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు శ్యామ్‌రెడ్డి లింగారెడ్డి అన్నారు. నాగరాజు కుటుంబానికి అండగా నిలిచేందుకు సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం పెదవూరు మండల శాఖ ఆధ్వర్యంలో రూ.25 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నాగరాజు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్యామ్‌రెడ్డి లింగారెడ్డితో పాటు పలువురు ఆర్ఎంపీ వైద్యులు పాల్గొన్నారు.

## మొగిలిపాలెం సర్పంచ్‌పై దాడి ముమ్మాటికీ కాంగ్రెస్ గుండాల అరాచకమే

- సమస్యలపై ప్రశ్నించినందుకే సర్పంచ్ పై దాడి
- దాడి వెనుక కాంగ్రెస్ గుండాల కుట్ర స్పష్టంగా కనిపిస్తుంది
- మాజీ ఎమ్మెల్యే రసమయి ఆరోపణ



**ప్రజా వాయిస్,తిమ్మాపూర్ (సెప్టెంబర్ 11):** స్థానిక ఎమ్మెల్యేను ప్రశ్నించినందుకే సర్పంచ్ తిరుపతిపై దాడి చేసారని ఈ దాడి వెనుక ఎమ్మెల్యే కవ్వంపల్లి కుట్ర ఉందనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని, ఇది ముమ్మాటికీ ఎమ్మెల్యే కుట్రతో జరిగిన దాడిగానే మేము భావిస్తున్నామని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని మొగిలిపాలెం గ్రామ సర్పంచ్ తిరుపతిపై జరిగిన దాడిని బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన కాంగ్రెస్ గుండాల అరాచకానికి నిదర్శనమని ఆరోపించారు.దాడిలో గాయపడిన సర్పంచ్ తిరుపతిని మాజీ శాసనసభ్యులు డా. రసమయి బాలకిషన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని భారీగా కాన్వాయ్‌లలో మొగిలిపాలెం గ్రామానికి చేరుకున్న నాయకులు సర్పంచ్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై స్థానిక ఎమ్మెల్యేను ప్రశ్నించినందుకే సర్పంచ్‌పై దాడికి పాల్పడటం దుర్మార్గమన్నారు.ప్రజాప్రతినిధులపై దాడులు చేయడం వారిని భయభ్రాంతులకు గురిచేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు.ప్రజల తరఫున ప్రశ్నించిన సర్పంచ్‌పై దాడి చేయడం వెనుక అసలు ఉద్దేశ్యం ఏమిటో ప్రభుత్వం,పోలీసులు ప్రజలకు సమాధానం చెప్పాలి.ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి,దాడికి పాల్పడిన వారితో పాటు కుట్రకు పాల్పడిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని,ఘటనకు కారణమైన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజాప్రతినిధులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.మొగిలిపాలెం సర్పంచ్‌పై జరిగిన దాడిపై స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.ఘటనపై నిర్లక్ష్యం వహిస్తే ప్రజాస్వామ్య పద్ధతిలో తీవ్రస్థాయిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.



## ట్రాక్టర్‌పై అసెంబ్లీకి ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

### రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

**ప్రజావాయిస్ ముధోల్:** రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల శంకర్ నేతృత్వంలో ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్‌తో పాటు పలువురు బీజేపీ ఎమ్మెల్యేలు ట్రాక్టర్లపై అసెంబ్లీకి వెళ్లి నిరసన తెలిపారు. వర్షాభావ పరిస్థితులతో పంటలు ఎండిపోతున్న తీరును నిరసనలో ప్రదర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ ఫసల్ బీమా పథకాన్ని వెంటనే అమలు చేయాలని, వర్షాభావంతో నష్టపోతున్న రైతులకు బీమా పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీ మేరకు రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని కోరారు.గన్‌పార్క్ నుంచి ట్రాక్టర్లపై అసెంబ్లీకి వెళ్తున్న ఎమ్మెల్యేలను గేటు వద్ద పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అసెంబ్లీలో రైతుల సమస్యలపై తమ గళాన్ని వినిపిస్తామని బీజేపీ ఎమ్మెల్యేలు తెలిపారు.

## రెవెన్యూ అబ్కారీ విద్యుత్ ఎక్సైజ్ అధికారులపై ఆగ్రహం

- మండల సమావేశంలో అధికారులపై సర్పంచుల గరం గరం
- రెవెన్యూ సర్టిఫికెట్ల జాప్యంపై ఆందోళన
- కల్లు దుకాణాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్
- 50 పడకల ఆసుపత్రి, కోర్టు ఏర్పాటుపై ప్రతిపాదనలు



**ప్రజా వాయిస్ దోమకొండ** ఆప్కాఅబ్కారీ రి రెవిన్యూ ఎక్సైజ్ విద్యుత్ శాఖల అధికారులపై దోమకొండ మండల సమావేశంలో సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేశారు.దోమకొండ మండల పరిషత్ లో శుక్రవారం మండల స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు, సర్పంచులు పాల్గొని గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఆయా శాఖల పరిధిలోని సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సర్పంచులు కోరారు.విద్యుత్ శాఖకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో స్థానికంగా ఏఈ అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పలువురు సర్పంచులు తెలిపారు. గొట్టిముక్కుల సర్పంచ్ సంజీవ్ మాట్లాడుతూ గ్రామంలో తొమ్మిది విద్యుత్ స్తంభాలు ఏర్పాటుకోసం పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదన్నారు.మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ స్తంభాల సమస్యలు ఉన్నాయని తెలిపారు. సంగమేశ్వర్ సర్పంచ్ శ్రీనివాస్రావు గ్రామ పంచాయతీల విద్యుత్ బిల్లులకు సంబంధించిన సర్‌చార్జీల సమస్యను పరిష్కరించాలని కోరారు.మండలంలోని కల్లు దుకాణాలపై ఎక్సైజ్ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని, కల్తీ కల్లు విచ్చలవిడిగా అమ్ముతున్నారనీ సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్సైజ్ అధికారులను నిలదీశారు.గ్రామాల్లో కల్లు దుకాణాల నిర్వహణ, నిబంధనల అమలుపై ఎక్సైజ్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని సర్పంచులు కోరారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కల్లు దుకాణాల విషయంలో ఫిర్యాదులు చేసినప్పటికీ ఎక్సైజ్ అధికారులు స్పందించడం లేదని కొందరు సర్పంచులు ఆరోపించారు. ఎంఆర్వో స్వప్న దోమకొండలో 50 పడకల ఆసుపత్రి స్థలం ఏర్పాటుకు సంబంధించి వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లుతో చర్చించి అవసరమైన ఏర్పాట్లకు త్వరలో చర్యలు తీసుకుంటామని తెలిపారు. న్యాయస్థానం ఏర్పాటుకు ప్రతిపాదనలు కోరినట్లు తెలిపారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటరు జాబితా సవరణలకు నోటీసులను అందజేస్తున్నట్లు తెలిపారు. సవరణల కోసం ఫారం 6, 7, 8 అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.సంగమేశ్వర్ సర్పంచ్ శ్రీనివాస్ రావు ప్రభుత్వ భూములను రీసర్వే చేయాలని ఎంఆర్వోను కోరారు. గ్రామంలోని ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేసిన సబ్‌స్టేషన్‌కు సంబంధించి గత పదేళ్లుగా అధికారులు, సర్పంచులు కోర్టుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. దేవాలయ భూముల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.రెవెన్యూ కార్యాలయంలో వివిధ సర్టిఫికెట్ల జారీకి ఎక్కువ సమయం పడుతోందని సర్పంచులు తెలిపారు. అంచనూర్ సర్పంచ్ జనగామ నరేష్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చూడాలని కోరారు. అంగన్వాడీ టీచర్ల నియామకానికి నోటిఫికేషన్ జారీ చేయగా అర్హులు దరఖాస్తు చేసుకున్నారని వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయిందని వెల్లడించారు.గర్భిణులకు ఆరోగ్యలక్ష్మి పథకం కింద పోషకాహారం అందిస్తున్నామని, ఆరు నెలల నుంచి పిల్లలకు ప్రతిరోజూ గుడ్డు, పౌష్టికాహారం, బాలామృతం అందిస్తున్నట్లు పేర్కొన్నారు.సంగమేశ్వర్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రం ఏర్పాటుకు స్థలం కేటాయించినప్పటికీ భవన నిర్మాణానికి అవసరమైన నిధులు, విధివిధానాలు స్పష్టంగా లేకపోవడంతో నిర్మాణం చేపట్టలేకపోతున్నామని సర్పంచ్ శ్రీనివాస్ తెలిపారు.వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులు, జ్వరాలు, వాంతులు, విరేచనాలతో బాధపడుతూ ఆసుపత్రికి వచ్చే వారి సంఖ్య పెరుగుతోందన్నారు. ప్రస్తుతం ఆసుపత్రిలో రోజుకు 400కు పైగా ఓపీ నమోదవుతోందని తెలిపారు.స్త్రీలకు సంబంధించిన వైద్య సేవల కోసం మహిళా వైద్యురాలు, ఆర్థోపెడిక్ వైద్య నిపుణుడు అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. అవసరమైన వైద్య సిబ్బంది, నిపుణుల నియామకం జరిగితే ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.గ్రామాల్లో నెలకొన్న సమస్యలను శాఖల వారీగా పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సర్పంచులు కోరారు.

## నెల్లి రమేష్ నల్లి పనులు

- రూ.76 లక్షలు తీసుకుని మోసం చేశారంటూ ఆరోపణలు
- నెల్లి రమేష్ పైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి




బెల్లంపల్లి. ప్రజా వాయిస్ఇల్లు నిర్మించి ఇస్తానని నమ్మించి తమ వద్ద నుంచి రూ.76 లక్షలు తీసుకుని మోసం చేశారని ఆరోపిస్తూ బెల్లంపల్లి పట్టణంలోని 12వ వార్డు కాల్‌టెక్స్‌కు చెందిన బాధిత కుటుంబం పోలీసులను ఆశ్రయించింది. తమను కులం పేరుతో దూషిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ, 12వ వార్డు మాజీ కౌన్సిలర్ భర్త, కాంగ్రెస్ పార్టీ నేత నెల్లి రమేష్‌పై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని బాధితులు డిమాండ్ చేశారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ లకు మారుతు పట్టన ప్రజలను భయపెడుతూ బతుకుతున్నారు. ఈ మేరకు బుధవారం బెల్లంపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రిటైర్డ్ ఎలక్ట్రికల్ సూపర్వైజర్ బూసి రాజన్న, ఆయన భార్య బూసి కృప, కుమారుడు బూసి ప్రవీణ్ తమ ఆవేదనను వ్యక్తం చేశారు.బూసి రాజన్న తెలిపిన వివరాల ప్రకారం.. 2019–2020 సంవత్సరాల్లో బెల్లంపల్లిలో ఎలక్ట్రికల్ సూపర్వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న సమయంలో నెల్లి రమేష్‌ను నమ్మి ఇంటి నిర్మాణం కోసం విడతలవారీగా మొత్తం రూ.76 లక్షలు ఇచ్చినట్లు తెలిపారు. అయితే అందులో సుమారు రూ.20 నుంచి రూ.23 లక్షలతో మాత్రమే నామమాత్రంగా ఇంటి నిర్మాణం చేసి పనులు నిలిపివేశారని ఆరోపించారు.మిగిలిన సుమారు రూ.53 లక్షల మొత్తానికి సంబంధించిన లెక్కలు చూపాలని, డబ్బులు తిరిగి చెల్లించాలని పలుమార్లు కోరినా స్పందించలేదని బాధితులు తెలిపారు. ఇంటి నిర్మాణం కోసం బ్యాంకు రుణం ఇప్పిస్తానని చెప్పి, బ్యాంకు ద్వారా వచ్చిన సుమారు రూ.20 లక్షలను కూడా రమేష్ తీసుకున్నారని వారు ఆరోపించారు.అంతేకాకుండా తమ బ్యాంకు పాస్‌బుక్, పాన్ కార్డు, ఏటీఎం కార్డులను తన వద్ద ఉంచుకున్నారని, ఖాళీ బాండ్ పేపర్లు, ఖాళీ చెక్కులపై సంతకాలు కూడా చేయించుకున్నారని బాధిత కుటుంబం ఆరోపించింది.డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగిన సందర్భాల్లో తమను కులం పేరుతో దూషిస్తూ, బెదిరింపులకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. తనకు రాజకీయ అండదండలు ఉన్నాయని చెబుతూ తమను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని బాధితులు పేర్కొన్నారు.తాము పదవీ విరమణ అనంతరం వచ్చిన సొమ్మును ఇంటి నిర్మాణం కోసం నమ్మకంతో రమేష్‌కు ఇచ్చామని బూసి రాజన్న ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్లుగా తమ డబ్బులు తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోయారు.ఈ వ్యవహారంపై గత నెలలో బెల్లంపల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్సైతో పాటు బెల్లంపల్లి ఏసీపీకి ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు తమకు న్యాయం జరగలేదని బాధితులు తెలిపారు. ఫిర్యాదుపై పోలీసులు వెంటనే స్పందించి, తమకు రావాల్సిన డబ్బుల విషయంలో న్యాయం చేయడంతో పాటు, తమపై జరిగినట్లు ఆరోపిస్తున్న కుల దూషణలు, బెదిరింపులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.తమ ఫిర్యాదుపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబం పోలీసు అధికారులను వేడుకుంది.

## బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తున్నది ఎవరు?

- పాలకుర్తి మండలంలో మద్యం అక్రమ విక్రయాలపై అధికారులకు సవాల్
- లైసెన్స్ ఉన్న షాపుల నుంచి గ్రామాల్లోకి మద్యం తరలింపుపై నిఘా ఎక్కడ?
- ప్రజల ఆరోగ్యం కంటే మద్యం ఆదాయమే ముఖ్యమా?
- బెల్ట్ షాపుల పై ఉక్కుపాదం మోపాలని ప్రజల డిమాండ్



**ప్రజా వాయిస్/పాలకుర్తి** జనగామ జిల్లా జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని పలు గ్రామాల్లో బెల్ట్‌షాపులకు మద్యం బాటిళ్లు సరఫరా అవుతున్నాయన్న ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. లైసెన్స్ ఉన్న మద్యం దుకాణాల నుంచి గ్రామాల్లోని అనధికార విక్రయ కేంద్రాలకు మద్యం చేరుతున్నట్లయితే, ఈ వ్యవహారంపై ఎక్సైజ్ అధికారులు తక్షణమే దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.తెలంగాణ ఎక్సైజ్ చట్టం ప్రకారం మద్యం విక్రయానికి సంబంధిత లైసెన్స్ తప్పనిసరి. అలాగే అనుమతి లేని ప్రదేశాల్లో మద్యం నిల్వ చేయడంపైనా ఎక్సైజ్ శాఖ నిబంధనలు, జరిమానాలు ఉన్నాయి.

### అధికారులకు కనిపించని బెల్ట్ షాపు లు ప్రజలకు మాత్రం కనిపిస్తున్నాయా?

అన్న ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి. గ్రామాల్లో అనధికార మద్యం విక్రయాలు కొనసాగితే యువత, కుటుంబాలపై దాని ప్రభావం మరింత తీవ్రంగా మారే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### ప్రజలతోనే ఆటలాడుతున్న ప్రభుత్వం

ప్రభుత్వం మద్యం విక్రయాల ద్వారా వచ్చే ఆదాయాన్ని మాత్రమే చూడకుండా, ప్రజల కుటుంబాలపై పడుతున్న సామాజిక ప్రభావాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలి. బెల్ట్ షాపుల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మద్యం అందుబాటును పెంచే పరిస్థితి ఉంటే దాన్ని అడ్డుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. తెలంగాణ ప్రభుత్వం స్వయంగా ఎక్సైజ్ శాఖ ద్వారా మద్యం ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యతను పేర్కొంటోంది.

### ప్రభుత్వానికి ప్రజల ప్రశ్న లక్షల జీతాలు తీసుకుంటున్న ఎక్సైజ్ అధికారులు ఎక్కడ

లైసెన్స్ ఉన్న మద్యం దుకాణం నుంచి బాటిళ్లు బయటకు వచ్చి గ్రామాల్లో బెల్ట్ షాపులకు ఎలా చేరుతున్నాయా? చేరుతున్నట్లయితే ఎవరి అండతో చేరుతున్నాయి.? ప్రజలు ఇస్తున్నటువంటి లక్షల రూపాయల జీతాలు తీసుకుంటూ ప్రజల జీవితాలతో ఆడుతున్నటువంటి ఎక్సైజ్ అధికారులు ఇ నిఘా ఎక్కడ? అని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు గ్రామాలలో ఉన్నటువంటి బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోకుంటే రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వాన్ని బొంద పెట్టడం తప్పదని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు రాజు నాయక్ అక్రమ అరెస్టు

**ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా ముందస్తు అక్రమ అరెస్ట్**

**అక్రమ అరెస్టులతో ఉద్యమం ఆగదు**

**భువనగిరి/ ప్రజా వాయిస్ :**
యాదాద్రి భువనగిరి జిల్లా పట్టణ కేంద్రంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ "ఛలో అసెంబ్లీ ముట్టడి" పిలుపు మేరకు జిల్లా అధ్యక్షుడు ధరావత్ రాజు నాయక్ అరెస్టు. ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా లంబాడి పోరాట సమితి కార్యకర్తలను అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండిస్తూ ఉన్నాం ,లంబాడి హక్కుల పోరాట సమితి మరియు గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా ఈరోజు ముందస్తు గా అరెస్టు చేసిన లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ధరావత్ రాజు నాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ లో గిరిజనులకు ఇచ్చిన 12 హామీలు ఇప్పటివరకు అమలు చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుపై వెయ్యి రోజులు దాటిన ఇప్పటివరకు ఒక్క ఆమెని అమలకు చేరుకోవడం దురదృష్టకరమని అన్నారు అదేవిధంగా తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు సంబంధించి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేసి విద్యార్థుల సర్టిఫికెట్లు ఇప్పియాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలని అదే విధంగా గ్రామపంచాయతీలకు మీరు ఇస్తామన్న సంవత్సరానికి 25 లక్షల రూపాయలు లతో ఇప్పటివరకు బకాయి పడ్డ 75 లక్షల రూపాయలు తక్షణమే ప్రతి గ్రామ పంచాయతీల చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా రాబోయే ఫిబ్రవరి 15న సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారిక సెలవు దినంగా ప్రకటించి జయంతి ఉత్సవాలకు వంద కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా సేవాలాల్ మహారాజ్ విగ్ర హం మరియు మందిరాన్ని హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో 100 ఎకరాల భూమి కేటాయించి 1000 కోట్ల రూపాయలతో సేవాలాల్ మహారాజ్ మీరే మాత మందిరాలను నిర్మించి పర్యటక కేంద్రంగా కేటాయించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ జీవో 641 వెంటనే రద్దు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు లేనియెడల ఎన్ని అక్రమ అరెస్టులు చేసిన ట్టే లేదని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి ఏదో ఉపాధ్యాయులు తక్షణమే మీరు ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేనియెడల ఎన్ని కుట్రలు చేసిన ఎన్ని ఆస్తులు చేసిన ఉద్యమాన్ని ఆపే పరిస్థితి లేదని రాజు నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రాబోయే రోజుల్లో ప్రజలను చైతన్యపరిచి మరిన్ని ఉద్యమాలను నిర్మిస్తామని రాజు నాయక్ రాష్ట్ర ప్రభుత్వానికి సవాల్ విసిరారు ఇలాంటి



పిరికి మారిన చర్యలు మానుకోవాలని రాష్ట్రవ్యాప్తంగా అరెస్టు చేసిన లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర జిల్లా మండల నాయకులను అదేవిధంగా గిరిజన విద్యార్థి సంఘం నాయకులను తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# వేమనపల్లిలో పోలీసుల పంజా

**40 బైకులు స్వాధీనం, 300 లీటర్ల బెల్లపు పానకం ధ్వంసం!**

**ప్రజా వాయిస్ మంచిర్యాల /క్రైమ్**
మంచిర్యాల్ జిల్లా కేంద్రంలో చెన్నూరు రూరల్ సర్కిల్ పరిధిలోని వేమనపల్లి గ్రామంలో నిల్వాయి పోలీసులు నిర్వహించిన కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం ఉద్రిక్తత మధ్య సాగింది. గ్రామంలో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ మరియు ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించే లక్ష్యంతో చేపట్టిన ఈ తనిఖీల్లో భారీగా అక్రమ ద్విచక్ర వాహనాలు, గుడుంబా బయటపడడం స్థానికంగా కలకలం రేపింది.?చెన్నూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో నిల్వాయి ఎస్సై నాగరాజు, కోటపల్లి ఎస్సై రాజశేఖర్ మరియు భారీ పోలీస్ సిబ్బంది ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటిని గాలించిన పోలీసులు, నివాసితుల వివరాలను సేకరించడంతో పాటు కొత్త వ్యక్తుల రాకపోకలు, అనుమానాస్పద కదలికలపై తీవ్ర స్థాయిలో ఆరా తీశారు.ఈ విస్తృత తనిఖీల్లో సరైన ధ్రువపత్రాలు, నంబర్ ప్లేట్లు లేని 40 ద్విచక్ర వాహనాలను పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా, గ్రామంలోని రెండు వేర్వేరు ఇళ్లలో గుట్టుచప్పుడు కాకుండా నిల్వ ఉంచిన 10 లీటర్ల ప్రభుత్వ నిషేధిత గుడుంబాను పట్టుకున్నారు. గుడుంబా తయారీ కోసం సిద్ధం చేసిన దాదాపు 300 లీటర్ల బెల్లపు పానకాన్ని పోలీసులు అక్కడికక్కడే నేలమట్టం చేసి ధ్వంసం చేశారు.అనంతరం పోలీస్ అధికారులు మాట్లాడుతూ.. గ్రామాల్లో చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిపై ఉక్కుపాదం మోపుతామని, నిఘా మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ప్రజల భాగస్వామ్యం, సహకారంతోనే నేరరహిత సమాజాన్ని సాధ్యం చేయగలమని స్పష్టం చేశారు. గ్రామాల్లో ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు సంచరించినా, అక్రమ కార్యకలాపాలు జరిగినా తక్షణమే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని పిలుపునిచ్చారు.



# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

**మండపాల నిర్వాహకులు పోలీసులకు పూర్తిగా సహకరించాలి**

**డీజేలకు అనుమతి లేదు.. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు**

**ఏసీపి అంబటి నరసయ్య సిఐ భరత్ సుమన్**

**ప్రజా వాయిస్ /పాలకుర్తి/సెప్టెంబర్ 11**
పాలకుర్తి సర్కిల్ పరిధిలో గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పోలీసులు కీలక సూచనలు చేశారు. ఈ మేరకు పాలకుర్తిలో వర్ధన్నపేట ఏసీపీ , పాలకుర్తి సీఐ, ఎస్ఐ ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల పోలీస్ స్టేషన్ల పరిధిలోని గణేష్ మండపాల నిర్వాహకులు, డీజే ఆపరేటర్లు, శాంతి కమిటీ సభ్యులు కలిపి సుమారు 50 మంది హాజరయ్యారు.

**ముందస్తు అనుమతులు తప్పనిసరి**
ప్రతి గణేష్ మండపాన్ని తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, సంబంధిత శాఖల నుంచి అవసరమైన అనుమతులను ముందుగానే పొందాలని అధికారులు సూచించారు. మండపం వద్ద కనీసం ముగ్గురు నిర్వాహకులు 24 గంటలు అందుబాటులో ఉండాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ సమయంలోనే నిమజ్జనం తేదీ, ప్రదేశం వివరాలను నమోదు చేయాలని స్పష్టం చేశారు. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్, అగ్నిప్రమాదాలు, జనసందోహం వంటి అంశాల్లో నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**ఊరేగింపులో నిబంధనలు పాటించాలి**
గణేష్ ఊరేగింపు, నిమజ్జనం సమయంలో ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా పోలీసులకు సహకరించాలని అధికారులు కోరారు.

**డీజే లకు అనుమతి లేదని**
డీజే నిర్వహణకు సంబంధించి పోలీసులు జారీ చేసే ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ఎలాంటి మత విద్వేషాలు, రెచ్చగొట్టే నినాదాలు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు



పాల్పడరాదని హెచ్చరించారు. భక్తుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ఏసీపీ వర్ధన్నపేట, పాలకుర్తి సీఐ, పాలకుర్తి ఎస్ఐ, కొడకండ్ల ఎస్ఐతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

**గణేష్ ఉత్సవాల్లో డీజే లకు అనుమతి లేదు**

**గోదావరిఖని వన్ టౌన్**

**సీఐ ఇంద్రసేనారెడ్డి**

**ప్రజా వాయిస్, గోదావరిఖని**
గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో డీజే సౌండ్ సిస్టమ్ లకు అనుమతి లేదని,ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి హెచ్చరించారు.శుక్రవారం గోదావరిఖని పోలీస్ స్టేషన్ పరిధిలోని డీజే ఆపరేటర్లు, యజమానులతో పోలీసులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ.. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో డీజే సౌండ్ సిస్టమ్‌ల వినియోగానికి ఎలాంటి అనుమతి లేదని, మండప నిర్వాహకులు, భక్తులు ఈ విషయాన్ని గమనించి పోలీసులకు సహకరించాలని కోరారు.ఉత్సవాల్లో సాధారణ సౌండ్ సిస్టమ్‌ను మాత్రమే వినియోగించాలని, మైక్ సిస్టమ్‌ను రాత్రి 10 గంటల వరకు మాత్రమే ఉపయోగించాలని సూచించారు.ఉత్సవాలను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, సంతోషంగా జరుపుకోవాలని,పోలీస్ శాఖ సూచించిన నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. పోలీసుల ఆదేశాలను ఉల్లంఘించి డీజే సౌండ్ సిస్టమ్‌ను వినియోగించినట్లయితే, సంబంధిత డీజే ఆపరేటర్లు, యజమానులు, మండప నిర్వాహకులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పనిలేని పూట - ఆకలి మంట

**శంషాబాద్‌లో పేద కార్మికులకు రూ.5 భోజన కేంద్రం ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ డిమాండ్**

**ప్రజా వాయిస్/శంషాబాద్:**
రోజువారీ కూలీపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులకు ప్రతిరోజూ పని దొరకకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారుతోందని ఏఐటీయూసీ నాయకులు పేర్కొన్నారు. పనిలేని రోజుల్లో కనీస భోజనానికి కూడా ఇబ్బందులు పడుతున్న పేద కార్మికుల కోసం శంషాబాద్‌లో రూ.5 భోజన కేంద్రం ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.శంషాబాద్ అంబేద్కర్ చౌరస్తా సమీపంలో భోజన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ



ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వనంపల్లి జైపాల్‌రెడ్డి,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు, సీపీఐ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రా గిరి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును కలిసి వినతిపత్రం అందజేశారు.వివిధ జిల్లాల నుంచి ఉపాధి కోసం పెద్ద సంఖ్యలో వలస కార్మికులు శంషాబాద్‌కు వస్తున్నారని వారు తెలిపారు.లేబర్ అడ్డాల వద్ద పని కోసం ఎదురుచూస్తున్నప్పటికీ ప్రతిరోజూ ఉపాధి లభించకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు.ఈ నేపథ్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద రూ.5 భోజన కేంద్రం ఏర్పాటు చేస్తే రోజువారీ కూలీలు,వలస కార్మికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మంత్రిని కోరారు.వినతిపై స్పందించిన మంత్రి శ్రీధర్‌బాబు,శంషాబాద్‌లో రూ.5 భోజన కేంద్రం ఏర్పాటు చేసేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఏఐటీయూసీ నాయకులు తెలిపారు.



# బీసీల ధర్మ పోరాటానికి అజ్మీరా శ్యామ్ నాయక్ మద్దతు

**ప్రజా వాయిస్ ఆసిఫాబాద్**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బీసీల హక్కులు, సమాన ప్రాతినిధ్యం కోసం దేశవ్యాప్తంగా కొనసాగుతున్న బీసీల ధర్మ పోరాటంలో భాగంగా ఆసిఫాబాద్ నియోజకవర్గంలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ పాల్గొన్నారు. ఓబీసీలకు జనాభా ప్రాతిపదికన సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని, ప్రతి కులానికి ఒక యూనిట్ కేటాయించాలని డిమాండ్ చేశారు.దేశ జనాభాలో బీసీలు అత్యధిక సంఖ్యలో ఉన్నప్పటికీ రావాల్సిన స్థాయిలో రాజకీయ, సామాజిక ప్రాతినిధ్యం దక్కడం లేదని, ప్రతి బీసీ కులానికి సముచిత ప్రాతినిధ్యం కల్పించి జనాభా ప్రాతిపదికన అవకాశాలు ఇవ్వాలని అజ్మీరా శ్యామ్ నాయక్ పేర్కొన్నారు. బీసీల హక్కుల పోరాటానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని, న్యాయం జరిగే వరకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మంగ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వైరాగడ్ మారుతి పటేల్, జక్కయ్య, నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ క్రాప్ సర్వే (పంట నమోదు)ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**- ఏవో పాండురంగాచారి**

**ప్రజా వాయిస్/అడ్డగూడూరు:** రైతులు సాగు చేసిన పంట వివరాలను డిజిటల్ క్రాప్ సర్వే ద్వారా (పంట నమోదు) చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పాండురంగాచారి కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో జరుగుతున్న పంట నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన డీసీఎస్ యాప్ ద్వారా ప్రతి రెవిన్యూ గ్రామానికి ఒక ప్రైవేట్ సర్వేయర్ ను నియమించి పంట వివరాలు నమోదు చేయడం



జరుగుతుందని తెలిపారు. సర్వేయర్లు క్షేత్ర స్థాయిలో రైతుల పొలాల వద్దకు వచ్చి పంట వివరాలు సేకరించి ఆన్లైన్లో పంట ఫోటో తీసి నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. రైతులందరూ ప్రైవేట్ సర్వేయర్స్ ను వినియోగించుకొని పంట వివరాలను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని తెలిపారు. పంట వివరాలు ఆన్లైన్లో నమోదు చేసుకుంటేనే ప్రభుత్వం పంటను కొనుగోలు చేస్తుందని పంటల నమోదుకు ఈ నెల 30 వరకు చివరి తేదీ అని తెలిపారు. గ్రామాల వారీగా సర్వేయర్లు ఇలా అడ్డగూడూరుకు మేకల పవన్ (1 నుండి 600 సర్వే నెంబర్ వరకు), కురిమిల్ల కరుణాకర్ (601 నుండి 980 సర్వే నెంబర్ వరకు), కంచనపల్లి-సుంకరబోయిన విజయ్ కుమార్, రేపాక- మార్లేని నరేష్, జానకిపురం- దేవనబోయిన వెంకన్న, చిన్నపడిశాల-చుక్కా శ్రీకాంత్, చౌల్లరామారం- చిలుక ప్రభాకర్, చిర్రగూడూరు-బండి నరేష్, కోటమర్తి-గూడ లింగస్వామి, ధర్మారం- కత్తుల అమూల్యకుమార్, వెల్దేవి-నిమ్మల పవన్ చంద్ర, గట్టుసింగారం-జంపాల మణికుమార్ (1 నుండి 600 సర్వేనెంబర్), మారోజు నందకిషోర్ (601 నుండి 800 సర్వే నెంబర్)ల వరకు సర్వే చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఏవైనా సందేహాలు ఉంటే గ్రామాల్లోని ఏఈఓలను సంప్రదించాలని అన్నారు. అడ్డగూడూరు, రేపాక, కంచనపల్లి, ధర్మారం, గట్టుసింగారం, వెల్దేవి గ్రామాలకు ఏఈవో ఎ. అనూష, జానకీపురం చిన్నపడిశాల, చౌల్లరామారం, చిర్రగూడూరు, కోటమర్తి గ్రామాలకు ఏఈవో ఎస్.అక్షర అందుబాటులో ఉంటారని తెలిపారు.

# గణేశ్ ఉత్సవాల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్న రామగుండం సీపీ**

**ప్రజా వాయిస్/ మంచిర్యాల**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ నెల 14న జరగనున్న వినాయక చవితి ఉత్సవాలకు పోలీస్ యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో మండపాలు ఏర్పాటు చేసి విగ్రహాలను ప్రతిష్ఠించాలనుకునే నిర్వాహకులు



తప్పనిసరిగా ఆన్‌లైన్ ద్వారా పోలీస్ అనుమతి తీసుకోవాలని కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వెల్లడించారు.ఉత్సవ నిర్వాహకులు ప్ట్రజూం://జూశీశ్రీఅఎవజూశీతీఝశ్రీ.ంజూశీశ్రీఅఎవ.స్త్రశీఙఅఅ వెబ్‌సైట్‌ను సందర్శించి మండపం, విగ్రహం ఎత్తు, కమిటీ సభ్యుల వివరాలు, నిమజ్జన తేదీ తదితర సమగ్ర సమాచారాన్ని నమోదు చేయాలని సూచించారు. ఆన్‌లైన్ దరఖాస్తులో ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించాలని తెలిపారు.పట్టణాలు, గ్రామాలు అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాల మండప నిర్వాహకులు విధిగా ఆన్‌లైన్ అనుమతి పొందాలి.పర్యావరణ పరిరక్షణలో భాగంగా రసాయన విగ్రహాలకు బదులుగా మట్టి వినాయక విగ్రహాల ప్రతిష్ఠాపనకు ప్రాధాన్యత ఇవ్వాలి.ఉత్సవాల నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలను తూచా తప్పకుండా పాటించి ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోవాలి.అత్యవసర పరిస్థితులు లేదా ఏదైనా సమస్య తలెత్తితే తక్షణ సహాయం కోసం డయల్ 112ను సంప్రదించాలి.



## అటవీ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

### రేంజ్ ఆఫీసర్ వంశీ

ప్రజా వాయిస్ కొత్త గూడ

అటవీ సంపదను, వన్యప్రాణులను సంరక్షించేందుకు విధి నిర్వహణలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అమరులైన అటవీ శాఖ సిబ్బంది త్యాగాలు చిరస్మరణీయమని కొత్తగూడ రేంజ్ ఆఫీసర్ వంశీ అన్నారు. అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా 11న కొత్తగూడ రేంజ్ అటవీ శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో కొత్తగూడ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం రేంజ్ కార్యాలయ ప్రాంగణంలో అటవీ అమరవీరుల జ్ఞాపకార్థం మౌనం పాటించి, వారి చిత్రపటాలకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రేంజ్ ఆఫీసర్ వంశీ మాట్లాడుతూ.. అటవీ సంపద పరిరక్షణ కోసం తమ ప్రాణాలను అర్పించిన అటవీ అమరవీరుల సేవలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. అడవుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణలో అటవీ శాఖ సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. అటవీ సంపదను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అడవుల పరిరక్షణకు ప్రజలు అటవీ శాఖకు సహకరించాలని రేంజ్ ఆఫీసర్ వంశీ కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ రేంజ్ అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## కరెంటు కోతలు అరికట్టాలి..

### AIKMS ఆధ్వర్యంలో ధర్నా,రాస్తారోకో..

ప్రజా వాయిస్, బయ్యారం..

బయ్యారం మండలంలో సాగు చేస్తున్న వరి, మొక్కజొన్న, పత్తి తదితర పంటలకు నిరంతరంగా విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో కొత్తపేటలోని విద్యుత్ ఏఈ కార్యాలయం ముందు ధర్నా, మరియు ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. అనంతరం విద్యుత్తు ఏ ఈ రఫీకి ఌ×ఖమీా ప్రతినిధి బృందం వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిలు కామ్రేడ్ జడ సత్యనారాయణ, కామ్రేడ్ నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,అనావృష్టితో కాలం ఉన్న స్థితిలో లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పంటలు పండిస్తున్న రైతులకు విద్యుత్ విద్యుత్ కోతల వల్ల తీవ్ర నష్టం జరుగుతుందని, కరెంటు సరఫరాలో నాణ్యత లేకపోవడం వల్ల మధ్య మధ్య అంతరాయం కలిగించడం వల్ల మోటర్లు కాలిపోయి వేలాది రూపాయలు రిపేరు కోసం వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు , ఇది రైతులపై అదనపు భారం పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే వరి సాగుకు ఎలినీనో ప్రభావంతో తీవ్రమైన నష్టం జరిగిన నేపథ్యంలో కరెంటు కోతల వల్ల మరింత రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని, దీనివల్ల పంట దిగుబడి రాక అప్పులు తెచ్చి వ్యవసాయం చేస్తున్న రైతులు అప్పులు చెల్లించలేక ఆత్మహత్యలు చేసుకునే ప్రమాదం ఉందని వారు అన్నారు. తక్షణమే అంతరాయం లేకుండా నాణ్యమైన కరెంటును సరఫరా చేయాలని, లేనియెడల రైతులందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కామ్రేడ్ మోకాళ్ళ మురళీకృష్ణ ఌ×ఖమీా మండల అధ్యక్ష, కార్యదర్శులు కామ్రేడ్ బానోత్ నరసింహ, తోకల వెంకన్న, నాయకులు పూనెం లింగన్న, మేకపోతుల నాగేశ్వరరావు, వీరబోయిన ఐలయ్య, గుండెబోయిన లింగమల్లు, మింగు భగవాన్, ధరావత్ మంగీలాల్, స్వర్ణపాక రాంబాబు, గంగారపు బిక్షం, భానోత్ హోలీ,తోటకూరి రామకృష్ణ, పూణెం రమేష్, నేతకాని రాకేష్, ఏపూరి వీరభద్రం,బానోత్ రాము, శోభన్ తదితరులు పాల్గొన్నారు...

## సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి సీతక్కచిత్రపటాలకుపాలభిషేకం

### సర్పంచ్ ల ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా పాలాభిషేకం కార్యక్రమం

ప్రజా వాయిస్ కొత్తగూడ

తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు సొంత నిధుల వినియోగంలో పూర్తి స్వేచ్ఛను కల్పిస్తూ ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయంపై కొత్తగూడ మండల సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీలకు వచ్చే ఆదాయాన్ని ఇకపై ట్రెజరీలో కాకుండా నేరుగా వాటి బ్యాంక్ ఖాతాల్లోనే జమ చేసుకునే సదుపాయాన్ని కల్పిస్తూ పంచాయతీరాజ్ చట్టం–2018 సవరణ బిల్లు'ను అసెంబ్లీలో ఆమోదించడం పట్ల హర్షధ్వానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సందర్భంగామహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో సర్పంచ్ ల ఫోరం అధ్యక్షురాలు మల్లెల భాగ్యమ్మ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క చిత్రపటాలకు మండల సర్పంచ్‌లు, కాంగ్రెస్ నాయకులు ఘనంగా పాలాభిషేకం చేశారు. గ్రామ పంచాయతీలకు ఆర్థిక సాధికారత ఈ సందర్భంగా సర్పంచ్ లు మాట్లాడుతూ, ఇప్పటివరకు గ్రామ పంచాయతీల ఆదాయం ట్రెజరీలో జమ కావడం వల్ల నిధులు డ్రా చేసుకోవడానికి సర్పంచ్‌లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. ఈ సమస్యను గుర్తించిన మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో, పంచాయతీల ఆదాయం నేరుగా గ్రామాల అభివృద్ధికి మాత్రమే ఉపయోగపడాలనే లక్ష్యంతో ఈ సవరణ తీసుకొచ్చారని తెలిపారు. ఇకపై నేరుగా బ్యాంక్ ఖాతాల్లో జమ గ్రామ పంచాయతీలకు వచ్చే ఆదాయాన్ని ఇకపై ట్రెజరీలతో సంబంధం లేకుండా నేరుగా పంచాయతీ బ్యాంక్ ఖాతాల్లోనే జమ చేస్తారు. గ్రామసభ తీర్మానంతో నిధుల వాడకం నిధుల వినియోగానికి ఇకపై సుదీర్ఘమైన ప్రభుత్వ ప్రక్రియలు లేకుండా, నేరుగా గ్రామసభ తీర్మానంతో అభివృద్ధి పనులకు వాడుకునే వెసులుబాటు కలిగింది. తక్షణ ప్రగతి బిల్లు ఆమోదంతో గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న పారిశుధ్య, మౌలిక వసతుల పనులు ఎలాంటి ఆలస్యం లేకుండా వేగవంతం కానున్నాయి. పల్లెల రూపురేఖలు మార్చడమే ధ్యేయంగా పనిచేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వానికి, పంచాయతీలకు పూర్తి అధికారాలు కల్పించిన సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి సీతక్క ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ వారి చిత్ర పటలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమం లో కొత్తగూడ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షురాలు మల్లెల భాగ్యమ్మ, ఈసం పుష్ప, పెనక సిరి వెన్నెల, వసంత, వట్టం శ్రీను బాబు,వజ్జ అక్షయ్ వర్మ ఈర్ప రనీత,ధనసరి ముత్తయ్య, వంక రామయ్య, గొంది సోని,ఈక సుమలత,బానోత్ దేవేందర్, మండల అధ్యక్షులు బానోత్ రూపుసింగ్, పూర్వ అధ్యక్షులు వజ్జ సారయ్య, రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ చల్ల నారాయణ రెడ్డి, అధికార ప్రతినిధి ఈర్ప రాజేశ్వర్,యూత్ అధ్యక్షులు చొప్పరి కుమార్, కాయితోజు ఉపేంద్ర చారి,చెన్నూరి మహేందర్, బోడ ఈర్య,నోముల ప్రశాంత్, వల్లెపు రంజిత్,గొంది రాజు సిరిగిరి సురేష్,నాలి బాలకృష్ణ, యాదగిరి కిరణ్, మూడు రమేష్,ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ప్లాన్..!

- రోడ్లు, విద్యుత్ వైర్లు, నిమజ్జన ప్రాంతాలను పరిశీలించిన ఉత్సవ కమిటీ, అధికారులు
- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు విజ్ఞప్తి
- సమస్యల పరిష్కారానికి అధికారుల కసరత్తు

ప్రజావాయిస్/వికారాబాద్:

వికారాబాద్ పట్టణంలో జరగనున్న వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని పట్టణ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు వివిధ శాఖల అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మాధవరెడ్డి, గౌరవ అధ్యక్షుడు చిగుళ్లపల్లి రమేష్ కుమార్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు శివరాజ్, అనిల్, వివేకానంద్ రెడ్డితో పాటు మున్సిపల్ కమిషనర్ విక్రమసింహారెడ్డి, పట్టణ సీఐ రఘుకుమార్, పోలీస్ సిబ్బంది, మున్సిపల్ డీఈ, ఆర్అండ్‌బీ శాఖ ఏఈ, విద్యుత్ శాఖ ఏఈ తదితర అధికారులు నిమజ్జన రూట్ మ్యాప్‌లోని ప్రాంతాలను పరిశీలించారు. నిమజ్జన ఊరేగింపు మార్గంలోని రోడ్ల పరిస్థితి, విద్యుత్ వైర్లు, ఇతర సమస్యలను పరిశీలించడంతో పాటు ఎబ్బనూరు చెరువు వద్ద నిమజ్జనం కోసం చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు, వినాయక విగ్రహాల ఊరేగింపులో పాల్గొనే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గుంతలమయంగా ఉన్న రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని, విద్యుత్ వైర్ల సమస్యలను పరిష్కరించాలని కమిటీ సభ్యులు అధికారులను కోరారు. నిమజ్జన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు ఉత్సవ కమిటీకి పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి



చేశారు. తెలంగాణ శాసనసభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్, వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్య నిమజ్జన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారని ఉత్సవ కమిటీ అధ్యక్షులు మాధవరెడ్డి తెలిపారు.

## మాపై అసత్య ప్రచారాలు చేస్తే చూస్తూ ఊరుకోం

- చంద్రుపట్ల సునీల్ రెడ్డి హెచ్చరిక
- మంథని మార్కెట్ నిర్మాణాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి
- మా కుటుంబానికి ప్రజల కోసం సొంత భూములే ఇచ్చిన చరిత్ర ఉంది

ప్రజా వాయిస్ మంథని



తమపై, తమ కుటుంబంపై రాజకీయ స్వార్థంతో అసత్య ప్రచారాలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని, అటువంటి దిగజారుడు రాజకీయాలు చేసేవారికి మంథని ప్రజలే కర్రకాల్చి వాత పెడతారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి తీవ్రస్థాయిలో హెచ్చరించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ?మంథని అభివృద్ధి కాంక్షించే పార్టీలలో బీజేపీ మొదటి స్థానంలో ఉంటుందని, కేంద్రం ఇచ్చే కోట్లాది రూపాయల నిధులతో జరుగుతున్న పనులకు ఎల్లప్పుడూ మద్దతుగా నిలుస్తామని చెప్పారు. కానీ, మంథని మున్సిపల్ మార్కెట్ భవన నిర్మాణ జాప్యానికి తమ కుటుంబమే కారణమంటూ కొందరు విషప్రచారం చేయడానికి యత్నిస్తున్నారని మండిపడ్డారు. చంద్రుపట్ల రాంరెడ్డి హయాంలోనే మంథని మార్కెట్‌కు పునాదులు పడ్డాయి. అనాలోచితంగా తొందరపడి కట్టకుండా, భవిష్యత్తు అవసరాలకు తగ్గట్టు అన్ని సౌకర్యాలతో నిర్మాణం చేపట్టాలని మున్సిపల్ సిబ్బందికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి నిరంతరం సూచనలు చేస్తూనే ఉన్నాం. ప్రజల కోసం మా సొంత భూములే ఇచ్చిన ఘనమైన చరిత్ర మా కుటుంబానిది. గత 15 ఏళ్లుగా నిరంతరం ప్రజాసేవలోనే ఉంటున్నాం అని స్పష్టం చేశారు. మంథని మార్కెట్‌ను వెంటనే పూర్తి చేసి రైతులకు, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీజేపీ మంథని పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్, మాజీ అధ్యక్షుడు బూడిద తిరుపతి, నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్?చార్జ్ వొజ్జల మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శులు సామల అశోక్, ఎడ్ల సాగర్, నాయకులు బొల్లంపల్లి లక్ష్మణ్, ఆయింటి మల్లేష్, పార్వతి విష్ణు, గుడ్ల గురవేష్, ఎల్లవేణి సమ్మయ్య, చందు సాయి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పశువులే రైతుకు నిజమైన దైవం అని చాటే గొప్ప పండుగ

### గ్రామాల్లో కనుల పండుగగా పొలాల అమావాస్య
### డప్పు చప్పుళ్ల మధ్య ఎడ్ల ఊరేగింపు
### దేశీయ జాతులను కాపాడాలని రైతుల డిమాండ్

ప్రజా వాయిస్,కౌటాల:

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా పొలాల అమావాస్య వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా జరిగాయి. వ్యవసాయానికి వెన్నెముకగా నిలిచే ఎడ్లకు రైతులు కృతజ్ఞతలు చెప్పుకునే ఈ పండుగను జిల్లాలోని సరిహద్దు మండలాల్లో అత్యంత ఘనంగా జరుపుకున్నారు.

శ్రావణ మాసంలో వచ్చే చివరి అమావాస్యను రైతులు పొలాల అమావాస్యగా జరుపుకోవడం ఆనవాయితీ. మహారాష్ట్ర సంస్కృతి ప్రభావం ఎక్కువగా ఉన్న కాగజ్ నగర్, సిర్పూర్, వాంకిడి, కెరమెరి, తిర్యాణి,బెజ్జూర్, కౌటాల, చింతలమానపల్లి, లింగాపూర్ మండలాల్లో ఈ పండుగకు ప్రత్యేక విశిష్టత ఉంది.

**తెల్లవారుజాము నుండే హడావిడి**

గురువారం ఉదయం నుండే రైతులు తమ ఎడ్లను సమీపంలోని వాగులు, చెరువుల వద్దకు తీసుకెళ్లి శుభ్రంగా కడిగారు. అనంతరం ఎడ్ల కొమ్ములకు రంగురంగుల రంగులు వేసి, ఇత్తడి తొడుగులు తొడిగి, మెడలో గజ్జల పట్టీలు, మువ్వల దండలు, పూసల దండలు వేసి, వీపుపై కొత్త జూల్ కప్పి అందంగా అలంకరించారు. మహిళలు ఎడ్లకు పసుపు కుంకుమలు పెట్టి, హారతి ఇచ్చి, పొంగలి, బెల్లం, గారెలు తినిపించి పూజలు చేశారు.

**ఊరంతా ఊరేగింపు – ఆకట్టుకున్న ఎడ్ల పరుగులు**

మధ్యాహ్నం తర్వాత ప్రతి గ్రామంలో ఎడ్ల ఊరేగింపు



నిర్వహించారు. డప్పు వాయిద్యాలు, డోలు, తాషా చప్పుళ్ల నడుమ రైతులు తమ అలంకరించిన ఎడ్లను వీధుల్లో ఊరేగించారు. చిన్నా పెద్దా అందరూ ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ పండుగ రోజున రైతులు ఎలాంటి వ్యవసాయ పనులు చేయరు. ఎడ్లకు, పొలాలకు పూర్తి విశ్రాంతి ఇచ్చి ప్రకృతికి, పశువులకు కృతజ్ఞతలు తెలుపుతారు.

### దేశీయ జాతులను కాపాడాలి



ఎడ్లు మా కుటుంబ సభ్యుల్లాంటివి ఒకప్పుడు ప్రతి ఇంట్లో 4–5 జతల ఎడ్లు ఉండేవి. ఇప్పుడు ట్రాక్టర్లు రావడంతో ఎడ్ల సంఖ్య తగ్గిపోయింది. అయినా మా సంప్రదాయాన్ని మరిచిపోకుండా ఈ పండుగ జరుపుకుంటున్నాం. ప్రభుత్వం దేశీయ ఎడ్ల జాతులను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.ం

**- చారి రమేష్,బోధంపల్లి గ్రామ రైతు**

## అనాధ వృద్ధ దంపతులకు అండగా ప్రభుత్వ సహాయం

**సామాజిక కార్యకర్త తుడుం శ్రీనివాస్ చొరవతో స్పందించిన ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు**

**ప్రజావాయిస్, కీసర :** మేడ్చల్ జిల్లా కీసర మండలం అంకిరెడ్డిపల్లి గ్రామంలో నిలువ నీడ లేక.. కనీస గుర్తింపు పత్రాలు కూడా లేక.. రోడ్డు పక్కన కంబళి కప్పుకొని దయనీయ స్థితిలో జీవిస్తున్న అనాధ వృద్ధ దంపతులకు ప్రభుత్వ సహాయం అందేలా కీసర మండల సామాజిక సేవా కార్యకర్త తుడుం శ్రీనివాస్ చొరవ తీసుకున్నారు. అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన 85 ఏళ్ల ఏ. స్వామి అంధుడు కాగా, ఆయన భార్య శివమ్మతో కలిసి ఇల్లు లేక రోడ్డు పక్కన జీవిస్తున్నారు. ఈ దంపతులకు ఆధార్, ఓటర్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంకు ఖాతా వంటి కనీస పత్రాలు కూడా లేకపోవడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరంగా ఉన్నారు. వారి దుస్థితిని తెలుసుకున్న సామాజిక కార్యకర్త తుడుం శ్రీనివాస్ వెంటనే స్పందించి వృద్ధ దంపతులకు దుస్తులు, వస్త్రాలు, ఆహారం, నిత్యావసర సరుకులను అందించారు. గత పదేళ్లుగా అంకిరెడ్డిపల్లి గ్రామస్థులు కూడా తమ వంతు సహాయాన్ని అందిస్తూ ఈ వృద్ధ దంపతులకు అండగా నిలుస్తున్నారని శ్రీనివాస్ తెలిపారు. వృద్ధ దంపతుల పరిస్థితిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావుకు ఫోన్ ద్వారా వివరించగా, ఆయన వెంటనే స్పందించారని తుడుం శ్రీనివాస్ తెలిపారు. ఐదు రోజుల్లో ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంకు ఖాతా ఏర్పాటు చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ నెల 15వ తేదీలోపు దివ్యాంగుల పింఛన్ల ప్రక్రియకు సంబంధించిన గడువు ఉన్నందున, ఆలోగా ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా ఏర్పాటు చేయించేలా చర్యలు తీసుకుంటామని వి. హనుమంతరావు హామీ ఇచ్చినట్లు శ్రీనివాస్ తెలిపారు. అనాథ వృద్ధ దంపతుల దుస్థితిపై వెంటనే స్పందించి వారికి ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్న వి. హనుమంతరావుకు, అలాగే పదేళ్ళుగా మానవత్వంతో అండగా నిలుస్తున్న అంకిరెడ్డిపల్లి గ్రామస్థులకు కీసర మండల ప్రజల తరఫున సామాజిక కార్యకర్త తుడుం శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# సెప్టెంబర్ 16 న తొర్రూర్ లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

**సిపిఐ సీనియర్ నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు**



**తొర్రూర్ ప్రజా వాయిస్**
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తొర్రూర్ మండల కౌన్సిల్ సమావేశం మరియు గ్రామ శాఖ కార్య దర్శుల సమావేశం స్థానిక విశ్రాంతి భవనంలో గణపురం లక్ష్మణ్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ సీనియర్ నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు మాట్లాడుతూ తొర్రూర్ పట్టణాలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 78వ వార్షికోత్సవాలను సెప్టెంబర్ 11 నుండి 17 వరకు ఘనంగా నిర్వహించాలని అమరవీరుల స్థూపాల వద్ద నివాళులు అర్పించాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా సెప్టెంబర్ 16 న తొర్రూర్ మండలంలోని అమ్మపురం, కంటయపాలెం వెంకటాపురం, హరిపిరాల, తొర్రూర్ లలో 25 నుంచి 30 మోటార్ సైకిల్ తోని ర్యాలీగా నిర్వహించి సమరయోధుల స్తూపంల కు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరుగుతుంది ఈ సందర్భంగా నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వేలాది మందిని బలి ఇచ్చి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పోరాటం సల్పిందన్నారు నైజాం సర్కార్ కు వ్యతిరేకంగా ఈ ప్రాంతంలో నైజాం కు వ్యతిరేకంగా పోరాడి సాయుధ పోరాటంలో ఉద్యమం నిర్వహించిందన్నారు నాడు తెలంగాణ సాయుధ పోరాటం మలిదశ తెలంగాణ ఉద్యమంలో పోరాడి తెలంగాణ రావడంలో సిపిఐ కీలకపాత్ర పోషించిందన్నారు తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు జిల్లాలో వార్షికోత్సవాలను సిపిఐ శ్రేణులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఓమా బిక్షపతి, సిపిఐ తొర్రూరు మండల కార్యదర్శి బందు మహేందర్, సహాయ కార్యదర్శి పేర బోయిన కిరణ్ కుమార్, పట్టణ కార్యదర్శి ముద్రబోయిన వెంకన్న, గ్రామ శాఖ కార్యదర్శిలు బూరుగు యాదగిరి,మందపురి శ్యాము,బొల్లు శీను, పేర బోయిన క్రాంతి కుమార్, గూడెల్లి ఎల్లయ్య, మంగళపల్లి చంద్రయ్య, యాకయ్య, వలసాని రమేష్ తదితరులు పాల్గొన్నారు

# బెల్లంపల్లిలో వినాయక ఉత్సవాలపై పోలీసుల నిఘా

**ఆన్‌లైన్ నమోదు తప్పనిసరి!**

**ప్రజా వాయిస్ /బెల్లంపల్లి**
బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో ఈ నెల 14వ తేదీ సోమవారం గణేశ్ చవితి పండుగను పురస్కరించుకుని మండపాలు ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలను ప్రతిష్టించాలనుకునే నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ శాఖకు సమాచారం అందించాలని వన్ టౌన్ సీఐ కే. శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.
?విగ్రహాల ఏర్పాటుకు సంబంధించిన పూర్తి వివరాలను ఆన్‌లైన్‌లో మాత్రమే నమోదు చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఇందుకోసం https://policeportal.tspolice.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించి దరఖాస్తుదారుని వివరాలు, విగ్రహం ఏర్పాటు చేసే ప్రదేశం, ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది, విగ్రహం మరియు మండపం ఎత్తు, కమిటీ సభ్యుల పేర్లు, ఫోన్ నంబర్లు, ప్రతిష్టించే తేదీ, నిమజ్జనం చేసే తేదీ, సమయం, ప్రదేశం, నిమజ్జనానికి వెళ్లే వాహనాల వివరాలను నమోదు చేయాలని సూచించారు. అలాగే మండప నిర్వాహకులు, వాలంటీర్ల పూర్తి చిరునామా వివరాలు కూడా పొందుపరచాలన్నారు. మండపాల నిర్వాహకులు ఎట్టి పరిస్థితుల్లోనూ వెబ్‌సైట్‌లో ముందస్తుగా వివరాలు నమోదు చేసుకోవాలి. ఆన్‌లైన్ నమోదులో సాంకేతిక సమస్యలు తలెత్తితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలి. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని కాలుష్యకారక విగ్రహాలకు బదులుగా మట్టి వినాయకుల ప్రతిష్టాపనకు కమిటీలు ప్రాధాన్యత ఇవ్వాలి. పండుగ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ యంత్రాంగం 24 గంటలు అప్రమత్తంగా ఉంటుంది. అత్యవసర సమయాల్లో ప్రజలు వెంటనే డయల్ 100 లేదా 112 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించవచ్చు. ఉత్సవాలు నిర్వహించే ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖ నిబంధనలకు లోబడి, ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని సీఐ హెచ్చరించారు.


బెల్లంపల్లి వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్, కే. శ్రీనివాసరావు

# గౌడుల గళం వినండి..సమస్యలు పరిష్కరించండి!

**నూతన ఎక్సైజ్ సీఐ సుస్మిత'ను కలిసిన గౌడ సంఘాల నేతలు.**

**గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి.**

**కులవృత్తి పరిరక్షణకు అధికారుల సహకారం అవసరం**

**ప్రజా వాయిస్; ములుగు జిల్లా:**
ములుగు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌కు నూతనంగా బదిలీపై వచ్చిన సీఐ సుస్మితను ములుగు గీత పారిశ్రామిక సహకార సంఘం, గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ ఆధ్వర్యంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గౌడ సంఘాల నాయకులు గీత కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను సీఐ సుస్మిత దృష్టికి తీసుకెళ్లారు. గౌడుల సంప్రదాయ కులవృత్తి పరిరక్షణ, గీత కార్మికుల సమస్యలు, వారికి ఎదురవుతున్న ఇబ్బందులపై చర్చించారు. ములుగు గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు పైడిమల్ల శివశంకర్ గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికుల సమస్యలను అధికారులు ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. కులవృత్తిపై ఆధారపడి జీవిస్తున్న గీత కార్మికులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు.

**గౌడుల హక్కుల కోసం నిరంతరం పోరాటం - ముంజల బిక్షపతి గౌడ్:**

గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ గౌడుల హక్కులు, కులవృత్తి పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతామని తెలిపారు. గౌడుల సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.
అధికారుల సహకారం అవసరం –పైడిమల్ల భాస్కర్ గౌడ్.

గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడిమల్ల భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ గౌడుల సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం సహకరించాలని కోరారు. గీత కార్మికుల ఇబ్బందులను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



ఈ కార్యక్రమంలో ములుగు గీత పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షుడు కునూరు రాజేందర్ గౌడ్, డైరెక్టర్లు బుర్ర జనార్ధన్ గౌడ్, పైడిమల్ల రాముడు గౌడ్, గంగాధర్ గౌడ్, మొగిలి గౌడ్, కోల సదానందం గౌడ్, పైడిమల్ల రాకేష్ గౌడ్, పైడిమల్ల రఘువీర్ గౌడ్, కూనూరు సాగర్ గౌడ్, గడ్డమీది భాస్కర్ గౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి నాయకులు గుండెబోయిన శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను దొంగిలించడానికి యత్నిస్తున్న బిజెపి

**సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**

**సిపిఐ ఆధ్వర్యంలో సాయుధ పోరాట వారోత్సవాల ర్యాలీ, సభ**

**ప్రజా వాయిస్ హన్మకొండ జిల్లా ప్రతినిధి**
తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను దొంగిలించడానికి బిజెపి ప్రయత్నిస్తున్నదని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు విమర్శించారు. రజాకార్లు, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన చారిత్రాత్మక తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాన్ని శుక్రవారం హనుమకొండలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ ఆధ్వర్యంలో హనుమకొండ పట్టణంలో బాలసముద్రం నుండి ఏకశిలా పార్కు వరకు ర్యాలీ నిర్వహించారు. బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ, ఏకశిలా పార్కు వద్ద గల, తెలంగాణ సాయుధ పోరాట అమరుడు థానునాయక్ విగ్రహం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా సీపీఐ శ్రేణులు, కార్మికులు, రైతులు, ప్రజా సంఘాల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని, సాయుధ పోరాట వీరులకు జోహార్లు అర్పిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీపీఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటం భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం సాగిన అసలైన చారిత్రాత్మక పోరాటమని కొనియాడారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుల నేతృత్వంలో ప్రజలు సాహసోపేతమైన పోరాటం చేశారని, ఆనాటి పోరాట స్ఫూర్తిని నేటి తరాలు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. నాటి సాయుధ రైతాంగ పోరాటంలో నాలుగున్నర వేల కమ్యూనిస్టు అమరుల త్యాగాలతో ఎర్ర బారిన నేల తెలంగాణ అని అన్నారు. నిజాం నిరంకుశ పాలనను కూలదోసింది కమ్యునిస్టులేనని,పటేల్ సైన్యం కాదని . తెలంగాణ సాయుధ పోరాట ఫలితంగానే నిజాం నిరంకుశ పాలన రద్దయ్యిందని,పటేల్ సైనిక చర్య వల్ల కాదని. ఆ పోరాటంలో 10 లక్షల ఎకరాల భూమి పేదలకు పంచి, 3 వేయి గ్రామాలను విముక్తి చేసింది కమ్యూనిస్టులేనని చెప్పారు. ఆనాడు పటేల్ చీకటి ఒప్పంద ఫలితమే నిజాం రాజుకు గవర్నర్ పదవి దక్కిందని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట అమర వీరులను స్మరించుకుందామని, వారి ఆశయ సాధనకు ప్రతిజ్ఞ చేద్దామని పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని, అమరుల జీవిత చరిత్రలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాఠ్యాంశాలుగా చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్,సిరబోయిన కరుణాకర్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, బత్తిని సదానందం, మునిగాల బిక్షపతి, ఏదునూరి వెంకట్రాజం,నేదునూరి రాజమౌళి,ఎన్. అశోక్ స్టాలిన్, యేషబోయిన శ్రీనివాస్, కండె నర్సయ్య, నిమ్మల మనోహర్, గుంటి రాజేందర్, అల్వాల రాజు, నోముల కిషోర్, రాంగోపాల చారి తదితరులు పాల్గొన్నారు.






# రెడ్డి సామాజిక వర్గంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోవాలి

**ప్రజా వాయిస్ జైపూర్:**
రెడ్డి సామాజిక వర్గాన్ని కించపరిచేలా, అవమానకరంగా తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలపై జైపూర్ మండల రెడ్డి సంఘం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ వ్యాఖ్యలు సామాజిక వర్గాల మధ్య అనవసరమైన ఉద్రిక్తతలకు దారితీసే అవకాశం ఉన్నందున, బాధ్యతాయుతమైన ప్రజా ప్రతినిధిగా వ్యవహరించాల్సిన వ్యక్తి ఇటువంటి వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జైపూర్ మండల రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ప్రతినిధులు జైపూర్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఎస్‌హెచ్‌ఓ కి లిఖితపూర్వకంగా ఫిర్యాదు దరఖాస్తు అందజేశారు. అనుచిత వ్యాఖ్యలపై చట్టపరంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. అలాగే, సమాజాల మధ్య సోదరభావం, శాంతి,సామరస్యాన్ని కాపాడే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మాట్లాడాలని రెడ్డి అసోసియేషన్ నాయకులు ముని ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.



# ఆల్ఫోర్స్‌లో ఘనంగా వినాయక చవితి వేడుకలు

**- పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన**

**- భక్తి, సంస్కృతిని చాటిన సాంస్కృతిక కార్యక్రమాలు**

**ప్రజా వాయిస్, సుల్తానాబాద్ :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని సుల్తానాబాద్‌లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని భక్తిగీతాలు, నృత్యాలు, ప్రసంగాలతో పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పండుగల నిర్వహణతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా మట్టి వినాయక విగ్రహాలను వినియోగించడం ద్వారా పర్యావరణానికి మేలు జరుగుతుందని, పర్యావరణహితంగా పండుగను జరుపుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని విద్యార్థులకు వివరించారు. పండుగల విశిష్టతను కేవలం పుస్తకాలకే పరిమితం చేయకుండా విద్యార్థుల చేత ప్రత్యక్షంగా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఆధ్యాత్మిక, సాంస్కృతిక విలువలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతతో పాటు సంప్రదాయాలు, సంస్కృతిపై ఆసక్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన భక్తిగీతాలు, ప్రసంగాలు, పాటలకు అనుగుణంగా చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. వినాయక చవితి ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాధాన్యతను వివరిస్తూ విద్యార్థులు చేసిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు యూనిఫాంలు, షూస్ పంపిణీ

**- 14వ వార్డులో కౌన్సిలర్ వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమం**



సుల్తానాబాద్: పట్టణంలోని 14వ వార్డులో విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పాఠశాల విద్యార్థులకు యూనిఫాంలు, షూస్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. 14వ వార్డు కౌన్సిలర్ వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ పాఠశాలలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు పాఠశాల యూనిఫాంలు, షూస్ అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ విద్యార్థులకు సామగ్రిని అందజేసి, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి అండగా నిలవడం అభినందనీయమని అన్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. కౌన్సిలర్లు విద్యార్థులతో కలిసి భోజనం చేయడంతో పాఠశాలలో ఆహ్లాదకర వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ ఈర్ల స్వరూప శేఖర్, 2వ వార్డు కౌన్సిలర్ గాజుల రాజమల్లు, 7వ వార్డు కౌన్సిలర్ వరప్రదీప్, 9వ వార్డు కౌన్సిలర్ తొర్రికొండ ప్రభాకర్, 11వ వార్డు కౌన్సిలర్ కలువల శంకరమ్మ, 15వ వార్డు కౌన్సిలర్ మంజుల రవీందర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ,జిల్లా అధ్యక్షులుగా జాయ మల్లేష్

**శక్తి వంచన లేకుండా జిల్లాలో సేవాదళ్ బలోపేతం చేస్తాను.**

**తన నియమకానికి కృషిచేసిన రాష్ట్ర నాయకులకు జిల్లా అధ్యక్షులు జిల్లా నాయకులకు కృతజ్ఞతలు**

**సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జాయ మల్లేష్ కురుమ**

ప్రజా వాయిస్/జనగామ జిల్లా బ్యూరో

టి పి సి సి రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ చేతుల మీదుగా,జనగామ జిల్లా సేవాదళ్ ఇంచార్జి మంకాల దాస్ ఆధ్వర్యంలో,జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులుగా తన నియామక పత్రాన్ని, హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో శుక్రవారం నియామక పత్రం అందుకున్న జాయ మల్లేశ్,తనమీద నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జనగామ జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చినందుకు రాష్ట్ర అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలుపుతూ శక్తి వంచన లేకుండా జిల్లాలో సేవాదళ్ బలోపేతం కోసం నిరంతరం శ్రమిస్తానని,తన నియామకానికి కృషి చేసిన డిసిసి జనగామ జిల్లా అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణ నాయక్ కి మరియు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి,పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,జనగామ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి,యాదగిరిగుట్ట బోర్డు మెంబెర్ లక్ష్మీనారాయణ నాయక్,టి పి సి సి రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి సుంకరి శ్రీనివాస్ రెడ్డి,సేవాదళ్ జిల్లా మాజి అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ డిపార్ట్మెంట్ జనగామ జిల్లా చైర్మన్ వేముల మల్లేశ్ మహారాజ్,సేవాదళ్ జిల్లా నాయకులు బిర్రు సత్యనారాయణ కు కృతజ్ఞతలు,ధన్యవాదములు తెలిపారు




## వ్యవసాయ శాఖ మంత్రిని కలిసిన పిఎసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి

**ప్రజా వాయిస్/ఆత్మకూరు (ఎం):**

ఆత్మకూర్ పిఎసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి శుక్రవారం హైదరాబాదులోని మినిస్టర్ కోటర్స్ లో ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య సమక్షంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మర్యాద పూర్వకంగా కలిశారు. రైతులకు సంబంధించిన విషయాలను మంత్రి దృష్టికి తీసుకుపోయినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దయ్య గౌడ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, ఆత్మకూరు పట్టణ ఎన్ ఎస్ యు ఐ నాయకులు పైల మహేష్ పాల్గొన్నారు.

## ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి చర్యలు

ప్రజా వాయిస్




**ఆసిఫాబాద్**

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఖాళీ పోస్టుల భర్తీకి వాక్-ఇన్ ఇంటర్వ్యూలు శుక్రవారం నిర్వహించారు. ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సీనియర్ రెసిడెంట్ల పోస్టులను ఒక సంవత్సరం కాలపరిమితికి ఒప్పంద ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్, (రెవెన్యూ) ఎం.డేవిడ్ సంయుక్తంగా తెలిపారు.విద్యార్థులకు నాణ్యమైన వైద్య విద్య, శిక్షణ అందించడంతో పాటు అనుబంధ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన బోధనా సిబ్బందిని సమకూర్చడం ఈ చర్యల లక్ష్యం. వైద్య విద్యా ప్రమాణాలు మెరుగుపరచడంతో పాటు రోగులకు సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నారు.

# వ్యవసాయానికి విద్యుత్ సరిపడా ఇవ్వాలి

**రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదు**

**బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సుర్వి యాదయ్య గౌడ్**

ప్రజావాయిస్/సంస్థాన్ నారాయణపురం

వ్యవసాయ బావులకు సరిపడా, నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులు, వ్యవసాయ కూలీలు మహాధర్నా నిర్వహించారు. రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు,మాజీ సర్పంచుల సంఘం రాష్ట్ర జె ఏ సి అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ కరెంట్ ఏఈ కి వినతిపత్రం అందజేసి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. గత బి ఆర్ ఎస్



ప్రభుత్వ హయాంలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందించగా, ప్రస్తుత ప్రభుత్వం కనీసం 8 గంటలు కూడా సక్రమంగా విద్యుత్ సరఫరా చేయలేకపోతోందని మండిపడ్డారు.తరచూ విద్యుత్ కోతలు, లో-వోల్టేజ్ హెచ్చుతగ్గుల కారణంగా వ్యవసాయ బావుల వద్ద మోటార్లు, పంపులు కాలిపోతూ రైతులు తీవ్రంగా ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంటల సాగు సమయంలో కరెంట్ కోతల వల్ల పైర్లు ఎండిపోయే పరిస్థితి దాపురించిందన్నారు.అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, లో-వోల్టేజ్ సమస్యలు ఉన్న ప్రాంతాల్లో కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయడంతో పాటు విద్యుత్ లైన్లను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగే వరకు బి ఆర్ ఎస్ పార్టీ ప్రజాక్షేత్రంలో పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తెలంగాణ బిక్షం, చిలువేరు బిక్షపతి, బొడ్డుపెల్లి గాలయ్య, జక్కిడి యాదిరెడ్డి, ఉప్పల ఆంజనేయులు, పాలకూర్ల సతీష్ గౌడ్, డాక్టర్ ఎర్రోళ్ల లింగస్వామి, రాసాల వెంకటేశం, చిలువేరు శంకర్, ఎడ్ల సత్తయ్య యాదవ్, ఎర్రోళ్ల వెంకటేష్, చిలువేరు వెంకటేశం, బొమ్మగోని రమేష్ గౌడ్, పవన్ కళ్యాణ్, నేనావత్ జగ్గు, మారగోని వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో విద్యార్థుల భద్రత ఏదీ..?

**కస్తూర్బా, సర్వేల్, గిరిజన గురుకుల పాఠశాలలను కలెక్టర్ వెంటనే సందర్శించాలి**

**హాస్టళ్లలోనే బస చేసి సమస్యలు తెలుసుకోవాలి**

**బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు వీరమళ్ళ కార్తీక్ గౌడ్ డిమాండ్**

ప్రజావాయిస్/సంస్థాన్ నారాయణపురం

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లో ఇటీవల వరుసగా చోటుచేసుకుంటున్న ఘటనలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు వీరమళ్ళ కార్తీక్ గౌడ్ డిమాండ్ చేశారు. కస్తూర్బా పాఠశాల నుంచి ఇద్దరు బాలికలు బయటకు వెళ్లడం, సర్వేల్ గురుకులంలో ఇద్దరు బాలురు గోడ దూకి తిరుపతికి పారిపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. విద్యార్థుల భద్రత, ఆరోగ్యం విషయంలో అధికారులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.గిరిజన గురుకులంలో



సుమారు 15 మంది విద్యార్థులు జ్వరంతో బాధపడుతున్నారని తెలిసి కార్తీక్ గౌడ్ గురుకులాన్ని స్వయంగా సందర్శించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్ మరియు పాఠశాల సిబ్బందితో మాట్లాడారు. జ్వరం వచ్చిన విద్యార్థులను మిగతా వారి నుంచి వేరు చేసి కనీసం మూడు రోజుల పాటు ఐసోలేషన్‌లో ఉంచాలని సూచించారు. అనంతరం వంటశాలను పరిశీలించి, పరిశుభ్రతపై పలు సూచనలు చేశారు.ప్రస్తుతం గిరిజన గురుకులం అద్దె భవనంలో కొనసాగుతుండటం వల్ల ఐసోలేషన్‌కు ఇబ్బందిగా మారి వ్యాధులు త్వరగా వ్యాపిస్తున్నాయని తెలిపారు. ఇప్పటికే



ఐదు ఎకరాల స్థలం కేటాయించినందున, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని గిరిజన గురుకులానికి సొంత పక్కా భవన నిర్మాణం పూర్తి చేయించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే, జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టి ప్రతి గురుకులాన్ని పరిశీలించాలని, వీలైతే ఒకటి రెండు రోజులు హాస్టళ్లలోనే బస చేస్తూ విద్యార్థుల భోజనం, వసతి, విద్య, భద్రతలను క్షేత్రస్థాయిలో తెలుసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం నాయకులు కట్కూరి శ్రీకాంత్, కొత్త రాజు, చెర్క యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి ఉత్సవాలకు పోలీస్ శాఖ అనుమతి తప్పనిసరి

**గణేష్ మండపాల్లో డీజే సౌండ్ సిస్టమ్‌కు అనుమతి లేదు..**

**నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు**

**మండపాల వద్ద గొడవలకు సంబంధిత కమిటీ సభ్యులే బాధ్యులు**

**హుజూర్‌నగర్ ఎస్ఐ చలికంటి నరేష్**

హుజూర్‌నగర్: వినాయక చవితి పండుగ సందర్భంగా గణేష్ మండపాలు ఏర్పాటు చేసి ఉత్సవాలు నిర్వహించే నిర్వాహకులు ముందుగా పోలీస్ శాఖ నుంచి తప్పనిసరిగా అనుమతి పొందాలని హుజూర్‌నగర్ ఎస్ఐ చలికంటి నరేష్ సూచించారు.ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా నిర్వాహకులు పోలీసుల సూచనలు, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.గణేష్ మండపాల వద్ద డీజే సౌండ్ సిస్టమ్‌కు ఎటువంటి అనుమతి లేదని, నిబంధనలకు విరుద్ధంగా డీజేలు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మండపాల వద్ద ఎలాంటి గొడవలు, ఘర్షణలు చోటుచేసుకున్నా సంబంధిత గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఎస్ఐ స్పష్టం చేశారు. గొడవలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.పీర్లకొట్టం వెనుక నిమ్మతోట వీధిలో ఉత్సవాల నిర్వహణకు సంబంధించి ఏర్పడిన వివాదంలో ఇరువర్గాలకు చెందిన 13మందిని



బైండోవర్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు నిర్వాహకులు, యువత పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. నిబంధనలు ఉల్లంఘించి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

# బ్రాండ్ పేరుతో బోగస్ దందా.!

**చిలుకూరు శివారులో నకిలీ డీజిల్ ఎగ్జాస్ట్ ఫ్లూయిడ్ విక్రయం**

**టాటా మోటార్స్, గల్ఫ్ ఆయిల్ లోగోలతో మోసం.. 360 లీటర్లు స్వాధీనం**

**స్టాల్ ఏర్పాటు చేసి సేల్స్‌మెన్‌తో విక్రయాలు.. కేసు నమోదు చేసిన పోలీసులు**

**ప్రజా వాయిస్,చిలుకూరు:**

ప్రముఖ కంపెనీల పేర్లు, లోగోలను అడ్డుపెట్టుకుని నకిలీ డీజిల్ ఎగ్జాస్ట్ ఫ్లూయిడ్‌ను అసలు ఉత్పత్తులుగా విక్రయిస్తున్న దందా చిలుకూరు మండలంలో వెలుగుచూసింది. చిలుకూరు గ్రామ శివారులోని మురుగన్ వెబ్రిడ్జి వద్ద ఎన్‌హెచ్-167 రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన స్టాల్‌పై పోలీసులు దాడి చేసి 360 లీటర్ల నకిలీ డీజిల్ ఎగ్జాస్ట్ ఫ్లూయిడ్‌ను స్వాధీనం చేసుకున్నారు.టాటా మోటార్స్ లిమిటెడ్, గల్ఫ్ ఆయిల్ లూబ్రికెంట్స్ లిమిటెడ్ కంపెనీల పేర్లు, లోగోలను అక్రమంగా ఉపయోగిస్తూ వినియోగదారులను మోసం చేస్తున్నారంటూ ఈఐపీఆర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సీనియర్ ఆపరేషన్స్ మేనేజర్ గరికిముక్కు విజయ్‌కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు సంబంధిత స్థలంలో తనిఖీలు నిర్వహించి నకిలీ ఉత్పత్తులను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు చిలుకూరు ఎస్ఐపీ బి.మోహన్‌బాబు తెలిపారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.





## ఓటర్ల వివరాలు సరిచూసుకోవాలి

**- అవగాహనా కలిపించిన ఆర్డీఓ, తహసీల్దార్**

**ప్రజా వాయిస్, కోరుట్ల:**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా శుక్రవారం యాఖీన్‌పూర్‌లో స్థానిక 6వవార్డు కౌన్సిలర్ మేడిపల్లి శిరీష శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్‌డీఓ, తహశీల్దార్ పాల్గొని మాట్లాడారు. ప్రతి ఓటరు తమ పేరు, వయస్సు, చిరునామా, గుర్తింపు కార్డు వివరాలను సరిచూసుకోవాలని సూచించారు. ఒకే వ్యక్తి పేరు రెండు చోట్ల ఉండటం, మరణించిన వారి పేర్లు రావడం, మార్పులు చేర్పులు ఉన్నట్లయితే బిఎల్ఓ దృష్టికి తెచ్చి అవసరమైన ధ్రువీకరణ పత్రాలతో సవరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ మేడిపల్లి శిరీష శేఖర్ రెడ్డి, స్థానిక అధికారులు, బిఎల్ఓలు, ఓటర్లు పాల్గొన్నారు.

## పోతారంలో జిల్లా పంచాయతీ అధికారి ఆకస్మిక తనిఖీ

**ఫామ్ పండ్' పనుల పరిశీలన.. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం**

**ప్రజా వాయిస్, కథలాపూర్:**

మండల పరిధిలోని పోతారం గ్రామంలో శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో 'విబి-జి రామ్ జి' కార్యక్రమం కింద చేపడుతున్న ఫామ్ పండ్ (వ్యవసాయ కుంటల) నిర్మాణ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం సిరికొండ గ్రామంలోని ఉర్దూ మీడియం పాఠశాల ప్రాంగణంలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన 'పోషణ్



అభియాన్' కార్యక్రమంలో డీపీఓ పాల్గొని మాట్లాడారు. అనంతరం కథలాపూర్ లోని కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) సందర్శించి, మధ్యాహ్న భోజన నాణ్యతను తనిఖీ చేశారు. నాణ్యమైన ఆహారాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించి, విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమాల్లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ), ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.





# కూడలి నుంచి..'డాక్టర్' దాకా.!

**నీట్-2026లో ప్రతిభ.. ఖమ్మం మమత మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సాధించిన ఇసరం వర్షిత**

**నిరుపేద ఎస్సీ కుటుంబం నుంచి వైద్య విద్యలోకి అడుగులు**

**మారుమూల గ్రామం విద్యార్థిని ఘనతపై గ్రామస్తుల హర్షం**

**చదువు కొనసాగించేందుకు దాతల సాయం కోరుతున్న తల్లిదండ్రులు**

**మోతె సెప్టెంబర్/ ప్రజా వాయిస్**
మారుమూల గ్రామం నుంచి వచ్చిన ఓ నిరుపేద విద్యార్థిని పట్టుదలతో చదివి వైద్య విద్యలో సీటు సాధించి తన ప్రతిభను చాటుకుంది. సూర్యాపేట జిల్లా మోతె మండలం కూడలి గ్రామానికి చెందిన ఇసరం వర్షిత నీట్-2026లో ప్రతిభ కనబరిచి, ఇటీవల నిర్వహించిన కౌన్సెలింగ్‌లో ఖమ్మంలోని మమత మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సాధించింది. గ్రామానికి చెందిన విద్యార్థిని వైద్య విద్యలో అడుగుపెట్టడం తమకు ఎంతో గర్వకారణమని సర్పంచ్ బర్మావత్ మల్సూర్, ఉపసర్పంచ్ భూక్య సంధ్య, పంచాయతీ కార్యదర్శి కొండ్ర మల్లయ్య తెలిపారు.

**గురుకులంలో చదివి.. గమ్యం చేరి**
వర్షిత 1 నుంచి 4వ తరగతి వరకు, 5 నుంచి 10వ తరగతి వరకు సూర్యాపేట సాంఘిక సంక్షేమ గురుకులంలో విద్యనభ్యసించింది. అనంతరం వలిగొండ సాంఘిక సంక్షేమ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసింది. కష్టపడి చదివి నీట్ లో మంచి ప్రతిభ కనబరిచి మెడికల్ సీటు సాధించిన వర్షితను గ్రామస్తుల సమక్షంలో శాలువాతో సత్కరించి, మెమొంటో అందజేశారు.

**మా కూతురిని డాక్టర్‌గా చూడాలి**
వర్షిత తల్లిదండ్రులు ఉపేందర్, మంజుల సామాజిక కార్యకర్తలుగా ఐటీసీ గ్రీన్ క్రాస్, ఎంవీ ఫౌండేషన్



స్వచ్ఛంద సంస్థల్లో పనిచేస్తున్నారు. మెడికల్ విద్యకు ఫీజులు, ఇతర ఖర్చులు అధికంగా ఉండటంతో ఆర్థిక భారం మోయడం తమకు కష్టంగా ఉందని వారు తెలిపారు. దాతలు, సేవా సంస్థలు ముందుకు వచ్చి తమ కుమార్తె చదువు కొనసాగించేందుకు ఆర్థిక సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సహాయం చేయదలచిన వారు ఫోన్‌పే: 9989941670కు పంపవచ్చని కోరారు.

# వర్టూరు గ్రామ ఎంఆర్పీఎస్ కమిటీ ఎన్నిక

**చేవెళ్ల డిక్లరేషన్‌ను అమలు చేయాలి: జిల్లా అధ్యక్షుడు బొట్ల శ్రీనివాస్ మాదిగ**

**మోటకొండూరు, సెప్టెంబర్ 11 ప్రజా వాయిస్:-**
యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎంఆర్పీఎస్ సంస్థాగత బలోపేతంలో భాగంగా మోటకొండూర్ మండలం వర్టూరు గ్రామ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు కేదాస్ మోహన్ మాదిగ ఆదేశాల మేరకు.. జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఆడపు బిక్షపతి అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు బొట్ల శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం



చేవెళ్ల డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ సంక్షేమ పథకమైన అంబేద్కర్ అభయహస్తం కింద రూ. 12 లక్షలు మంజూరు చేయాలని, అలాగే ఎస్సీ అసైన్డ్ భూములను పక్కా పట్టా భూములుగా మార్చాలన్న వాగ్దానాన్ని నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు.

**నూతన కమిటీ ఎన్నిక..**
అనంతరం వర్టూరు గ్రామ ఎంఆర్పీఎస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకుని, నియామక పత్రాలు అందజేశారు. గ్రామ అధ్యక్షుడు బొట్ల ఐలయ్య మాదిగ, ఉపాధ్యక్షుడు ఆడపు లక్ష్మణ్ మాదిగ,ప్రధాన కార్యదర్శి,బొట్ల విఠల్ మాదిగ,కార్యదర్శి నల్ల రాములు మాదిగ,సహాయ కార్యదర్శి బొట్ల పోచయ్య మాదిగ,ప్రచార కార్యదర్శి పల్లె గణేష్ మాదిగ,కార్యవర్గ సభ్యులు జనగాం బాలయ్య, పల్లె మల్లయ్య, బొట్ల ముత్తయ్య, రామ్ నరసయ్య, పల్లె సోమేశ్వర్ మాదిగ. ,యువసేన అధ్యక్షుడు పల్లె సతీష్ మాదిగ ఎంఎస్ఎఫ్ అధ్యక్షుడు: పల్లె అరుణ్ మాదిగ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో బొట్ల అంజయ్య, ఆడపు బిక్షపతి, మధు, విజయ్, బొట్ల రమేష్, పరశురాములు, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి..

# మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కు లేదు

-స్పీకర్ ను అవమానించిన బీఆర్ఎస్ నేతలకు వత్తాసు పలకడం సిగ్గుచేటు
-దమ్ముంటే కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి
-కేసిఆర్ కు అధికారం కోల్పోయిన అహంకారం తగ్గలేదు
-ఇసుక పేరుతో నియోజకవర్గాన్ని దోచుకున్నారు
-ప్రజా ప్రభుత్వంపై విమర్శలు చేస్తే సహించేది లేదు
-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి

**ప్రజా వాయిస్/ అడ్డగూడూరు:**
తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న ప్రజా నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ కు లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని, నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఉపేక్షించేది లేదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పైన అన్ పార్లమెంటరీ భాష ఉపయోగిస్తే ఊరుకునే ప్రసక్తి లేదన్నారు. రేవంత్ రెడ్డి ని విమర్శించినంత మాత్రాన స్థాయి పెరగదని ఎవరి స్థాయి ఏమిటో గుర్తు పెట్టుకోవాలంటూ ఘాటుగా స్పందించారు. ప్రజా పాలన పేరుతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తుంటే బీఆర్ఎస్ నాయకులు అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నారని విమర్శించారు. దమ్ముంటే ప్రతిపక్ష నేత కేసిఆర్ అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని ఫామ్ హౌస్ కు పరిమితం కాకూడదని, ఫామ్ హౌస్ పేరుతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తే సహించేది లేదన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీలోకి వచ్చి మాట్లాడకుండా రోడ్డుపై నిరసనలు, ధర్నాలు చేయడం సిగ్గుచేటని అన్నారు. ప్రజలు అధికారమిస్తే అసెంబ్లీలో మాట్లాడాలని దాన్ని మరిచిపోయి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రోడ్డుపై నిరసనలు తెలుపుతున్నారని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీలు తాత మధు, నవీన్ కుమార్ రెడ్డిలు దళిత స్పీకర్ ను అవమానిస్తే బీఆర్ఎస్ పార్టీలోని దళితులు వారికి మద్దతు పలకడం సమంజసం కాదని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ ను గద్దె దింపిన అహంకారం మాత్రం ఇంకా తగ్గలేదని అన్నారు. దళిత స్పీకర్ ను అవమా నించారని దళితులు దండోరా వేసుకుంటూ ఫామ్ హౌస్ ముట్టడికి బయలుదేరితే బీఆర్ఎస్ నేతలు పసుపు నీళ్లతో రోడ్లను శుద్ధి చేయడం దళిత జాతిని, దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసి నట్టేనని పేర్కొన్నారు. సభాపతి దళితుడు అయినందునే కేసీఆర్ అక్కసుతో అసెంబ్లీకి రావడం లేదని, దొర అహంకారాన్ని తగ్గించుకోవాలని మండి పడ్డారు. గత పదేళ్లు తుంగతుర్తి నియోజకవర్గాన్ని మాజీ ఎమ్మెల్యే ఇసుక పేరుతో దోచుకున్నారు తప్ప చేసిన అభివృద్ధి ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు సహకారంతో నియోజకవర్గం అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందని అన్నారు. పదేళ్లు కెసిఆర్ కుటుంబం, ఆ పార్టీ ఎమ్మెల్యేలు అందిన కాడికి రాష్ట్రాన్ని దోచుకోవడంతో ప్రజలు ప్రజా పాలనను కోరుకొని కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలియజేయడంతో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అన్నారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలును నియోజకవర్గ ప్రజలు 52 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించినప్పుడే మాజీ ఎమ్మెల్యే కిషోర్ స్థాయి ఏమిటో తెలంగాణ ప్రజలకు అర్థమైందని మళ్లీ చెప్పాల్సిన అవసరం లేదని గుర్తు చేశారు. కిషోర్ కుమార్ ఎమ్మెల్యేగా పోటీ చేయకముందు ఆస్తి ఎంత రెండుసార్లు గెలిచిన తర్వాత ఆస్తి ఎంత అని ప్రశ్నించారు. నియోజకవర్గం లోని సహజ వనరులను దోపిడీ చేసి లక్షల కోట్లు దండుకున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతలు ఎవరైనా కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అవాకులు చెవాకులు పేలితే ఊరుకునే ప్రసక్తి లేదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు జోజి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ విద్యాసాగర్ సర్పంచులు రాచకొండ రమేష్, శ్రీకాంత్, బాలశౌరి, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మందుల వెంకటేష్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పవన్, కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ, సోమిరెడ్డి, గంగరాజు, లక్ష్మయ్య, పరశురాములు, శంకర్, రాజశేఖర్ రెడ్డి, సోమన్న, నాగరాజు, ఉమేష్, లక్ష్మణాచారి, ప్రవీణ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో

# ప్రజా సమస్యలపై పోరాటాలు: సీపీఐ

**మోటకొండూరులో ప్రారంభమైన సాయుధ పోరాట వార్షికోత్సవాలు**

**మోటకొండూరు, సెప్టెంబర్ 11 (ప్రజా వాయిస్):-.**
మోటకొండూరు మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలను సీపీఐ ఆధ్వర్యంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాయుధ పోరాట యోధుడు రెడ్డిగట్టు శేషయ్య స్తూపానికి సీపీఐ యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటం భూస్వామ్య, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన మహత్తర ప్రజా ఉద్యమమని కొనియాడారు. ఈ ప్రాంతంలో రావి నారాయణరెడ్డి, రెడ్డిగట్టు శేషయ్య వంటి మహనీయుల త్యాగాలు, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఎంతో ఆదర్శమని పేర్కొన్నారు. ప్రజల హక్కులు, భూమి, ఉపాధి, విద్య, వైద్యం కోసం సీపీఐ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను సమీకరించి భవిష్యత్తులో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం, మండల సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు, గ్రామ శాఖ సహాయ కార్యదర్శులు జివిలికపెల్లి పాండు, బీరకాయల మధు, మండల మహిళా సంఘం అధ్యక్షురాలు దామెర లక్ష్మి, ఏఐవైఎఫ్ మండల ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, నాయకులు బీరకాయ సిద్దుల కుమారస్వామి, ఎర్ర కృష్ణయ్య, జివిలికపల్లి నాగరాజు, జివిలికపల్లి నరసింహులు, కొరుటూరి నరసింహ, ఎత్తరు యాదగిరి, బుడిగే సిద్దయ్య, వడ్డేబోయిన బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.





# పట్టుసాగుతో తక్కువ పెట్టుబడికే అధిక లాభాలు

**బోటి మీది తండాలో పట్టు పెంపకంపై రైతులకు అవగాహన సదస్సు**

**మైసూర్ పట్టు పరిశోధన సంస్థ శాస్త్రవేత్త రవివర్మ**

**ప్రజావాయిస్/సంస్థాన్ నారాయణపురం**
సాంప్రదాయ పంటలతో పోలిస్తే పట్టు పరిశ్రమ తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలను అందిస్తుందని మైసూర్ కేంద్ర పట్టు పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డి. రవివర్మ తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని బోటి మీది తండాలో కేంద్ర పట్టు మండలి ఆధ్వర్యంలో నా పట్టు - నా అభిమానం విస్తరణ కార్యక్రమంలో భాగంగా పట్టు పెంపకంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాస్త్రవేత్తలు డి.రవివర్మ, డాక్టర్ శ్రీనాథ్ మరియు జిల్లా పట్టు పరిశ్రమల అధికారి నవీన్‌పాల్ రెడ్డి హాజరై రైతులకు పట్టు సాగు యాజమాన్యంపై సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ, భవిష్యత్తులో వచ్చే వాతావరణ మార్పులను తట్టుకుని పట్టుసాగు రైతులకు స్థిరమైన ఆదాయాన్ని ఇచ్చే ఉత్తమ వాణిజ్య పంటగా నిలుస్తుందన్నారు. పట్టు సాగు పద్ధతులు, తోటల పెంపకం మరియు మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల రాయితీలను రైతులకు వివరించారు. అలాగే ఇప్పటికే పట్టు సాగు చేస్తున్న రైతులకు దిగుబడి, నాణ్యత పెంచే నూతన సాంకేతిక ఉత్పత్తులు, పోషకాల వినియోగంపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు.




# రైతులు పంట వివరాలు నమోదు చేయించుకోవాలి

**ఇంచార్జి ఏఈఓ కుర్ర రమేష్**

**ప్రజా వాయిస్ వేములపల్లి**
గ్రామాల్లో రైతులందరూ తాము సాగు చేస్తున్న పంట వివరాలను ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఇన్చార్జి ఏ.ఈ.ఓ కుర్ర రమేష్ అన్నారు .శుక్రవారం నల్గొండ జిల్లా వేములపల్లి మండల పరిధిలోని రావులపెంట,ఆమనగల్లు,చలిచీమలపాలెం,కామేపల్లి గ్రామాల్లో ఫార్మర్ రిజిస్ట్రేషన్ పై రైతులకు అవగాహన కల్పించారు. అర్హులైన రైతులకు ప్రభుత్వ పథకాలు పొందాలంటే ఫార్మా రిజిస్ట్రేషన్ తప్పనిసరి అన్నారు.రైతు రిజిస్ట్రేషన్ ద్వారా ప్రభుత్వ పథకాలు, పంటల కొనుగోలు, పంట రుణాలు, బీమా,ఇతర వ్యవసాయ సేవలు పొందేందుకు ప్రయోజనం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక పాఠశాలలో యూనిఫామ్ పంపిణీ

**ప్రజా వాయిస్ దుబ్బాక/తొగుట**
యుపిఎస్ ప్రభుత్వ పాఠశాల సిద్దిపేట జిల్లా తొగుట మండలం జప్తి లింగారెడ్డిపల్లి లో విద్యార్థిని విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ అందజేయడం జరిగింది ఈ యూనిఫాం దాత మాడుగుల మానస శ్రీనివాస్ ఉపాధ్యాయ దంపతులు వారి సహకారంతో 64 మంది విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది వారు మాట్లాడుతూ నా సొంత గ్రామం లో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు కాబోయే భావితరాలకు ఆదర్శంగా ఉన్నత శిఖరాలకు ఎదగాలని మన గ్రామానికి మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచన చేశారు ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అధికారి నరసింహారెడ్డి గ్రామ సర్పంచ్ కనకయ్య ఎంపీ ఓ విష్ణు పంచాయతీ కార్యదర్శి చంద్రకళ హెచ్ఎం శ్రీనాథ్ ఉపాధ్యాయులు షకీల్ కళ్యాణి అఖిల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ కళ్యాణి పాలకవర్గ సభ్యులు మంగలి బాలరాజు గ్రామ సీనియర్ నాయకులు భూపాల్ రెడ్డి పురేందర్ రెడ్డి రవి రాజు చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రైతులకు 24 గంటల విద్యుత్ ను అందించాలి

**ప్రజా వాయిస్ వేములపల్లి**



వ్యవసాయ రంగానికి ప్రభుత్వం 24 గంటల విద్యుత్ సక్రమంగా అందించాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పెదమాం భరత్ డిమాండ్ చేశారు నల్గొండ జిల్లా వేములపల్లి మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన వ్యక్తం చేసి మధ్యాహ్నం 12:00 అయినప్పటికీ సిబ్బంది ఎవరు అందుబాటులో లేకపోవడంతో కార్యాలయం తలుపుకు వినతి పత్రాన్ని అతికించి మాట్లాడారు, రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి 10 గంటలు మాత్రమే విద్యుత్ అందిస్తుండడంతో పంటలు ఎండిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే మరో 15 రోజుల్లో చేతికి వచ్చిన పంట పొలాలు పూర్తిస్థాయిలో ఎండిపోయి రైతులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి 24 గంటల విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు, అదేవిధంగా వ్యవసాయ పొలాల వద్ద మోటార్ కేబుల్ చోరీకి గురవుతున్నాయని వాటి పట్ల నిఘా ఏర్పాటు చేయాలని కోరుతూ వేములపల్లి ఎస్సై డి వెంకటేశ్వర్లకు వినతి పత్రం అందించారు ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర సాంబమూర్తి, రాష్ట్ర నాయకులు సీతారాంరెడ్డి, సత్యనారాయణ , వెంకన్న, మహిళ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి భాగ్యమ్మ, నాయకులు, జాన్ రెడ్డి ప్రసాద్ సోమయ్య లవయ్య మధు నరేష్ శంకర్ రెడ్డి భూపాల్ రెడ్డి మహేష్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు



# జీవో 97 రద్దు చేయాలి..

### పాలిటెక్నిక్ విద్యను కొనసాగించాలి

### పాలిటెక్నిక్ విద్యార్థులు, అధ్యాపకుల్లో ఆందోళన - బీసీ సంక్షేమ సంఘం

**ప్రజా వాయిస్,మిర్యాలగూడ.**

ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 97ను వెంటనే రద్దు చేసి, పాత విధానంలోనే పాలిటెక్నిక్ విద్యను కొనసాగించాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్ డిమాండ్ చేశారు. జీవో 97 కారణంగా పాలిటెక్నిక్ విద్యార్థులు, అధ్యాపకులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు.కొంతకాలంగా జీవో 97ను రద్దు చేయాలని విద్యార్థులు ధర్నాలు, నిరసనలు చేపడుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ బలోపేతం పేరుతో పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నం జరుగుతోందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ నిర్వహణ, సిబ్బంది విషయంలోనూ పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయని సైదులు గౌడ్ అన్నారు. వందల మంది సిబ్బంది అవసరమైన చోట ప్రస్తుతం కేవలం ఐదుగురు మాత్రమే ఉండటం ఏమిటని ప్రశ్నించారు. ఇలాంటి పరిస్థితుల్లో పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను మార్చడం సమంజసం కాదన్నారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే జీవో 97ను రద్దు చేసి, గతంలో కొనసాగిన విధానంలోనే పాలిటెక్నిక్ విద్యను కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కర్నాటి శివరామకృష్ణ, మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు వడ్డబోయిన సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బాలిగారి కృష్ణ

**ప్రజా వాయిస్ దుబ్బాక/ దౌల్తాబాద్, సెప్టెంబరు 11:**




ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం దొమ్మాట గ్రామానికి చెందిన బాలిగారి కృష్ణ నియమితులయ్యారు. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మేడి పాపన్న, రాష్ట్ర అధ్యక్షుడు కేదాసి మోహన్ కలిసి కృష్ణను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు.ఈ సందర్భంగా బాలిగారి కృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బాధ్యతలు అప్పగించిన జాతీయ, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మార్పీఎస్ బలోపేతానికి కృషి చేస్తూ, అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.కృష్ణ నియామకంపై దౌల్తాబాద్ మండలంతో పాటు దొమ్మాట గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు దేవులపల్లి రాజేందర్, జాతీయ నాయకుడు, ప్రధాన కార్యదర్శి సిద్ధిని రాజ మల్లయ్య, జాతీయ ఉపాధ్యక్షుడు బొంబాయి వెంకన్న, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాశపాక రాజేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూమిగారి రాజేందర్, సిద్దిపేట జిల్లా ఇన్‌చార్జి లింగాల కృష్ణ, జిల్లా నాయకులు లింగాల మహేష్, డప్పు ఎల్లం, నర్సింలు, నవీన్, గడ్డం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జడల మైసమ్మ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనం సమర్పించిన బీర్ల అనిత

### ఆలేరు నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు

**ప్రజా వాయిస్ / బొమ్మలరామారం**

యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల కేంద్రంలోని శ్రీ జడల మైసమ్మ తల్లికి శుక్రవారం బీర్ల ఫౌండేషన్ చైర్మన్ ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనిత అమ్మవారికి బోనం సమర్పించి వడి బియ్యం పోసినారు మండల కేంద్రానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బేతాళ శ్రీనివాసుల గాంధీ మాతృమూర్తి స్వర్గీయ బేతాళ మల్లమ్మ జ్ఞాపకార్థంగా ఆయన మనుమరాలు బేతాళ ఖ్యాతి. తాడూరి ద్రితి అనగా పేర్ల మీద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమానికి బీర్ల అనిత ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరైనారు ఈ సందర్భంగా అమ్మవారికి మొక్కులు తీర్చిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు ముఖ్యంగా ఆలేరు నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో పాడి పంటలతో ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్టు ఆమె తెలిపారు గ్రామదేవతల ఆశీర్వాదంతో పాటు ఆలేరు ప్రజల ఆశీర్వాదం ఆలేరు ఎమ్మెల్యే పై ఎప్పుడు ఎల్లప్పుడూ ఉండాలని ఈ సందర్భంగా ఆమె కోరారు ఆలేరు నియోజకవర్గ ప్రజల కోసం అనుక్షణం ఆలోచించే ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కుటుంబం బాగుండాలనే తలంపుతో బేతాళ శ్రీనివాసులు ( గాంధీ ) స్వకార్యాన్ని స్వామి కార్యాన్ని నెరవేర్చినట్టు తన కుటుంబ కార్యక్రమంలో కూడా ఐలయ్య కుటుంబ సభ్యులను భాగస్వామ్యం చేసినందుకు మాజీ ఉపసర్పంచ్ సీనియర్ రిపోర్టర్ బేతాళ శ్రీనివాసులు కుటుంబం కూడా చల్లగా ఉండాలని ఈ సందర్భంగా ఆమె కోరారు ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య రెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చీర సత్యనారాయణ ఆత్మ కమిటీ చైర్మన్ ఎనగండ్ల సుధాకర్ సింగిల్ విండో చైర్మన్ మల్లేష్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి పడమటి పావని కాంగ్రెస్ మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు యాంజాల కళ , డిసిసి అధికార ప్రతినిధి తిరుమల కవిత , డిసిసి ప్రధాన కార్యదర్శి ధానవత్ సునీత , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బైసు రాజేష్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఫకీరు సంగీతా , జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి ఎడమ పుష్ప తో పాటు సర్పంచులు యంజాల సరస్వతి గణేష్, మాడావత్ తార



రాజు నాయక్, ధీరావత్ సునీత వెంకటేష్ తో పాటు సింగిల్ విండో డైరెక్టర్లు ఆత్మ కమిటీ డైరెక్టర్లు పలు గ్రామాల ఉపసర్పంచ్లు గ్రామ శాఖ అధ్యక్షుల తో పాటు జడల మైసమ్మ అన్నదాన నిర్వహణ కమిటీ సభ్యులు కుక్కదువు గణేష్, బండి మహేష్ గౌడ్ జూపల్లి భరత్, గుండోజి మోహన్ తో పాటు గ్రామ పెద్దలు కట్ట శ్రీకాంత్ గౌడ్, ఉప సర్పంచ్ ఎలబోయిన జంగయ్య మాజీ సింగిల్ విండో చైర్మన్ గుదే బాలనరసింహ మాజీ సర్పంచ్ రాంపల్లి మహేష్ గౌడ్ పాల్గొన్నారు.

# పోషకాహారంతోనే తల్లి, బిడ్డ క్షేమం

### గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**ప్రజావాయిస్ - వేములపల్లి:**

గర్భిణీలు, బాలింతలు ప్రతిరోజూ పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పరిమి రజని అన్నారు. శుక్రవారం నల్గొండ జిల్లా వేములపల్లి మండల పరిధిలోని బుగ్గబావిగూడెం అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషకాహార అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు.గర్భం దాల్చిన నాటి నుంచే మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రతిరోజూ తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలు, పప్పులు, పాలు, పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు వంటి పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తప్పనిసరిగా చేర్చుకోవాలని తెలిపారు. సమతుల్య ఆహారం తీసుకోవడం వల్ల తల్లికి అవసరమైన పోషకాలు అందడంతో పాటు గర్భంలో శిశువు శారీరక, మానసిక ఎదుగుదల సక్రమంగా జరుగుతుందని వివరించారు.అలాగే గర్భిణీలు వైద్యుల సూచనల మేరకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, ఐరన్, ఫోలిక్ యాసిడ్ తదితర మాత్రలను సక్రమంగా వినియోగించాలని సూచించారు. ప్రసవం అనంతరం బాలింతలు కూడా పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా తల్లి ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు శిశువుకు తగినంత తల్లిపాలు అందించవచ్చని పేర్కొన్నారు.చిన్నారులకు కూడా వయసుకు తగిన పౌష్టికాహారం అందిస్తూ వారి



ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని రజని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహార కార్యక్రమాలను గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రోజా, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

# వైభవంగా మూసాపేటలో సప్తాహ ముగింపు

### భక్తిశ్రద్ధలతో ముగిసిన ఏడు రోజుల ఆధ్యాత్మిక కార్యక్రమాలు

### భజనలు, కీర్తనలతో మార్మోగిన గ్రామం..

### ఘనంగా పాదయాత్ర

### హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు..

### భక్తులకు అన్నప్రసాద వితరణ

**పెద్ద శంకరంపేట, ప్రజా వాయిస్:**

పెద్ద శంకరంపేట మండలం మూసాపేట గ్రామంలోని హనుమాన్ ఆలయం వద్ద గత ఏడు రోజులుగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న సప్తాహ కార్యక్రమం శుక్రవారం వైభవంగా ముగిసింది. ముగింపు సందర్భంగా గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భజనలు, కీర్తనలు నిర్వహించారు. ఆధ్యాత్మిక గీతాలతో గ్రామం మార్మోగింది.సప్తాహ ముగింపు సందర్భంగా గ్రామపంచాయతీ భవనం నుంచి గ్రామ శివారులోని హనుమాన్ ఆలయం వరకు గ్రామస్తులంతా కలిసి భజన సంకీర్తనలు చేస్తూ పాదయాత్ర నిర్వహించారు. గ్రామ పురవీధుల గుండా భక్తిశ్రద్ధలతో సాగిన పాదయాత్రలో మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం హనుమాన్ ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. చందనోత్సవం, తమలపాకుల పూజలు తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించి భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. సప్తాహ ముగింపు సందర్భంగా భక్తులకు గజవాడ మహేష్‌కుమార్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేపట్టారు.





**భక్తులకు ప్రవచనాలు**

అనంతరం హనుమాన్ ఆలయ ఆవరణలో పోతులబొగుడకు చెందిన నరసింహగౌడ్ మహారాజ్ భక్తులకు ఆధ్యాత్మిక ప్రవచనాలు అందించారు. భక్తి, ధర్మం, ఆధ్యాత్మికతకు సంబంధించిన విషయాలను వివరించారు. ఆయన ప్రవచనాలను భక్తులు ఆసక్తిగా ఆలకించారు.ఏడు రోజుల పాటు సప్తాహ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుగుణమ్మ, నర్సింలు, అడివయ్య, అశోక్, అంజిరెడ్డి, శశిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రక్త వర్గ నిర్ధారణ శిబిరం

- 365 మంది విద్యార్థినులు, సిబ్బందికి రక్త వర్గ నిర్ధారణ
- అత్యవసర సమయాల్లో రక్త వర్గం ప్రాధాన్యతపై అవగాహన
- స్వచ్ఛంద రక్తదానంపై విద్యార్థినులకు చైతన్యం
- ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అనితా అబ్రహాం సూచన

**ప్రజావాయిస్ సిద్దిపేట జిల్లా / గజ్వేల్ నియోజకవర్గం :**

గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో జంతుశాస్త్ర విభాగం, జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్లు 1, 2 సంయుక్త ఆధ్వర్యంలో రక్త వర్గ నిర్ధారణ, ఆరోగ్య అవగాహన శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ శిబిరంలో దాదాపు 365 మంది విద్యార్థినులు, బోధనా, బోధనేతర సిబ్బంది తమ రక్త వర్గాలను పరీక్షించుకున్నారు. విద్యార్థినులు తమ రక్త వర్గాన్ని తెలుసుకోవడం, నమోదు చేసుకోవడంతో పాటు అత్యవసర వైద్య పరిస్థితుల్లో రక్త వర్గం ప్రాధాన్యతను గుర్తించడం, స్వచ్ఛంద రక్తదానంపై అవగాహన పెంపొందించుకోవడం శిబిరం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. అత్యవసర సమయాల్లో సకాలంలో సరైన రక్తాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ తమ రక్త వర్గాన్ని తెలుసుకోవడం ఎంతో ఉపయోగకరమని వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అనితా అబ్రహాం మాట్లాడుతూ.. విద్యార్థినులు తమ ఆరోగ్యం పట్ల బాధ్యత వహించడంతో పాటు సమాజ ఆరోగ్యానికి దోహదపడే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. విద్యార్థినులకు ప్రత్యక్షంగా ఉపయోగపడే ఇలాంటి ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. రక్తం ప్రాధాన్యత, వివిధ రక్త వర్గాలు, రక్త వర్గాల అనుకూలత, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరం తదితర అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించే పోస్టర్లను ప్రదర్శించారు. స్వచ్ఛంద రక్తదానం గొప్ప సామాజిక సేవ అని, ఒక వ్యక్తి చేసే రక్తదానం అవసరమైన సమయంలో మరొకరి ప్రాణాలను కాపాడగలదని వివరించారు. యువత రక్తదానంపై అవగాహన పెంపొందించుకొని సమాజ సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థినుల్లో ఆరోగ్య చైతన్యం, సామాజిక బాధ్యత, సేవా భావాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని కళాశాల వైస్ ప్రిన్సిపాళ్లు, ఐక్యూఏసీ సమన్వయకర్త పేర్కొన్నారు. విద్యార్థుల ఆరోగ్యానికి సంబంధించిన మరిన్ని అవగాహన కార్యక్రమాలను భవిష్యత్తులో నిర్వహించేందుకు కృషి చేస్తామని నిర్వాహకులు తెలిపారు. జంతుశాస్త్ర విభాగాధిపతి పి. శ్రీలత ఆధ్వర్యంలో, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ పి. సౌజన్య (యూనిట్--1), డాక్టర్ కె. సరోజ (యూనిట్--2) సమన్వయంతో శిబిరం విజయవంతంగా నిర్వహించారు. జంతుశాస్త్ర అధ్యాపకురాలు దీపికతో పాటు ఇతర సిబ్బంది రక్త వర్గ నిర్ధారణ ప్రక్రియపై విద్యార్థినులకు అవగాహన కల్పిస్తూ కార్యక్రమం సజావుగా సాగేందుకు సహకరించారు. వైస్ ప్రిన్సిపాళ్లు కమల క్రిష్టియానా, డాక్టర్ జె. ఉమారాణి, ఐక్యూఏసీ సమన్వయకర్త లక్ష్మి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, బోధనా, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.



# క్రీడలతోనే శారీరక దృఢత్వం..మానసిక వికాసం

**- నాలుగు మండలాల క్రీడాకారులతో హోరాహోరీ పోటీలు**



**ప్రజా వాయిస్, సుల్తానాబాద్ :** విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యం ఇస్తోందని మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ అన్నారు. చదువుతోపాటు క్రీడలపైనా విద్యార్థులు దృష్టి సారించి ఉన్నత స్థాయిలో రాణించాలని మున్సిపల్ చైర్మన్ సూచించారు. సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శుక్రవారం నిర్వహించిన ఎస్‌జీఎఫ్ జోనల్ స్థాయి క్రీడా పోటీలను చైర్మన్ రాధాకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. సుల్తానాబాద్ ప్రాంతానికి క్రీడలతో ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. క్రీడలు శారీరక ఆరోగ్యానికే కాకుండా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న క్రీడా సదుపాయాలను సద్వినియోగం చేసుకుని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు.జోనల్ స్థాయి పోటీల్లో వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, అథ్లెటిక్స్ విభాగాల్లో అండర్-14, అండర్-17 బాలబాలికలు పాల్గొన్నారు. సుల్తానాబాద్, జూలపల్లి, ఎలిగేడు, ఓదెల మండలాలకు చెందిన క్రీడాకారులు ఉత్సాహంగా పోటీల్లో తలపడ్డారు. వివిధ క్రీడాంశాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను తదుపరి స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నారు.పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులకు సాయంత్రం తహసీల్దార్ బషీరుద్దీన్, పెద్దపల్లి జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు కోడం అజయ్ బహుమతులు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో డీవైఎస్ఓ సురేష్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, కౌన్సిలర్లు గాజుల రాజమల్లు, ఉట్ల వరప్రదీప్, జోనల్ కార్యదర్శి దాసరి రమేష్, మండల కార్యదర్శి తాండ్ర ప్రణయ్, సీనియర్ క్రీడాకారులు అమిరిశెట్టి తిరుపతి, కుమార్ కిషోర్, ఖైరగోని రవీందర్ గౌడ్, అంతటి సంతోష్ గౌడ్, బొల్లి సత్యం, గెల్లు మధుకర్, పీఈటీలు, ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# పండుగ పూట కూడా పస్తులే ఉండాలా?

**- ఆరు నెలలుగా జీతాలు లేక కార్మికుల అవస్థలు**
**- బకాయి జీతాలు వెంటనే చెల్లించాలని బీజేపీ డిమాండ్**
**- రెండు, మూడు రోజుల్లో చెల్లించకుంటే మార్కెట్ ఎదుట ధర్నా**
**- గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్‌యాదవ్**




**ప్రజా వాయిస్ సిద్దిపేట జిల్లా / గజ్వేల్ నియోజకవర్గం :** గజ్వేల్ సమీకృత కూరగాయల మార్కెట్‌లో ప్రతిరోజూ పరిశుభ్రత పనులు నిర్వహిస్తూ విధులు నిర్వర్తిస్తున్న కార్మికులకు ఆరు నెలలుగా జీతాలు చెల్లించకపోవడం దారుణమని గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్‌యాదవ్ అన్నారు. నెలల తరబడి వేతనాలు అందక కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్కెట్‌ను పరిశుభ్రంగా ఉంచేందుకు నిత్యం శ్రమిస్తున్న కార్మికుల సేవలను గుర్తించి, వారికి రావాల్సిన బకాయి జీతాలను వెంటనే చెల్లించాలని మార్కెట్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. పండుగ పూట కూడా జీతాలు లేక కార్మికులు కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు. కార్మికులకు చెల్లించాల్సిన ఆరు నెలల బకాయి వేతనాలను రెండు, మూడు రోజుల్లోగా చెల్లించాలని డిమాండ్ చేశారు. నిర్ణీత గడువులోగా జీతాలు చెల్లించకపోతే కార్మికులతో కలిసి మార్కెట్ ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని మార్కెట్ యాజమాన్యాన్ని హెచ్చరించారు. కార్మికుల సమస్యపై ప్రభుత్వం, మార్కెట్ అధికారులు తక్షణమే స్పందించి బకాయి జీతాలను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికులకు న్యాయం జరిగేలా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమీకృత మార్కెట్‌లో పనిచేస్తున్న కార్మికులతో పాటు బీజేపీ సీనియర్ నాయకుడు ఐల మహేందర్, బీజేవైఎం నాయకుడు గడియారం రాజేశ్వర్‌చారి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి విశాల సహకార సంఘానికి ఎన్నికలు ఎందుకు నిర్వహించలేదు..?

**నామినేటెడ్ పాలన వద్దు..?**
**రైతుల చేత ఎన్నుకోబడిన పాలన కావాలి**
**బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మన్నుర్తి శ్రీకాంత్ యాదవ్**



**ప్రజా వాయిస్ ఎల్కతుర్తి**
ఎన్నికలు లేకుండానే చైర్మన్ డైరెక్టర్లను నియమించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం కాదా..? అని బిజెపి ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు మన్నుర్తి శ్రీకాంత్ యాదవ్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎల్కతుర్తి విశాల సహకార సంఘం రైతుల ప్రయోజనాలకు సంబంధించిన కీలకమైన సంస్థ అని అలాంటి సంస్థలు రైతులకు తమ ప్రతినిధులను ఎన్నుకునే అవకాశం లేకుండా అధికార పార్టీకి చెందిన నాయకులను నామినేటెడ్ పద్ధతిలో చైర్మన్, డైరెక్టర్లుగా నియమించడం వెనక ఉద్దేశం ఏమిటో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సొసైటీలో సుమారు 3.20 కోట్ల మేర నిధులు ఉన్నాయని చెబుతున్న నేపథ్యంలో ఆ నిధులు సొసైటీ ఆస్తులు రైతుల ప్రయోజనాలకు పూర్తి భద్రత ఉంటుందా..? అనే ఆందోళన రైతుల్లో నెలకొందన్నారు. గతంలో సొసైటీకి సంబంధించిన అవకతవకలు ఆర్థిక వ్యవహారాలపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో వాటిపై పూర్తి స్థాయిలో విచారణ జరిగిందా..? ప్రస్తుతం సొసైటీ ఆర్థిక పరిస్థితి ఏమిటి..? నిధులు ఆస్తుల వివరాలను రైతులకు బహిరంగంగా వెల్లడిస్తారా..? అని శ్రీకాంత్ యాదవ్ ప్రశ్నించారు. ఎన్నికలను ఎదుర్కొని రైతుల తీర్పు పొందే ధైర్యం కాంగ్రెస్ నాయకులకు లేదా..? ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహిస్తే రైతులు ఎవరిని ఎన్నుకోవాలో వారే నిర్ణయిస్తారని కానీ ఎన్నికలు లేకుండా నామినేషన్ల ద్వారా పదవులు కట్టబెట్టడం వల్ల సహకార సంఘాల స్వయం ప్రతిపత్తి ప్రజాస్వామ్యం పూర్తి దెబ్బతినే ప్రమాదం ఉందని అన్నారు. సహకార సంఘాలు రైతుల కోసం ఉండాలి.. అధికార పార్టీ నాయకులకు రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారకూడదు. ఎల్కతుర్తి విశాల సహకార సంఘాన్ని ఇన్ని సంవత్సరాలుగా కంటికి రెప్పలా కాపాడుకున్న రైతులు సభ్యుల ప్రయోజనాలను పక్కనపెట్టి రాజకీయ నియామకాలు చేయడం సరైన విధానం కాదన్నారు. అధికారంలో ఉన్న వారు సొసైటీ నిధులు ఆస్తులు ఆర్థిక లావాదేవీలపై పూర్తి పారదర్శకత పాటించాలని రైతులకు అన్ని వివరాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఎల్కతుర్తి సొసైటీ రైతులదే.. ఏ ఒక్క రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తుల సొంత ఆస్తి కాదు. కాబట్టి వెంటనే ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించి రైతులు తమ ప్రతినిధులను తామే ఎన్నుకునే అవకాశం కల్పించాలి. నామినేటెడ్ పాలన వద్దు రైతుల చేత ఎన్నుకోబడిన పాలన కావాలి. అని బిజెపి తరపున డిమాండ్ చేస్తున్నామని శ్రీకాంత్ యాదవ్ తెలిపారు.

# ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

**ప్రమాదాల నివారణ, వాహనదారుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి: సీపీ ఎన్. శ్వేత**



**ప్రజా వాయిస్ । హన్మకొండ జిల్లా ప్రతినిధి**
వరంగల్: వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ శుక్రవారం వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. స్టేషన్‌కు చేరుకున్న సీపీకి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సాయుధ పోలీసులు గౌరవ వందనం సమర్పించారు.తనిఖీలో భాగంగా పోలీస్ కమిషనర్ స్టేషన్‌లోని సిబ్బంది కిట్ ఆర్టికల్స్‌ను పరిశీలించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడి శాఖాపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్‌లో నిర్వహిస్తున్న వివిధ రికార్డులను పరిశీలించి, విధుల నిర్వహణ తీరుపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ట్రాఫిక్ పోలీసుల విధుల నిర్వహణ, వాహనాల తనిఖీలు, ట్రాఫిక్ నిబంధనల అమలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలపై సీపీ సమీక్షించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రమాదాల నివారణతో పాటు వాహనదారులు, పాదచారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు.ముఖ్యంగా ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించేందుకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ట్రాఫిక్ పోలీసులు ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, సమర్థవంతమైన సేవలు అందించాలని సీపీ తెలిపారు. స్టేషన్‌లో రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరు, విధుల కేటాయింపు తదితర అంశాలను పరిశీలించిన ఆమె, విధుల్లో మరింత అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన పోలీసింగ్ సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు.ఈ తనిఖీలో ట్రాఫిక్ అదనపు డీసీపీ ప్రభాకర్ రావు, ఏసీపీ సత్యనారాయణ, ఎస్ఐలు, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రెండు సంవత్సరాలుగా పంచాయతీ కార్యదర్శి పై కక్ష సాధింపు చర్యలు ఆత్మకూరు ఎంపీడీవో...!

**బదిలీ అయినా రికవరీ పేరుతో వేధింపులు...?**
**నాలుగు నెలలుగా జీతం లేక కటిక చీకటిలో మగ్గుతున్న పంచాయతి కార్యదర్శి.. క్రాంతి**
**నాలుగు సంవత్సరాలు విధులు పదోన్నతి పొందిన స్థాన చలనం చేయని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి**
**సంబంధిత అధికారులకు మామూళ్లు ఇచ్చి మేనేజ్ చేయడంలో ఆయనదిట్టా?**



**ప్రజా వాయిస్ హన్మకొండ జిల్లా ప్రతినిధి**
గత రెండు సంవత్సరాలుగా పంచాయతీ కార్యదర్శి పై ఆత్మకూరు ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నట్లు పంచాయతీ కార్యదర్శి క్రాంతి ప్రజా వాయిస్ హనుమకొండ జిల్లా ప్రతినిధికి తెలిపారు.వివరాలు లోకి వెళ్తే హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండలం గూడెప్పాడు గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన. సందర్భంలో అదే గ్రామానికి చెందిన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కారోబారు అవినీతికి పాల్పడంతో గ్రామ ప్రజల నేతృత్వంలో సర్పంచులు పాలకవర్గం లేకపోవడంతో.. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కారోబార్ గ్రామ ప్రజల సమక్షంలో అవినీతికి పాల్పడినట్లు తెలియడంతో నాడు నేడు ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కారోబార్ ను విధుల నుండి తప్పించడం జరిగింది. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ఎంపీడీవోకు సన్నిహితం కావడంతో మనసులో పెట్టుకున్న ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి పై కక్షను పెంచుకున్నాడు. ఆయన సామూహిక వర్గానికి చెందిన వ్యక్తిని విధుల నుండి తొలగించడంతో గత రెండు సంవత్సరాలుగా పంచాయతీ కార్యదర్శిపై కక్ష సాధింపు చర్యలు మొదలుపెట్టాడు. ఈ కారోబార్ ఎంపీడీవోకు కూరగాయలు. ఆయనకు అవసరమైన పనులు చేయడం మండలంలో స్థానికుడు కావడంతో ప్రతి పనిలో ఆయన జోక్యం ఉంటుంది. ఎంపీడీవోకు సలహాలు సూచనలు ఇవ్వడం కాకుండా. అవినీతికి పాల్పడ్డ సంఘటనలు లేకపోలేదు! తెలంగాణ రాష్ట్రం అధికారంలో ఉన్నప్పుడు గృహలక్ష్మి లబ్ధిదారులను ఎంపిక చేసి పట్టాలు ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే చల్లధర్మ రెడ్డి. ఆ పేర్లను తొలగించి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ గృహాల్లో వారి పేర్లు నమోదు చేయడానికి 20000 నుండి 50 వేల రూపాయలు తీసుకున్నట్లు మండలంలో చర్చ కొనసాగుతుంది.? ఎంపీడీవో ఇన్చార్జిగా వచ్చిన శ్రీనివాస్ రెడ్డి ఈ మధ్యకాలంలో పదోన్నతి పొంది సంబంధిత జిల్లా అధికారులకు మామూళ్లు ఇచ్చి ఆయన బదిలీ కాకుండా ఇక్కడే విధులు నిర్వహించేలా పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు ఆరోపణలు లేకపోలేదు.? బంతిలో కూర్చున్నప్పుడు వడ్డించేవాడు మనవాడైతే ఏ మూలకు కూర్చున్న మాంసం ముక్క పడదా అన్న చందంగా నాలుగు నెలలుగా పంచాయతీ కార్యదర్శి కి జీతాలు రాకుండా ఆ కుటుంబాన్ని పస్తులతో అంధకారంలో నెట్టేసిన పరిస్థితి ఎవరిది? ఇప్పటికైనా పరకాల శాసనసభ్యులు.హనుమకొండ జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి పంచాయతీ కార్యదర్శి కుటుంబన్ని అంధకారంలోకి నెట్టేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్న గ్రామ.మండల ప్రజలు.


ఆత్మకూరు ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి




# అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న ముదిరాజుల ముందస్తు అరెస్టు

**బీసీ-డీ నుంచి బీసీ-ఏలో చేర్చాలని డిమాండ్**
**ముదిరాజుల హక్కుల కోసం ఉద్యమం.. పోలీసుల ముందస్తు చర్యలు**
**అరెస్టులతో ఉద్యమాన్ని అడ్డుకోలేరు: ముదిరాజ్ నాయకులు**

**పెద్ద శంకరంపేట, ప్రజా వాయిస్:**
ముదిరాజులను బీసీ-డీ నుంచి బీసీ-ఏలో చేర్చాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లేందుకు సిద్ధమైన పెద్ద శంకరంపేట మండలానికి చెందిన ముదిరాజ్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. తమ సామాజిక వర్గానికి న్యాయం చేయాలని కోరుతూ చేపట్టిన ఉద్యమంలో భాగంగా అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు.ముదిరాజ్ సామాజిక వర్గానికి విద్య, ఉద్యోగాలు, సామాజిక అభివృద్ధి తదితర రంగాల్లో మరింత న్యాయం జరిగేలా బీసీ--ఏలో చేర్చాలని నాయకులు డిమాండ్ చేస్తున్నారు. తమ డిమాండ్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తుండగా పోలీసులు అరెస్టు చేయడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**డిమాండ్ పరిష్కరించే వరకు పోరాటం**
తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని ముదిరాజ్ నాయకులు కోరారు. ముందస్తు అరెస్టులతో ఉద్యమాన్ని అడ్డుకోలేరని, తమ సామాజిక వర్గానికి న్యాయం జరిగే వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ముదిరాజ్‌ల డిమాండ్‌పై ప్రభుత్వం స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని నాయకులు కోరారు.



# కాంగ్రెస్ విఫల హామీలపై చిన్నకోడూరు బీఆర్ఎస్ దళిత నేతల ఆగ్రహం; మాదిగ జాతి ఆత్మగౌరవ రక్షణే ధ్యేయమని స్పష్టీకరణ

**ప్రజా వాయిస్ : చిన్నకోడూరు**
ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎస్సీ డిక్లరేషన్ హామీలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని చిన్నకోడూరు మండల బీఆర్ఎస్ దళిత నాయకులు (రామంచ రమేష్, నముండ్ల శ్రీకాంత్, కొలను రఘు, గుడుమల్ల రాజలింగం, బెజ్జంకి తిరుపతి) తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దళిత బంధు కింద రూ. 12 లక్షల సాయం, ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు ఏమయ్యాయని, వీటిపై ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హామీలన్నీ క్షేత్రస్థాయిలో కాకుండా కేవలం పేపర్లకే పరిమితమయ్యాయని విమర్శించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ దళితుల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని, హైదరాబాద్ నడిబొడ్డున 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించి దళితుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టారని వారు కొనియాడారు.ఇదే సమయంలో, ఇటీవల జరిగిన ఒక వివాదాస్పద సంఘటనపై స్పందిస్తూ.. ప్రాణాలతో ఉన్న వ్యక్తికి చావు డప్పు కొట్టే సంస్కృతి జాంబవంతుని వారసులైన మాదిగలకు లేదని స్పష్టం చేశారు. కేవలం స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం జాతి నీతిని మర్చిపోయి ప్రవర్తించిన వారిని తాము మాదిగలుగానే భావించడం లేదని, వారిని వదిలిపెట్టామని అన్నారు. దళితుల హక్కులు మరియు సంక్షేమం కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని నాయకులు తేల్చిచెప్పారు.

# ఆసిఫాబాద్ సబ్‌స్టేషన్‌లో విద్యుత్ లోడ్లను పరిశీలించిన ఎస్ఈ ఉత్తమ్ జాడె



**ప్రజా వాయిస్**
**ఆసిఫాబాద్**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఉత్తమ్ జాడె శుక్రవారం 132/33 కేవీ ఆసిఫాబాద్ సబ్‌స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. కంట్రోల్ రూమ్‌ను పరిశీలించి, ఫీడర్ల వారీగా విద్యుత్ లోడ్ వివరాలను తనిఖీ చేశారు. పీక్ అవర్స్‌లో విద్యుత్ డిమాండ్, ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. సబ్‌స్టేషన్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని సిబ్బందిని ఆదేశించారు.రాబోయే కాలంలో విద్యుత్ వినియోగం పెరిగే అవకాశం ఉన్నందున లోడ్ బ్యాలెన్సింగ్, గ్రిడ్ భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వినియోగదారులకు అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా లక్ష్యంగా పనిచేయాలని స్థానిక ఇంజనీరింగ్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏడీఈ ఓపీ దుస్సా శ్రీనివాస్, సబ్‌స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.